ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 354 పేజీలు: 14 వెల: 6.50

ఆసుపత్రి నుంచి సైఫ్ అలీఖాన్ డిశ్చార్జి
ట్రంప్ కుటుంబమే వలసదారుల మయం
5లో

# వలసదారులపై ట్రంప్ కొరడా



జన్మతః పౌరసత్వచట్టం రద్దు
ప్రవాస భారతీయులు సహా ఆందోళనలో 30 దేశాల ప్రజలు

**వాషింగ్టన్,జనవరి 21:** వలసదారులకు అమెరికా గడ్డపై పిల్లలు పుడితే ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. ఇపుడు అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ పదవీస్వీకారంచేసిన వెంటనే మొట్టమొదటి చర్యగాజన్మతహా పౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేసారు. అక్రమ వసలదారులకు అమెరికాలోపుట్టే పిల్లలకు లభించే ఈ పౌరసత్వాన్ని మా ఫెడరల్‌ప్రభుత్వం గుర్తించదని ట్రంప్ స్పష్టంచేసారు. అయితేట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రవాసభారతీయులపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందని చట్టసవరణ సాధ్యమవుతుందా అన్నది ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రపంచంలోని 30కిపైగా దేశాలు ఈ చట్టాన్ని అమలుచేస్తుంటే ఇపుడు ట్రంప్ వచ్చినవెంటనే ఈ చట్టం రద్దు చేయడాన్ని పాలకవర్గాల్లోనే విమర్శలకు దారితీసింది. 1868లో చేసిన 14వ రాజ్యాంగసవరణ ఆధారంగా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతఃపౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకూ ఈప్రక్రియ నిరాఘాటంగాసాగింది. ట్రంప్‌జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో ఇపుడుబ్రేకులు పడానడయి. ట్రంప్ ఉత్తర్వులప్రకారం బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లితండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు పౌరసత్వం రాదు. అలాగే తండ్రి శాశ్వత నివాసి అయినా తల్లి తాత్కాలిక వీసాపై నివాసం ఉంటున్నా ఇదే చట్టం వర్తిస్తుంది. అమెరికాలో నివసిస్తున్న ప్రవాసభారతీయుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. 2024చివరి నాటికి 5.4మిలియన్లమంది ఎన్నారైలు అక్కడ >>2

# 100 దేశాల్లో తెలుగువారు

గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూవర్లుగా ఎదిగే సత్తా
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎపి విధానం
గ్రీన్‌హైడ్రోజన్, గ్రీన్‌ఫ్యూయల్ రంగాల్లో వడివడిగా ముందుకు
దావోస్ సిఐఐ సెషన్‌లో సిఎం చంద్రబాబు



మంగళవారం దావోస్‌లో ఎల్జీ సిఇఒ షినాక్ సియోల్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమలసమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

**సరైన సమయంలో సరైన ప్రధాని:** 25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు అని చంద్రబాబు అన్నారు.

**నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్ :** నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.

**వచ్చేది భారత యుగం:** జీడీపీ వృద్ధి రేటులో భారతదేశం అగ్రగామిగా ఉందని, ఇదేస్థాయిలో వృద్ధి నమోదు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. 2028నుంచి భారత యుగం ప్రారంభమవుతుందని చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలో సూపర్ పవర్‌గా చేసేందుకే వికసిత్ భారత్ 2047ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోడీ అమలుచేస్తున్నారని, సుస్థిరప్రభుత్వంతో కూడినదార్శని >>2

# భారీ ఎన్‌కౌంటర్ మరో 27మంది మావోయిస్టులు హతం



వణుకుతున్న ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులు
మృతుల్లో అగ్రనేతలు చలపతి, బాలన్న, పలువురు కేంద్రకమిటీ సభ్యులు

**పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:** ఛతీస్‌గఢ్ అడవుల్లో కాల్పుల మోత మోగుతూనే ఉంది. ఛత్తీస్‌గఢ్-ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో మంగళవారం జరిగిన ఎంటర్లో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఇప్పటి వరకు ఎదురు కాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దుల్లో జిల్లా రిజర్వ్‌గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఛతీస్‌గఢ్‌కు చెందిన కోబ్రా, ఒడిశాకు చెందిన స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టుల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ కాల్పుల్లో భద్రతా సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్లో పాల్గొంటున్నాయి.ఒడిశాకు సరిహద్దు జిల్లా గరియాబంద్ జిల్లా మెయిన్పురి పోలీస్ స్టేషన్ పరిధిలోని కులారి ఘాట్ అటవీ ప్రాంతంలో నిన్న రాత్రి నుంచి ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. సోమవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరుమహిళా మావోయిస్టుల మృతిచెందగా, ఓ జవానుకు >>2

# 25మంది ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పాలనా యంత్రాంగంలో కీలక మార్పులు చేస్తూ నిర్ణయాలు తీసుకున్నారు. ఇరవైఐదుమంది ఐఎఎస్‌అధికారుల్ని బదిలీ చేశారు. ఇందులో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమరావతి పనుల్ని పర్యవేక్షిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ ను కూడా బదిలీ చేశారు.ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ కన్నబాబును నియమించారు. మంత్రి నారాయణ వేగాన్ని కాటమనేని భాస్కర్ అందుకోలేకపోతున్నారని ఆయనపై మంత్రి అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం కొంత కాలంగా సాగుతోంది. దానికి తగ్గట్లుగానే ఆయనను మార్చి కన్నబాబును నియమించారు. ఇక చీఫ్‌సెక్రటరీ రేసులో ప్రముఖంగా వినిపించిన పేరు సాయిప్రసాద్. ఆయనను ఎక్స్ ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నేరుగా ముఖ్యమంత్రికి రిపోర్టు చేసేలా బదలీచేశారు. మరో సీనియర్ ఐఏఎస్ అజ య్‌జైన్‌ను టూరిజం, >>2



రాష్ట్రంలో వివిధ జిల్లాలకు
# బిజెపి చీఫ్‌ల ఎన్నిక
అభినందనలు తెలిపిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ ఏపీ జిల్లాల అధ్యక్షులను ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను బీజేపీ నిర్వహించింది. మొత్తంగా 24 జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. వీరంతా ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపికయిన వారేనని ,వారందరికి ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. నేతలు ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏపీకి కేంద్రం అన్నివిధాలా సాయం అందిస్తోందని చెప్పారు. గత ఐదేళ్ల పోలవరంలో చిటికెడు మట్టి కూడా వేయలేదన్నారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభమైందని పురంధేశ్వరి పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షునిగా ద్వారపు శ్రీనివా సరావు,అల్లూరి సీతారామరాజు జిల్లా(అరకు),మఠం వాంతకుమారి,శ్రీకాకుళంజిల్లా అధ్యక్షునిగా సిరిపురం తేజేశ్వరరావు,విజయనగరం జిల్లా ఉప్పలపాటి రాజేష్‌వర్మ, విశాఖజిల్లా అధ్యక్షునిగా మంతెన పరుశురాంరాజు, అనకాపల్లిజిల్లా ద్దారపురెడ్డి పరమేశ్వరరావు,కాకినాడ జిల్లా బిక్కిన విశ్వేశ్వరరావు, >>2

# రహదారుల విస్తరణకు త్వరగా భూసేకరణ



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ వాటిపై బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు జజిల్లా కలక్టర్లు,సంయుక్త కలక్టర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వ .జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ, బైపాస్ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ,అటవీ అనుమతుల మంజూరు తదితర పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ,అటవీ, టిఆర్‌అండ్బి,జాతీయ రహదారుల సంస్థ,మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు,జెసిలతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జాతీయ రహదార్ల వంటి ప్రాధాన్య రహదార్ల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు సకాలంలో అందించే విధంగా కలక్టర్లు,జెసిలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ,అటవీ అనుమతుల మంజూరుపై జిల్లాల వారీగా కలక్టర్లు,జెసిలతో సిఎస్ విజయానంద్ సమీక్షించారు.భూసేకరణకు సంబంధించిన నిబంధనల ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని అందించి సకాలంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు అందించాలని స్పష్టం చేశారు. ఈవిషయంలో వివిధ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు వీలుగా రెవెన్యూ, అటవీ, టిఆర్ అండ్బి,జాతీయ రహదార్ల సంస్థ,మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చెప్పారు. ఈసమావేశంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మి,టిఆర్‌అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,అదనపు పిసిసిఎఫ్ రాహుల్ పాండే,ఎన్ హెచ్ ఎఐ రీజనల్ అధికారి ఆర్కె సింగ్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ రీజనల్ అధికారి రాకేశ్ కుమార్ పాల్గొన్నారు.అదే విధంగా వివిధ జిల్లాల కలెక్టర్లు,జెసిలు వర్చువల్ గా ఈవీడియో సమావేశంలో పాల్గొన్నారు.

**తాలిబన్లతో అమెరికా ఒప్పందం**
**ఖాన్‌మహ్మద్ విడుదలకు యుఎస్ ఓకే**
5లో

# అమరావతికి సిఐఐ సెంటర్

గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ హాబ్‌గా రాష్ట్రం
వివిధ దేశాల పెట్టుబడిదారుల సదస్సులో సిఎం చంద్రబాబు
సింగపూర్ డి.పిఎం గాన్ కిమ్ యాంగ్‌తోనూ ముఖ్యమంత్రి చర్చలు



**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారబోతోందని, ఏపీలో ఉన్న అవకాశాలు వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నేడు ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా సీఐఐ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండిస్టియలైజేషన్‌పై నిర్వహించిన మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయని అన్నారు. సదస్సులో ఉన్న అందర్నీ చూస్తుంటే తనలో నమ్మకం పెరిగిందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో తన కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగిందన్నారు. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశామని చెప్పారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. 25 ఏళ్ల కిందట బిల్ గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారని తెలిపారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపెట్టానని చంద్రబాబు తెలిపారు. 1999లో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు ప్రారంభమయ్యాయన్నారు. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఆ సంస్కరణలు తీసుకు వచ్చినందుకు ఎన్నికల్లో ఓడిపోయానని, ఇప్పుడు ఆ విధానాలే ప్రజలకు అనుకూలంగా, అత్యుత్తమంగా మారిపోయాయని చంద్రబాబు తెలిపారు. 2014లో మరోమారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక సౌర విద్యుత్‌పై ఎక్కువ దృష్టిపెట్టామన్నారు. ఇప్పుడు ప్రధాన మంత్రి సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌర ఉత్పత్తి చేయాలని ఓ విధాన నిర్ణయం ప్రకటించారని వెల్లడించారు. సంప్రదాయేతర ఇంధన వనరుల్లో సౌర, పవన,గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. అలాగే పంప్డ్ స్టోరేజీ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిపైనా ఏపీలోఎక్కువ దృష్టి పెట్టామన్నారు. 115 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు ఇంధనవనరుల్లో వస్తున్నాయన్నారు. 500 మెగావాట్ల, 5ఎంపీటీపీఏ గ్రీన్‌హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతు >>2

# 'స్వయం ఉపాధి'లో మార్పులు

వాటా చెల్లించనవసరంలేని లబ్ధిదారులు: రాష్ట్ర ప్రభుత్వం కీలకనిర్ణయం

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన తరగతులు(బీసీలు), ఆర్థికంగా బలహీనవర్గాలు(ఈబీసీ)ల్లో పేదరికాన్ని రూపుమాపేలా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా వర్గాల్లోని పేదలకు స్వయం ఉపాధి రాయితీ రుణాల మంజూరు ప్రక్రియను మరింత సులభతరం వేగవంతం చేసింది. 2024-25 ఏడాదికిగానూ రాయితీ రుణాలు అందించేందుకు బీసీలకు రూ.896 కోట్లు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ.384 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. జిల్లాల వారీగా ఆయా వర్గాల జనాభాను బట్టి ఈ నిధుల వ్యయానికి లక్ష్యాన్ని నిర్దేశించింది. పథకం అమలుకు మార్గదర్శకాలు పంపిన ఉన్నతాధికారులు వారం రోజుల్లో అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలిచ్చారు. మొత్తంగా ఈ ఏడాది స్వయం ఉపాధి రాయితీ రుణ పథకం కింద 1.30 లక్షల మంది బీసీలు 59 వేల మంది ఈడబ్ల్యూఎస్ వర్గాలకు లబ్ధి చేకూరనుంది. గతంలో రాయితీ రుణాల మంజూరు పథకంలో ఎంపికైన వారు లబ్దిదారు వాటా కింద కొంతమొత్తం పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చేది. ఆపై కొంత సొమ్మును ప్రభుత్వం రాయితీపై ఇచ్చేది. మరికొంత బ్యాంకు రుణంగా ఇప్పించేది. తాజా మార్గదర్శకాల్లో లబ్దిదారు వాటాను తొలగించింది . యూనిట్ వ్యవస్థాపక వ్యయంలో ప్రభుత్వ రాయితీ పోనూ, మిగతా మొత్తాన్ని బ్యాంకు నుంచి రుణంగా అందించనుంది. గత అనుభవాల దృష్ట్యా ఈ దఫా పథకం పక్కాగా అమలయ్యేలా యూనిట్లకు జియోట్యాగింగ్ చేయించనుంది. పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ అయ్యింది. లేనిదీ పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో తనిఖీ బృందాలను నియమించనుంది. స్వయం ఉపాధి రాయితీ రుణ పథ కాలకు అర్హులనుంచి దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం >>2

మాజీ మంత్రి మెరుగు నాగార్జునకు
# హైకోర్టులో ఊరట

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి మెరుగు నాగార్జునకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన అత్యాచారం కేసును హైకోర్టు క్వాష్ చేసింది. మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో గత ఏడాది నవంబర్‌లో తనను లైంగికంగా వేధించారని విజయవాడకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తనకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మేరుగు నాగార్జున రూ.90 లక్షలు తీసుకున్నాడని విజయవాడకు చెందిన బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. తనను శారీరంగా కూడా ఉపయోగించుకున్నారని పలుమార్లు >>2

22-1pg2exHMNWJQE.qxd:22-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:32 AM Page 1






## రేపటినుండి యధావిధిగా ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టిటిడి గతంలోలాగే ఏరోజుకారోజు దర్శన ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేయనుంది. ఈనెల 23వతేదీ గురువారం తెల్లవారుజాము నుండి ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు అందించనుంది. తిరుపతి ఆర్టీసిబస్టాండు సమీపంలోని శ్రీనివాసం, రైల్వేస్టేషన్ సమీపంలోని విష్ణునివాసం, అలిపిరి వద్ద వున్న భూదేవి కాంప్లెక్స్‌లోని కౌంటర్లలో గతంలో మాదిరిగానే ఈ టోకన్లు భక్తులు పొందవచ్చని టిటిడి తెలిపింది.

# వలసదారులపై ట్రంప్ కొరడా

>>నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47శాతంమంది భారతీయులే. వీరిలో 34శాతం మంది అమెరికాలో పుట్టినవారున్నారు. మిగిలినవారంతా వలసదారులే. ఈక్రమంలో ట్రంప్ నిర్ణయం భారతీయులపై ప్రభావం చూపిస్తుంది. తాత్కాలిక తీసాపై అమెరికా వెళ్లి గ్రీన్‌కార్డుకోసం వేచిచూస్తున్నవారికి పుట్టిన పిల్లలెవరికీ అమెరికా పౌరసత్వం లభించదు. ఈప్రభావం ఇపుడు భారతీయులకే ఎక్కువగా ఉంటున్నది. అమెరికాలో ఇపుడు భారతీయ తల్లితండ్రుల పిల్లలకు ఇప్పటిలా అక్కడి జన్మతఃపౌరసత్వంలభించదు. ఇప్పటికే గ్రీన్‌కార్డురాకుండా ఉన్న భారతీయ వలసదారులు వారి పిల్లలకు అక్కడి పౌరసత్వం రాకపోతే గ్రీన్‌కార్డు జారీప్రక్రియ మరింతజాప్యం అవుతుంది. అమెరికాలోజన్మించిన వారికి జన్మతఃపౌరసత్వం రాకపోతే వారికి 21 ఏళ్లు నిండిన తర్వాత తమ తల్లితండ్రులను అమెరికాకు తీసుకొస్తామని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేరు. దీనివల్ల తల్లితండ్రులు భారత్‌లో పిల్లలు అమెరికాలో ఉండాల్సి వస్తుంది. చట్టపరంగా చిక్కులు ఎదురవుతాయి. ఇక బర్త్‌టూరిజం అదృశ్యం అవుతుంది. పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించే లక్ష్యంతో ఉన్నతస్థితిలో ఉన్న అనేకమంది భారతీయ మహిళలు డెలివరీసమయానికి అమెరికా వెళ్లిపోతుంటారు. దీనినే బర్త్ టూరిజం అంటారు. ఇకపై దీనికి బ్రేకులు పడుతున్నాయి. నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాపై అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులకు జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం అనేది ఇక లభించదు. అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థుల్లో ఎక్కువమంది భారతీయులే. ప్రత్యేకంగా ఇంజినీరింగ్, టెక్నాలజీ విభాగాల్లో ఎక్కువగా ఉంటారు. వీరిలో కొందరు ఇతర దేశాలవారిని అక్కడే వివాహంచేసుకుంటారు. ఇలాంటి వారు ఇకపై పిల్లల విషయంలో చాలా సమస్యలు ఎదుర్కొంటారు. 2011లో అమెరికా ఇమ్మిగ్రేషన్ మండలి విడుదలచేసిన వివరాలప్రకారం జన్మతఃపౌరసత్వం నిలిపివేస్తేప్రభావం అందరిపైనా పడుతుంది. అమెరికా ప్రజలు కూడా తమ పిల్లలు ఈదేశానికి చెందినవారే అని నిరూపించుకోవాలి. ట్రంప్ సంతకాలుచేసినా ఈ చట్టం రద్దుకు న్యాయపరమైన చిక్కులుంటాయి. రాజ్యాంగంలోని నిబంధనలు మార్చాలంటే సుదీర్ఘ ప్రక్రియ ఉంటుంది. అమెరికా రాజ్యాంగానిక సవరించాలంటే హౌస్, సెనేట్‌లో మూడింట రెండొంతుల మెజార్టీ ఓట్లు అవసరం. తర్వాత రాష్ట్రాల శాసనసభల్లో నాలుగింట మూడొంతులమెజార్టీ ఆమోదించాలి. కొత్త సెనేట్‌లో డెమొక్రాట్‌లకు 47 స్థానాలుంటే రిపబ్లికన్లకు 53స్థానాలున్నాయి. మరోవైపు హౌస్‌లో డెమొక్రాట్లకు 215 స్థానాలు రిపబ్లికన్లకు 220స్థానాలున్నాయి. ఈక్రమంలో రాజ్యాంగసవరణ అంతసులువేమీ కాదు.

## మరో 27మంది మావోయిస్టులు హతం

>> గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం జరిగిన ఉదురుకాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోల మృతుల సంఖ్య 20కి చేరింది. ఇప్పటికి సెర్చ్ ఆపరేషన్ జరుగుతున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ ఆపరేషన్లో వెయ్యి మంది వరకు వివిధ భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు సమాచారం. ఈ ఎదురుకాల్పుల్లో మృతి చెందిన వారిలో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు ఉన్నట్టు సమాచారం. ఈ ఉదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి మరణించినట్లు తెలుస్తోంది ఆయనపై రూ. కోటి రివార్డును గతంలో ప్రభుత్వం ప్రకటించింది. చలపతి స్వస్థలం చిత్తూరు జిల్లా. ఇంకా మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోడం బాలకృష్ణ, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఉన్నట్లు రాయ్పూర్ రేంజ్ ఐజీ అమ్రేశ్ వెల్లడించారు. ఇప్పటివరకు 20 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామనిఅయన వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ఏకే 47, ఎస్ఎల్డీర్, ఇన్సాస్, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం మావోయిస్టులు భద్రతా బలగాలు మధ్య ఎదురు కాల్పులు జరుగుతున్నాయని పోలీస్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. **నక్సలిజం లేని భారత్‌కు బలమైన అడుగు: కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా:** 2026 మార్చి నాటికి మావోయిస్టుల ఉనికే లేకుండా చేస్తామని, ఈ ఎన్ కౌంటర్ను నక్సలిజం రూపుమాపేందుకు మరో బలమైన అడుగు అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నక్సలిజం లేని భారత్ నిర్మిం చడంలో మన భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయి. సీఆర్పీఎఫ్, ఎస్జీ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, ఒడిశా ఛత్తీస్ గఢ్ సరిహద్దులో సంయుక్త ఆపరేషన్లో నక్సలైట్లను మట్టు బెట్టారు అని ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

## మాజీ మంత్రి మెరుగు నాగార్జునకు హైకోర్టులో ఊరట

>> అత్యాచారం చేశాడని తెలిపింది. ఇప్పుడు తన డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. విశాఖలో ఓ గిరిజన టీచర్‌ను స్లో పాయిజన్ ద్వారా చంపేశానని.. నీదే గతి పడుతుందని మేరుగు నాగార్జున పీఏ మురళి బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. తనకు రావాలని రూ.90లక్షలను ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని.. ఫిర్యాదు చేసిన మహిళ తప్పుడు కేసు పెట్టినట్లుగా వాంగ్మూలం ఇచ్చిందని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ మహిళ కూడా నాగార్జునపై తాను తప్పుడు ఫిర్యాదు చేశానని.. పోలీసులు కేసును కొట్టేస్తే అభ్యంతరం లేదని అఫిడవిట్ దాఖలు చేశారు. కానీ ధర్మాసనం వెంటనే క్వాష్ చేయడానికి అంగీకరించలేదు. ముందు ఫిర్యాదు చేయడం ఆ తర్వాత కోర్టుకొచ్చి కేసు కొట్టే యాలని కోరడాన్ని ఈమధ్య తరచూ చూస్తు న్నామని బాధిత మహిళ కోరగానే కేసు కొట్టే యలేమని తప్పుడు ఫిర్యాదు చేసినట్ల తేలితే ఫిర్యాదుదారు కూడా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హైకోర్టు హెచ్చరించింది. పోలీసులు కూడా ఈ కేసుపై విచారణ కొనసాగించారు. అయితే మహిళ సహకరించలేదు. దీంతో పోలీసులు కూడా దర్యాప్తు చేయడానికి ఏమీ లేకపోయింది. చివరికి హైకోర్టు కేసును క్వాష్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## 'స్వయం ఉపాధి'లో మార్పులు

>> ఆన్‌లైన్ బెనిఫిషియరీ మానిటరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే వెబ్ పోర్టల్‌ను రూపొందించింది. దీనిద్వారా గ్రామ వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో సొంతంగానూ దరఖాస్తు చేసుకోవచ్చు . లబ్దిదారుల ఎంపిక బాధ్యతను ఎంపీడీవో/ మునిసిపల్ కమిషనర్లకు అప్పగించింది. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఇందుకు సహకరిస్తారు. దరఖాస్తుల పరిశీలనలో ఎవరైనా అనర్హులుగా తేలితే, వారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించేలా నిర్దేశిత లక్ష్యం కంటే అదనంగా అర్హులుగా తేలితే, వారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించేలా నిర్దేశిత లక్ష్యం కంటే అదనంగా అర్హులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన వారు డాక్యుమెంటేషన్ కోసం బ్యాంకర్ల చుట్టూ తిరగకుండా మొత్తం ప్రక్రియ ఎంపీడీవో/ మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలోనే పూర్తి చేయనున్నారు. ఎంపికైన లబ్దిదారుల రాయితీ మొత్తాన్ని ప్రభుత్వం సంబంధిత బ్యాంకులకు జమ చేయనుంది. యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన డాక్యుమెంట్లను లబ్దిదారులు బ్యాంకుకు సమర్పించిన వెంటనే వారు కొనుగోలు చేసిన దుకాణానికి రాయితీ బ్యాంకు రుణం మొత్తం జమ చేయనున్నారు. యూనిట్లు మంజూరైన తర్వాత నియోజకవర్గ స్థాయిలో మేళాలు నిర్వహించి అందజేస్తారు. లబ్దిదారుల సకాలంలో బ్యాంకు రుణ వాయిదాల చెల్లింపును పర్యవేక్షించే బాధ్యతను గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిలో ఒకరికి అప్పగించనున్నారు.

# 100 దేశాల్లో తెలుగువారు

>> కత కలిగిన నాయకుడు మోదీ అని చంద్రబాబు ప్రశంసించారు. సంపద సృష్టిలో భారతీయులు అగ్రగామిగా ఎదగడం ద్వారా 2047 నాటికి భారత్ తొలి రెండు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. **స్వర్ణాంధ్ర 2047 విజన్:** స్వర్ణాంధ్ర - 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్, పర్యావరణ సమతుల్యతపై దృష్టి పెట్టి గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్, ఫ్యూయల్ మార్కెట్‌లలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేస్తున్నామని, కాకినాడ వంటి పటిష్టమైన ఓడరేవుల ద్వారా ప్రపంచానికి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్ రూపకల్పనలో టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మార్గనిర్దేశాన్ని మరిచిపోలేమన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలోని గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (బిలిది) దోహదపడుతుందన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సి న అవసరాన్ని చంద్రబాబు వివరించారు. భారతదేశం అందించిన సేంద్రియ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరంగా చంద్రబాబు పేర్కొన్నారు. పీ4 మోడల్ ద్వారా ప్రభుత్వప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలోనూ తీసుకువచ్చామని చెప్పారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్‌టెక్ ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ఇంధన సంస్కరణలు కూడా సుస్థిర అభివృద్ధికి ఒక ఉదాహరణగా తెలిపారు. 1999లో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో సాహసోపేతమైన విద్యుత్ సంస్కరణలను ప్రవేశపెట్టి విజయం సాధించనని గుర్తు చేశారు. నాడు దేశం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంది, పరిశ్రమలు మూసివేయవలసి వచ్చిందని.. కొన్ని సవాళ్లుభయాలు ఉన్నప్పటికీ క్లిష్టమైన సంస్కరణలను చేపట్టానని... ఆనాటి సంస్కరణల వల్ల తన రాజకీయంగా నష్టం కలిగించిందని, అయితే ఆ నిర్ణయాలతో ఇప్పుడు ప్రయోజనాలు పొందుతున్నామనే సంతృప్తి ఉందన్నారు. అలాగే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతిని సాధించామని, ఇంధన ఖర్చులు తగ్గించగలిగామని అన్నారు. మిషన్ మోడ్‌లో క్లీన్ ఎనర్జీ పాలసీ అమలు : సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు మిషన్‌మోడ్ విధానంతో ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలనేది తన ఉద్దేశంగా ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి 500 లీజూ పునరుత్పాదక విద్యుత్‌ను, 500 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని, ఇది జాతీయ లక్ష్యంలో 30 శాతంగా చెప్పారు. భారతదేశ పునరుత్పాదక ఇంధన ఆశయాలను వేగంగా సాధించేలా జాయింట్ వెంచర్‌గా నెలకొల్పుతున్న 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధాన మంత్రి విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతోందని అన్నారు.

**ప్రజల చెంతకు సాంకేతిక పురోగతులు**

ప్రజల్నే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్‌వెహికల్‌ను ప్రోత్స హిస్తున్నామని చెప్పారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నామని అన్నారు.

**పారిశ్రామికవేత్తలకు మద్దతు**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని, పారిశ్రామిక వేత్తలకు, ఇంధన వ్యయాలను మరింత తగ్గించేలా నిరంతర పరిశోధనలు అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తన ప్రసంగంలో 1995 నుంచి నేటి దాకా సీఐఐతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పేదరికం, సమాజంలో అసమా నతలను రూపుమాపడానికి కార్పొరేట్ సంస్థలు, అధిపతులు ముందుకొచ్చి బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జనసేనకు గాజు గ్లాస్ గుర్తును రిజర్వు చేసిన ఎన్నికల సంఘం



**విజయవాడ,.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కు లేఖ పంపించింది. సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్‌సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకుంది. జనసేన పార్టీని పవన్ కల్యాణ్ 2014లో స్థాపించారు. అప్పుడు జరిగిన ఎన్నికలలో జనసేన నేరుగా పోటీ చేయకుండా ఇతర పార్టీలకు మద్దతిచ్చింది. 2019 ఎన్నికలలో పోటీ చేసిన జనసేన ఒక సీటు గెలుచుకుంది. 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చింది. ఈ ఎన్నికల్లో జనసేన 21 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసి అన్ని స్థానాల్లో గెలుపొంది రికార్డ్ సాధించింది.



పట్టుబడిన గంజాయితో నిందితులను చూపుతున్న పోలీసులు

## చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద 218 కిలోల గంజాయి పట్టివేత

**జగ్గయ్యపేట, జనవరి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు సమీపంలోని జాతీయ రహదారి-65పై గల జిఎంఆర్ టోల్‌ప్లాజా వద్ద మంగళవారం అక్రమంగా 218 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న రెండు కార్లను గుర్తించి పోలీసులు వాటిని స్వాధీనపర్చుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటుచేసింది. ఈక్రమంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు పర్యవేక్షణలో రూరల్ డిసిపి కెఎం మహేశ్వరరాజు, నందిగామ ఏసిపి పిబిజె తిలక్ సూచనలతో జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్ఐ వారి సిబ్బంది కలిసి చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేస్తుండగా దాదాపు రూ.30 లక్షల విలువైన గంజాయిని గుర్తించారు. నిందితులు అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం టెన్న భూపాల పట్నం గ్రామానికి చెందిన బియ్యాల నాగేశ్వరరావు (33), అనుమాల ప్రసాద్ (55), అదేజిల్లా అదే మండలంలోని మరుపాక గ్రామా నికి చెందిన తలారి రమణ (29), నర్సీపట్నం మండలం పాత టైపురెడ్డి గ్రామానికి చెందిన టైపురెడ్డి ఎల్లయ్య (31)ను అరెస్ట్‌చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఈ సందర్భంగా వత్సవాయి, జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులను అభినందించారు.

## 25మంది ఐఎఎస్‌ల బదలీ

>> కల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బదిలీ చేశారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బుడితి రాజశేఖర్ కు ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా కొనసాగిస్తూ అగ్రికల్చర్, సెరీకల్చర్ బాధ్యలు అప్పగించారు. పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ డిపార్టుమెంట్‌కు కె సునీతను ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ కమిషనర్‌గా జీ వాణి మోహన్, ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీగా పీయూష్ కుమార్ ను నియమించారు. అత్యంత కీలకమైన జీఏడీ పొలిటికల్ బాధ్యతలను ముఖేష్ కుమార్ మీనాకు అప్పగించారు. సురేష్ కుమార్‌కు సీఆర్డీఏ కమిషనర్ గా నియమితులైన కన్నబాబు నిర్వహించిన బాధ్యతలన్నీ అప్పగించారు. సెలవులో ఉండి తాజాగా రిపోర్టు చేసిన సౌరభ్ గౌర్ ను సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ గా నియమించారు. కోన శశిధర్ ను హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సెక్రటరీగా నియమించారు. సీఆర్డీఏ కమిషనర్ గా బదిలీ చేసిన కాటమనేని భాస్కర్ కు ఐటీసీ అండ్ ఈ సెక్రటరీగా, ఆర్టీజీఎస్, గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం బాధ్యతలను కూడా ఇచ్చారు. వాకాటి కరుణను సెర్ప్ సీఈవోగా,ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ సెక్రటరీగా యువరాజ్, ముడా వత్ ఎంనాయక్‌కు సోషల్ వేల్ఫేర్ డిపార్టుమెంట్ సెక్రటరీగా నియమించారు. పవన్ కుమార్ కు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. శేషగిరిబాబు కార్మిక శాఖ కమిషనర్ గా, వాడ్రేవు వినయ్ చంద్ ఎండోమెంట్ రెవి న్యూ సెక్రటరీగా పోస్టింగు పొందారు. వీరపాండియన్ ఫ్యామిలీ అండ్ హెల్త్ కమిషనర్ , హరి నారాయణ స్టాంప్స్ డిపార్టుమెంట్ ఐజీగా, గిరిశను ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్‌గా , పాతంశెట్టి రవి సుభాష్ ను ఎన్టీఆర్ వైద్య సేవ సీఈవోగా నియమించారు.

## రాష్ట్రంలో వివిధ జిల్లాలకు బిజెపి చీఫ్‌ల ఎన్నిక

>> డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షునిగా అడబాల సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా పిక్కి నాగేంద్ర, పశ్చిమగోదావరి జిల్లా జనంపూడి శ్రీదేవి. ఏలూరు జిల్లా అధ్యక్షునగా చౌటపల్లి విక్రమ్ కిశోర్, ఎన్టీఆర్ జల్లా అడ్డూరి శ్రీరామ్, గుంటూరు జిల్లా చెరుకూరి తిరుపతి రావు,పల్నాడు జిల్లా, ఏలూరి వెంకట మారుతి శశికుమార్, ఒంగోలు జిల్లా సెగ్గం శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా శ్రీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, తిరుపతి జిల్లా సామంచి శ్రీనివాసరావు, అన్నమయ్య జిల్లా వసంత సాయిలోకేష్. చిత్తూరు జిల్లా సూరపనేని జగదీశ్వర్‌నాయుడు, కడప జిల్లా ఒంగిటి వెంకట సుబ్బారెడ్డి, సత్యసాయి జిల్లా గోరంట్ల మోహన్ శేఖర్, అనంగపూర్ జిల్లా కొనకొండ రాజేష్, కర్నూలు జిల్లా బాపురం రామకృష్ణ పరమహంస, నంద్యాల జిల్లా అభిరుచి మధులు ఎన్నికయ్యారు.

# అమరావతికి సిఐఐ సెంటర్

>> న్నామని తెలిపారు. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీఏపీ జెన్‌కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాయని చెప్పారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారబోతోందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో విద్యుత్ ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. సుదీర్ఘమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నా యన్నారు. ఈవీ వాహనాలు ఉత్పత్తి చేసేందుకు ఏపీ ప్రోత్సా హకాలు అందిస్తుందని భరోసానిచ్చారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌరఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నామని వెల్లడించారు. అత్యంత తక్కువ ఖర్చుతోనే ఈ విద్యుత్ ప్రజలకు అందుబాటులోకి రావాలని, ఓవైపు పర్యావరణాన్ని సంరక్షిస్తూనే ఈ విద్యుత్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాల్సి ఉందని సూచించారు. రాష్ట్రంలో ఆర్గానిక్ వ్యవసాయంపైనా దృష్టి పెట్టామని చంద్రబాబు తెలిపారు. గ్లోబల్ కమ్యూనిటీ కోసం ఏపీ ఓ మంచి మోడల్ అవుతుందని అన్నారు. విధాన రూపకర్తగా ప్రజల ప్రయోజనాల కోసం మాట్లాడుతూనే పరిశ్రమలకూ ప్రోత్సా హకాలు అందిస్తామని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసేందుకు ఏపీలో ఉన్న అవకాశాలు వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఎక్కడికి వెళ్లినా ఏపీ పారిశ్రామికవేత్తలే కనిపిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారతీయులు అందిస్తున్న సేవలపట్ల గర్విస్తున్నానన్నారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సేవలు అందించాలని సీఎం చంద్రబాబు ఆశించారు. భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాల న్నారు సీఎం చంద్రబాబు. పీ4 మోడల్ ద్వారా సమాజంలో ఊహించని మార్పులు వస్తాయని మనసులోని మాట వెల్లడించారు. దీని ద్వారా అసమానతలు తగ్గుతాయ న్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయులు వ్యాపారంలో బాగా రాణిస్తారని, ఆ లక్షణాలు వారిలో పుష్కలంగా ఉన్నాయన్నారు.మీ అందర్నీ చూస్తుంటే తనకు నమ్మకం పెరిగిందని, భవిష్యత్‌లో నా కలలు నిజమవు తాయన్నారు సీఎం. హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. 25 ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. రెండున్నర దశాబ్దాల కిందట బిల్ గేట్స్ ద్వారా ఐటీ సేవలు తీసుకొచ్చామన్న సీఎం, త ద్వారా రూపు రేఖలు మారిపోయాయని వివరించారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాలు లాబీలో ఏర్పాటు చేసిన నెట్ వర్కింగ్ డిన్నర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు.ఇక రెండవ రోజు కార్యక్రమంలోను తనను కలుసుకున్న తెలుగుసంఘాల వారితో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎవరు ఏ రంగంలో రాణించాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఉండకూడదు. రాజకీయాల్లో ఉండి డబ్బులు సంపాదిస్తే ఎప్పటికీ గౌరవం రాదు. కుటుంబం రాజకీయాలపై ఆధారపడకూడదని ఒకటి రెండుసార్లు విఫలం అయినా హెరిటేజ్ స్థాపించి గౌరవంగా ఉన్నాం. నేను రాజకీయం చేస్తే నా సతీమణి వ్యాపారం చూస్తుంది. లోకేష్ కూడా రాజకీయాలు చేస్తుంటే బ్రాహ్మణి వ్యాపారాలు చూస్తున్నారంటూ జ్యూరిచ్ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సీఎం. నిత్యస్ఫూర్తినిచ్చే తెలుగు జాతిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా. నేనెక్కడున్నా నా మనసు తెలుగు జాతి కోసమే తపనపడుతుంది అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉంటారని నా జీవితంలో ఊహించలేదు. అవకాశాలు అందిపుచ్చుకుని విదేశాలకు వచ్చారు. నన్ను జైలుకు పంపిన సమయంలో మీరు పోరాడిన తీరు నేను చూశాను.. ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉన్నారా అనిపించింది. 53 రోజుల పాటు నా కోసం మీరు ఉద్యమం చేశారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి అధికారంలో ఉంటే ఏమైందో గత ఐదేళ్లు చూశాం. రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఎన్నికల సమయంలో ప్రపంచంలో ఎక్కడున్నా వచ్చి ఓట్లు వేసి మమ్మల్ని గెలిపించారు. ఇది నా జీవితంలో మర్చిపోలేను అన్నారు.

# ఫ్లెమింగో సంబరాల్లో హైలైట్‌గా మంగ్లీ



**సూళ్లూరుపేట, జనవరి 21 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట కేంద్రంగా మూడురోజులు పాటు నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ సంబరాల్లో ప్రముఖ నేపథ్య గాయని మంగ్లీ హైలైట్‌గా నిలిచారు. సోమవారం రాత్రి ఆమె సూళ్లూరుపేట జూనియర్ కాలేజి గ్రౌండ్స్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రెండున్నర గంటల సేపు ఆమె తన వైవిధ్యమైన పాటలతో ప్రేక్షకులను ఉర్రూ తలూగించారు. తెలంగాణ యాసతో మంగ్లీ పాడిన పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన కనిపించింది. అలాగే మూడురోజుల పాటు నేలపట్టు, పులికాట్, బివిపాలెంలకు సందర్శకుల తాకిడి ఎక్కువయింది. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తదితరులు నేలపట్టు, అటకానితిప్ప, బివిపాలెంలలో సందర్శించి సందర్శకులను ఉత్తేజపరిచారు.



ఫ్లెమింగో ఫెస్టివల్ పోటెత్తిన సందర్శకులు

## వారం - వర్జ్యం

తేది : 22-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.3.19
స్వాతి రా.2.33
వర్జ్యం : ఉ.5.53-7.41
దు.మ.12.04-12.49
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా కొత్త విశేషాలేవీ చోటుచేసుకోవు. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం:** పాత సమస్యలు కొత్త, కోణంలో తారసపడతాయి. స్త్రీలతో విభేదాలు ఏర్పడవచ్చు.

**మిథునం:**జమా ఖర్చులను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటారు. నేర్పుగా ఆర్థిక సర్దుబాట్లను చేసుకోగలుగుతారు.

**కర్కాటకం :** పుకార్లు ప్రచారంలో ఉంటాయి. వ్యక్తిగత హోదాకు మాత్రం మచ్చఏర్పడదు.

**సింహం:**ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో ముఖాముఖి చర్చించవలసిన రావడం నొప్పిగా పరిణమిస్తుంది

**కన్య :** రాబడి కన్నా ఖర్చులు అధికంగా ఉంటాయి. నూతన కార్యక్రమాలను వాయిదా వేయడం మంచిది.

**తుల :** వస్త్ర వ్యాపారస్తులు, ఫైనాన్స్ రంగంలోని వారు మెలుకువతో వ్యవహరించవలసి ఉంటుంది.

**వృశ్చికం:**మీ మనస్సులోని భావాలను ఇతరులకు తెలియని వ్వకండి. ఉద్యోగస్తులకు అనుకూలం.

**ధనుస్సు:** చిన్న చిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

**మకరం:** పనులు నిదానంగా సాగినప్పటికీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి. వస్తు సేకరణ.

**కుంభం:** భగవంతుని మీద భారం వేసి మీ శక్తికి మించిన నిర్ణయాలను అమలుచేస్తారు.

**మీనం :** ఇతరుల అతిజోక్యం వలన కుటుంబ కలహాలు ఏర్పడే సూచనలు. ఉన్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

22-01Pg3exHMNWJQEL.qxd:22-01Pg3exHMNWJQEL.qxd 1/1/02 7:23 AM Page 1



# డిప్యూటీ సీఎం అంశాన్ని ఆపేయండి

## కార్యకర్తలతో జనసేన అధిష్ఠానం

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో మరో డిప్యూటీ సీఎం వస్తున్నారనే అంశం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. కూటమి ప్రభుత్వ పాలన ప్రశాంతంగా కొనసాగుతున్న తరుణంలోనారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ కొందరు టీడీపీ నేతలు చేసిన డిమాండ్ చర్చనీయాంశంగా మారింది. ఈ డిమాండ్ లేవనెత్తుతున్న టీడీపీ నేతల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో జనసేన నేతలు కూడా సీన్ లోకి ఎంటర్ అయ్యారు. లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు కోరుకోవడంలో తప్పు లేదని... తమకు కూడా పవన్ ను సీఎంగా చూడాలని ఉందని వారు కౌంటర్ అటాక్ ఇచ్చారు. దీంతో విషయం హద్దులు దాటుందనే అంశాన్ని జనసేన,టీడీపీ అధినాయకత్వం గుర్తించింది.తక్షణం ఈ వ్యవహారానికి చెక్ పెట్టేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఈ అంశంపై దృష్టి సారించిన టీడీపీ హైకమాండ్ వివాదానికి ముగింపు పలికే విధంగా చర్యలు తీసుకుంది. ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసింది. ఇదే అంశంపై జనసేన కేంద్ర కార్యాలయం కూడా స్పందించింది. డిప్యూటీ సీఎం అంశంపై జనసేన నేతలు, కార్యకర్తలు బహిరంగంగా మాట్లాడొద్దని, సోషల్ మీడియాలో స్పందించవద్దని ఆదేశాలు జారీ చేసింది.ఇటువంటి ప్రకటనలను ఆపేయాలని ఆదేశించింది.



# సీఎంఎలో ఎంజెపి విద్యార్థుల ప్రతిభ

## 97మంది ఉత్తీర్ణత

### - మంత్రి సవిత హర్షం

**సచివాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** సీఎంఏ (సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ) ఫౌండేషన్ పరీక్షల్లో ఎంజేపి గురుకుల కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు.ఈ పరీక్షకు 104మంది విద్యార్థులు హాజరవ్వగా,97మంది విద్యార్థులు హాజరవ్వగా,97మంది ఉతీ ర్ణత సాధించారు.రాష్ట్రంలో 18ఎంజేపి గురుకుల కళాశాలలకు చెందిన 104మంది విద్యార్థులు సీఎంఏ ఫౌండేషన్ పరీక్షలకు సిద్ధమయ్యారు. వారికి నెల్లూరుకు చెందిన రావూస్ విద్యా సంస్థ ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ అందజేసింది.విద్యార్థులకు పలు అంశాల్లో ఎంజేపి కళాశాలల సిబ్బంది సలహాలు సూచనలు కూడా అందజేశారు.ఇటీవల విడుదలైన సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో 104మంది విద్యార్థులకు గాను 97మంది ఉత్తీర్ణత సాధించారు.వారంతా సీఎంఏ ఇంటర్మీడియట్ అర్హత సాధించారు.ఈ పరీక్షల్లో గట్టెక్కితే సీఎంఏ ఫైనల్ చేరుకోనున్నారు.సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రైవేటు కంపెనీల్లో రూ.30నుంచి రూ.40వేల ప్యాకేజీ లభించే అవకాశముంది. సీఎంఏ ఫౌండేషన్ పరీక్షల్లో 97మంది ఎంజేపి గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంపై రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు.విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేసిన రావూస్‌కు,కళాశాల సిబ్బందికి,విద్యార్థులకు ఆమె అభినందనలు తెలియజేశారు.బిసి విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అత్యుత్తమ స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.బిసి గురుకుల పాఠశాల,కళాశాల్లో అత్యుత్తమ విద్య అందిస్తున్నారనడానికి ఎంజేపి గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభే ఇందుకు నిదర్శనమని మంత్రి సవిత పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## అందరికీ శుభాలు కలగాలి

### - దేవుని దర్శనం ఆనందం కలిగించింది - తిరుమలలో సినీప్రముఖులు



**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని సినీనటి సంయుక్త, పూరీజగన్నాథ్ కుమారుడు ఆకాశ్‌పూరీ, గాయని మంగ్లీ, ఎమ్మెల్యే విజయశ్రీ ఆకాంక్షించారు. తిరుమల ఆలయంలో ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని అన్నారు. మంగళవారం ఉదయం వేర్వేరుగా వీళ్ళంతా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జాతీయ పోటీల్లో రాష్ట్రం సత్తా చాటాలి

## - శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈనెల 28నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ జరిగే 38వ జాతీయ క్రీడాపోటీల్లో ఏపీ క్రీడాకారులు సత్తాచాటాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. విజయవాడ గుణదలలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో ఓల్గా ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కోచింగ్ క్యాంపును శాప్ ఛైర్మన్ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 38వ జాతీయస్థాయి పోటీల్లో ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించనున్న ఆర్చరీ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని అభినందనలు తెలియ జేశారు. అనంతరం కృష్ణానదిలో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీచ్ కబడ్డీ కోచింగ్ క్యాంపును శాప్ ఛైర్మన్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని, ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో స్పోర్ట్స్ కోటాను 2శాతం నుంచి 3శాతానికి పెంచిందని, క్రీడా ప్రోత్సాహకాలను భారీగా పెంచిందని వివరించారు. ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా సీఎం చంద్ర బాబు నాయుడు గారు కృషి చేస్తున్నారన్నారు. దానికి అనుగుణంగా క్రీడాకారులకు ప్రయోజ నకరంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంత ర్జాతీయ ప్రమాణాలతో క్రీడావసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. క్రీడాకారుల భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను విస్తరింపజేయాల్సిన బాధ్యత క్రీడాకారులపైనే ఉందన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగే 38వ జాతీయ పోటీలకు సిద్ధమవుతున్న అథ్లెటిక్స్ మోడ్రన్ పెంటాథ్లన్ క్రీడాకారులను శాప్ ఛైర్మన్ రవినాయుడు గారు సోమవారం కలిసి అభినందించారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు నిర్వహిస్తున్న కోచింగ్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ 38వ జాతీయస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనే లక్ష్యంగా, ప్రథమస్థానమే ధ్యేయంగా క్రీడాకారులు రాణించాలని సూచించారు. ఏపీకి అత్యధిక పతకాలు సాధించి దేశ వ్యాప్తంగా రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను ఇనుమడింప చేయాల న్నారు. క్రీడాకారుల భవితకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలని శాప్ ఛైర్మన్ ఆకాంక్షించారు.

# కల్లు, గీత కులవృత్తులకు 10 శాతం దుకాణాలు ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని కల్లు, గీత కులవృత్తులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ మేరకు ఆబ్కారీ శాఖ జిల్లాలవారీగా 335 మద్యం దుకాణాలు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో శెట్టిబలిజ, శ్రీశయన, ఈడిగ, గౌడ, యాత, గౌడ్, శెగిడి, గౌండ్ల, గామల్ల కులాల వారు ఉన్నారు. వీరితో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉండే సొండి కులస్థులకు 4 దుకాణాలను కేటాయిస్తారు. అదేవిధంగా ఏ జిల్లాలో ఏ ఉప కులానికి ఎన్ని షాపులు కేటాయించాలో కూడా నిర్ణయించారు. అందులో ముఖ్యాంశాలు ఇవే. మరోవైపు త్వరలోనే ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ గీత కార్మిక కులాలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాలకు ఆర్‌ఈటీ రూపంలో వసూలు చేసే లైసెన్స్ రుసుము అన్ రిజర్వ్‌డ్ దుకాణాల లైసెన్సు ఫీజులో సగం మాత్రమే ఉంటుంది. అన్ రిజర్వ్‌డ్ కేటగిరీలో ఉన్న దుకాణాలకు ఆయా ప్రాంతాల జనాభాను బట్టి రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల వరకూ లైసెన్సు రుసుము వసూలు చేస్తున్నారు. కానీ గీత కార్మికుల కోసం కేటాయించిన దుకాణాలకు మాత్రం అందులో సగం రూ.25 లక్షల నుంచి రూ.42.50 లక్షలు మాత్రమే ఉండనుంది.

# వీరజవాన్ కార్తీక్ వీరమరణం

## సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో రాష్టానికి చెందిన జవాన్ మృతి

### - కార్తీక్ మృతి వార్త కలచివేసిందన్న సిఎం చంద్రబాబు

### - అతని ధైర్యసాహసాలకు శాల్యూట్ అన్న మాజీ సిఎం జగన్

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్మూకశ్మీర్ లో నిన్న సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. బంగారువాండ్లపల్లె మండలం ఎగువ రాగిమానుపెంటకు చెందిన కార్తీక్ ముష్కరులను ఎదుర్కొంటూ తీవ్రంగా గాయపడి వీరమరణం చెందారు. ఆయన మృతి పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ సీఎం జగన్‌లు "ఎక్స్" వేదిక వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. కార్తీక్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని చంద్రబాబు అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్తీక్ కు సంతాపం ప్రకటిస్తూ... ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్ స్పందిస్తూ... కార్తీక్ చూపించిన ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ చేస్తున్నానని అన్నారు. ఈ కష్ట సమయంలో కార్తీక్ కుటుంబానికి అండగా నిలుద్దామని చెప్పారు. కార్తీక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# న్యాయసేవాధికార సంస్థ ఇసిగా జస్టిస్ తిల్హారీ



**విజయవాడ జనవరి 21 ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారీ నియమి తులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులనిచ్చింది. హైకోర్టులో సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్న న్యాయమూర్తిని ఈసీగా నామినేట్ చేయడం సంప్రదాయంగా వస్తోంది. హైకోర్టుసీజేను సంప్రదించాక ఈసీని గవర్నర్ నామినేట్ చేస్తారు. ఇప్పటివరకు ఈసీగా బాధ్యతలు నిర్వహించిన జస్టిస్ నరేందర్ పదోన్నతిపై ఉత్తరాఖండ్ సీజేగా వెళ్ళారు.

# గ్రూప్1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను ఎపిపిఎస్సీ విడుదల

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రూప్1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఈ ఏడాది మే 3 నుంచి 9వ తేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఈ పరీక్షలు ఉదయం10.00 గంటల నుంచి మధ్యాహ్నం1.00 గంట వరకు జరుగుతాయని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది.

**గ్రూప్ 1 మెయిన్స్ నిర్వహించే తేదీలు**

మే 3వ తేదీ : తెలుగు
మే 4వ తేదీ : ఇంగ్లీష్
మే 5వ తేదీ: పేపర్ 1 జనరల్ ఎస్సే
మే 6వ తేదీ: పేపర్ 2 హిస్టరీ, కల్చరల్
మే 7వ తేదీ: పేపర్ 3 పాలిటీ, లా
మే 8వ తేదీ: ఎకానమీ
మే 9వ తేదీ: సైన్స్, టెక్నాలజీ పరీక్షలను నిర్వహిస్తారు.ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏపీపీఎస్సీ సైట్‌లో తెలుసు కోవచ్చు.

# నేర రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

## - మీడియా సమావేశంలో డిజిపి ద్వారకా తిరుమలరావు

**సత్యసాయి జిల్లా, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడానికి శాయశక్తుల కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో డిజిపి మీడియాతో మాట్లాడారు. ఇటీవల జిల్లా పోలీసు అధికారులు విడుదల చేసిన శాంతిభద్రతలు.. నేర నివేదిక 2024 ప్రకారం జిల్లాలో అన్ని రకాల నేరాలు దాదాపు తగ్గాయన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళ ఆట కట్టించడంతో పాటు ఆర్థిక నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా చాలావరకు తగ్గిందన్నారు. సైబర్ నేరాలపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు.

# మైనారిటీల ఈద్‌గాహ్ అభివృద్ధికి చర్యలు

## రంజాన్ కల్లా పనులు పూర్తి కావాలి - రూ.50లక్షలు మొదటి విడత నిధులకు సుముఖత

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త** ఎన్నికల ముందు ప్రచారంలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్న జామియా మస్జిద్‌కు సంబంధించిన ఈద్‌గాహ్‌లో బక్రీద్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ ప్రాంతాన్ని స్వర్గ తుల్యం చేస్తామని(జన్నత్ బనాదూంగా) అంటూ భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన మంగళవారం విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఈదుల గుంటలో ఉన్న ఈద్‌గాహ్ అభివృద్ధికి సంబంధించి క్షేత్ర స్థాయిలో అధికారులు తెలుగుదేశం నాయకులు,మత పెద్దలతో కలసి పర్యటించి ఏం అభివృద్ధి చేయాలనే అంశంపై పరిశీలించారు.ఇక్కడ రంజాన్,బక్రీద్ పండగలకు నమాజులు ఆచరించటానికి ఎండలు,వానలుతో ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి ప్రశాంత వాతావరణంలో నమాజులు ఆచరించటానికి అనుకూల వాతావరణం కల్పించుటకు చేపట్టాల్సిన అభివృద్ధిని గురించి సమీక్షించారు. అయితే ఈద్‌గాహ్ పరిసరాలు ముళ్ళ పొదలు, పిచ్చిమొక్కలతో నిండి ఉందన్నారు.అంతేకాక ఈ ఆవరణలోనే షాదీమహల్ ఉంది. ఇక్కడ పరిశీలించిన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మత పెద్దలతో సమీక్షించారు. ప్రహరీ గోడ నిర్మించండి: షాదీమహల్ బాగు చేయండి: ఎంఎల్ఏ క్షేత్రస్థాయిలో పరిశీలనకు రాగా మసీదు కమిటీ సభ్యులు ముతవల్లి అక్రం సాహెబ్, అంజద్, మసీదు మత గురువు రేహాన్ సాహెబ్‌లు అభ్యర్థిస్తూ ప్రహరీ గోడను నిర్మించి ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలన్నారు. అంతేకాక నమాజులు ఆచరించటానికి అనుకూల వాతావరణం చుట్టు ఆహ్లాదకరంగా పచ్చని చెట్లను పెంచాలని అందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అంతేకాక ఇక్కడ షాదీమహల్‌ను మీ తండ్రి గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా ఉన్నపుడు నిర్మించారని కానీ ఇక్కడ కనీస సదుపాయాల్లేదని, మౌళిక సదుపాయాలతో పాటు ఆధునిక కాలంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని షాదీమహల్‌కు వంటశాల లేదన్నారు. మత పెద్దల అభ్యర్థనను విన్న శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మొదటి విడతలో కొన్ని పనులు చేపట్టుటకు రూ.50లక్షలు కేటాయించగలమన్నారు. అంతేకాక ఈద్‌గాహ్ మొత్తం ఎంత స్థలంలో ఉందో సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.అలాగే ప్రహరి గోడ వరకు పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ అదికారులు తమ వద్ద ఉన్న జెసిబిలతో పరిశుభ్రం చేయాలన్నారు.

మొదటి విడతలో ఈద్‌గాహన్‌లో ఆహ్లాదకరవాతావరణంతో పాటు గోడను బాగు చేయగలమన్నారు.రెండవ దశలో షాదీమహల్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముస్లింలకు అవసరమైన సదుపాయాలతో షాదీమహల్‌ను నిర్మిస్తామని భరోసా ఇచ్చారు.

# 'పట్టు విడిచి' 'జట్టు'లో కలసి..

## - పట్టు శాఖ నుండి మావోయిజం వైపు చలపతి అడుగులు

## - ఎన్‌కౌంటర్‌లో కేంద్రకమిటి సభ్యుడు చలపతి మృతి

**తవణంపల్లె, జనవరి 21 ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్రకమిటి సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ యామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ సుధ, అలియాస్ చలపతి(62) మృతి చెందడంతో చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలోని మత్యం పైపల్లె గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన చలపతి స్వగ్రామం మత్యం పైపల్లె గ్రామం కావడం గమనార్హం. ఇతని నేపథ్యం గురించి వివరాల్లోకి వెళితే... మత్యం పైపల్లె గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబానికి చెందిన రామచంద్రారెడ్డి లక్ష్మమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. ఇందులో శివలింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు మొదటి, ద్వితీయ సంతానం కాగా చలపతిరెడ్డి మూడవ సంతానం. ఇతను 10వ తరగతి వరకు బంగారుపాళ్యంలో తాతగారి ఇంట్లోనే వుంటూ అక్కడి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం కొనసాగించారు. అనంతరం చిత్తూరులో ఇంటర్మీడియేట్‌లో సిరికల్చర్ ఒకేషనల్ కోర్సు చదివారు. అనంతరం అక్కడే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిరికల్చర్ టెక్నాలజి పూర్తి చేసి విజయనగరం జిల్లాలో ఉద్యోగంలో చేరినట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. ఉద్యోగంలో చేరిన తొలినాళ్ళలేనే మావోయిజం పైపు మొగ్గు చూపుతూ నక్సలైట్లతో పరిచయాలు పెంచుకున్నారు. దీనితో సిరికల్చర్ ఉద్యోగంను వదిలి నక్సల్ బరి వైపు మొగ్గు చూపుతూ పూర్తిస్థాయిలో మావోయిస్టు పార్టీలో చేరిపోయారు. అనంతరం దశల వారిగా కేంద్ర కమిటి సభ్యుడు స్థాయికి ఎదిగారు. దండకారణ్యం కేంద్రంగా ఈయన మావోయిస్టు కార్యకలాపాలను సాగించినట్లు తెలుస్తోంది. నక్సలైట్‌గా మారినప్పటి నుండి ఒక్కసారి కూడా స్వగ్రామానికి రాలేదని గ్రామస్థులు, బంధువులు తెలిపారు. ఇదిలా వుండగా 2003 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అలిపిరి వద్ద జరిగిన బాంబ్ దాడి ఘటనలో చలపతి కీలక భూమిక పోషించారు. దీనితో అతనిపై ప్రభుత్వం కోటి రూపాయలు రివార్డు ప్రకటించింది. చలపతి గత కొన్నేళ్ళ క్రితం చత్తీస్‌ఘడ్ వద్ద జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారన్న వార్తలు వచ్చినప్పటికి అది వాస్తవం కాదని పోలీసులు తేల్చారు. ఈనేపథ్యంలో చత్తీస్‌ఘడ్-ఒరిస్సా సరిహద్దులో ప్రత్యేక పోలీసులు చేపట్టిన చర్చ్ ఆఫరేషన్‌లో పోలీసుల కాల్పుల్లో 20 మంది వరకు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఇందులో మావోయిస్టు కేంద్ర కమిటి సభ్యుడు మత్యం పైపల్లెకు చెందిన చలపతిరెడ్డి మృతి చెందినట్లు పోలీసులు ప్రకటించడంతో మత్యం పైపల్లెతో పాటు తవణంపల్లె మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈనేపథ్యంలో చలపతికి చెందిన వివరాలు సేకరించడానికి మీడియా,పోలీసులు పైపల్లె గ్రామానికి పరుగులు పెట్టారు. అయితే చలపతికి చెందిన వివరాలు ఈతరం వారికి అంతగా తెలియకపోవడంతో చలపతి సమాకాలికులు మాత్రం ఆయన గురించి సమాచారం అందించారు. ప్రస్తుతం మృతుడు చలపతి పెద్దన్న శివలింగారెడ్డి మృతి చెందడంతో ఆయన కుమారుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి కుటుంబం మాత్రం గ్రామంలో నివసిస్తోంది. రెండవ సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం మదనపల్లెలోనే స్థిరపడ్డారు. ఘటన గురించి మండలం తీవ్రస్థాయితో చర్చించుకోవడం గమనార్హం.


బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
కొత్తగ్రహారం (మెయిన్) బ్రాంచ్,
ఎన్‌సిఎస్ థియేటర్ దగ్గర, విజయనగరం జిల్లా - 535002, ఆంధ్ర ప్రదేశ్,
ఫోన్: 08922 - 224060, మొబైల్ : 7995565169

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్త అగ్రహారం బ్రాంచ్, విజయనగరం తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో కొత్త అగ్రహారం బ్రాంచ్, విజయనగరం యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.
అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్త అగ్రహారం బ్రాంచ్, విజయనగరంకు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.
కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.
మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : ఋణగ్రహీత: శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : అగురు సన్యాసప్పడు, ఫ్లాట్ నెం.ఎఫ్2, ఆర్.కె. రెసిడెన్సీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001. వేరొక చిరునామా : శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : అగురు సన్యాసప్పడు, డి.నెం.20-21-18, ఫ్లాట్ నెం. ఎస్-3, రెండవ ఫ్లోర్, ఆర్.కె. రెసిడెన్సీ, ప్లాట్ నెం.లు 17 & 18, సర్వే నెం.89/12, నాయుడు కాలనీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001. ప్రస్తుత చిరునామా : శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : అగురు సన్యాసప్పడు, ఫ్లాట్ నెం.ఎస్-1, ఆర్.కె. రెసిడెన్సీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001. (Term Loans (Housing & Top-Up)

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
| --- | --- | --- | --- |
| 07-06-2022 | 01-09-2022 | 06-09-2022 | 06-01-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.05.05.2022 నాటికి రూ.15,07,571/- + అన్ సర్వీస్‌డ్ వడ్డీ రూ.40,690/- + ఇంకా విధించని వడ్డీ రూ.9,345.82/- + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు:
శ్రీ అగురు వెంకటరావు గారు తనఖా పెట్టిన ఆస్తి: ఆంధ్రప్రదేశ్, విజయనగరం - 535001, వినాయక నగర్, నాయుడు కాలనీ, డి.నెం.20-21-18, సర్వే నెం.89/21పార్ట్, ప్లాట్ నెం.లు 17 & 18 లోని "ఆర్ కె రెసిడెన్సీ" అను పేరు గల భవనం 1010 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (అన్నీ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) కలిగిన, రెండవ అంతస్తునందు గల ఆర్‌సిసి నివాస ఫ్లాట్ నెం.ఎస్-3 ఆస్తి శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : అగురు సన్యాసప్పడు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.ఎస్-4 తదుపరి ఓపెన్ టు స్కై, దక్షిణం: శివానంద అపార్ట్‌మెంట్ ప్రహరీ గోడ మీద గల ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై కొంతమేర, ఫ్లాట్ నెం.ఎస్-2 తదుపరి వరండా కొంతమేర, ఉత్తరం: అపార్ట్‌మెంట్ ఖాళీ స్థలం మీద గల ఓపెన్ టు స్కై.

తేది : 21-01-2025
ప్రదేశం : విజయనగరం
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
భోగాపురం బ్రాంచ్,
డి.నెం.7-70, రాజుల వీధి, ఎన్‌హెచ్-16 దగ్గర, భోగాపురం,
విజయనగరం - 535216, ఫోన్:08922-240466

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, భోగాపురం బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో భోగాపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.
అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, భోగాపురం బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.
కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.
మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : శ్రీమతి లింగం పార్వతీ దేవి (ఋణగ్రహీత), భర్త : బివిఎస్‌విఎస్‌ఎస్ రమేష్, ఫ్లాట్ నెం.502, 4వ అంతస్తు, వి.కె. టవర్స్, నాయుడు కాలనీ, తోటపాలెం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535003. వేరొక చిరునామా: శ్రీమతి లింగం పార్వతీ దేవి (ఋణగ్రహీత), భర్త: బివిఎస్‌విఎస్‌ఎస్ రమేష్, ఫ్లాట్ నెం.72, పద్మావతి నగర్, 2వ లైన్, మహిళా పోలీస్ స్టేషన్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002. (Term Loan (Baroda Home Loan-) A/c No. 82710600005961 & Term Loan (Baroda Top-up Loan) A/c No. 82710600006048 & Term Loan (Baroda Home Suvidha Personal Loan) A/c No. 82710600006054)

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
| --- | --- | --- | --- |
| 12-06-2024 | 23-09-2024 | 29-09-2024 | 30-12-2024 |

చెల్లించవలసిన మొత్తం: తేది.09.06.2024 నాటికి రూ.33,29,570/- + అవాస్తవిక వడ్డీ రూ.85,815/- + తేది.10-06-2024 నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలతో సహా. (ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును).

స్థిరాస్తి వివరములు:
శ్రీమతి లింగం పార్వతీ దేవి గారు తనఖా పెట్టిన ఆస్తి: విజయనగరం జిల్లా, విజయనగరం ఎస్ఆర్‌ఓ, విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం 1 బిట్, నాయుడు కాలనీ, డి.నెం.20-21-18 లేన్, ప్లాట్ నెం.34 మరియు 160, ఎస్.నెం. 89/21 పార్ట్ లోని 600 చ॥గ॥ల మొత్తంలో 20 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల వి.కె. టవర్స్ నాల్గవ అంతస్తు నందు కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి స్లాబ్ భవనం నందు గల నివాస ఫ్లాట్ నెం.502 యావత్తు ఆస్తి శ్రీమతి లింగం పార్వతీ దేవి గారి పేరున కలదు. భవనమునకు హద్దులు: తూర్పు : మెస్సర్స్ పాస్‌వర్క్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన 700 చ॥గ॥ల ఖాళీ స్థలం, పడమర : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, ఉత్తరం : శ్రీ రామ నారాయణ రెసిడెన్సీ, దక్షిణం : ప్లాట్ నెం.161 యొక్క ఖాళీ స్థలం. వి.కె. టవర్స్ లోని నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.502కు హద్దులు: తూర్పు : వరండా, దక్షిణం : ఫ్లాట్ నెం.503, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై

తేది : 21-01-2025
ప్రదేశం : భోగాపురం
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

వార్త


కొంతమందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడేవారు కాదు.

-ఫ్రాంక్లిన్

# శిక్ష సహేతుకమేనా?


దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అత్యాచారం, హత్యకేసులో శిక్షలు విధిస్తూ తీర్పు వెలువడింది. నిందితుడిని దోషిగా ప్రకటించిజీవిత ఖైదు శిక్ష వేస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. కానీ దానికి సంబంధించిన 172పేజీల తీర్పులోన్యాయమూర్తి వ్యక్తంచేసినఅభిప్రాయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా ఉన్నాయి. న్యాయమూర్తిగా ఉన్నవారికి నిందితుడుదోషా? కాదా!! అన్న సంశయాలు తలెత్తగానే తన ముందున్న సాక్ష్యాధారాలు వాస్తవలోకంలోకి తీసుకుపోతాయి. సాక్ష్యాధారాలను బట్టి నేర నిర్ధారణ జరిగిపోయింది. దోషికి జీవితకాలం జైల్లో ఉండే విధంగా సియల్డలోని అదనపు జిల్లా జడ్జి తీర్పు ప్రకటించారు. అతనికి మరణశిక్షకాకుండా జీవిత ఖైదు ప్రకటించడం, మరణశిక్ష విధించడానికిన్యాయ సూత్రాలు అనుమతించడం లేదన్న వివరణ సభ్య సమాజం రుచించడం లేదు. అతను అత్యాచారం, హత్యలో దోషి అని నిర్ద్వంద్వంగా ప్రకటిస్తూనే మరణశిక్ష విధింపునకు అవసరమైన లక్షణాలులేవని ప్రకటించడం సామాన్య ప్రజానీకానికి అంతుబట్టడం లేదు. ముద్దాయికి మానవ సమాజంలో జీవిచే హక్కు లేదనే విషయాన్ని స్పష్టం చేస్తూ జీవితాంతం శిక్షజైలులో గడిపే విధించిన న్యాయస్థానం ప్రస్తుతం తమముందున్న కేసు అత్యంత అరుదైనది కాదని సరిపుచ్చుకున్నారు. కోల్‌కత్తాలో ఈ ఉదంతం జరిగినప్పుడే నిందితుడిని పట్టుకుని ఉరితీయాలని, విద్యార్థులు, డాక్టర్లు తదితర సభ్య సమాజం గొంతెత్తి అరిచింది. బాధ్యులైన వారికి శిక్షలువేయాలన్న డిమాండ్‌తో నిరసనలు, ధర్నాలు చేసారు. చెప్పాలంటే మహిళా లోకం ఆక్రందించింది. తీరా ఆ వ్యక్తిదోషిగా తేలాక అందరూ కోరినట్లుగా, భావించినట్లుగా ఉరిశిక్షవేస్తే బాగుంటుందనుకున్నారు. కానీ న్యాయవ్యవస్థలో కీలకంగాఉండేవారు సామాజిక స్థితిగతులు కాలమాన పరిస్థితులు కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందనే విషయంలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేది. దేశవ్యాప్తంగా ఎంతో సంచలనం సృష్టించిన ఈ కేసును కేవలం సాధారణ తీర్పుతో నీరుగార్చారని, నేర తీవ్రతను బట్టి కాక, న్యాయ నిబంధనలకు సరిపోవంటూ దోషికి మరణించే వరకూ జీవించే అవకాశం కల్పించడమే విస్మయపరిచింది. తీర్పులో క్షణికావేశంలో నేరంచేశాడని, బాధితురాలిపై అతనికి వ్యక్తిగత ద్వేషాలేమీ లేదని, నిందితుడికి నేర చరిత్ర లేదని తేల్చిపారేసారు. హత్యలు క్షణికావేశంలో జరగచ్చు. కానీ ఒంటరి మహిళపై అత్యచారానికి తెగబడడం కామోద్రేకమే. అదీగాక స్త్రీ నిర్భలత్వాన్ని ఆసరాగా చేసుకునే చులకన భావమే తప్పఏవిధంగానూ క్షణికావేశంగా అభివర్ణించలేం. ఆడవాళ్ల మీద జరిగే ఏ రకమైన అత్యాచారమైనా అదివారి బలహీనతను ఆసరాగా తీసుకునేదని ప్రతి ఒక్కరికీ తెలిసిందే. భాష్యాలు ఎన్నైనా, ఎన్ని రకాలుగానైనా చెప్పచ్చు. వారు నమ్మిన మేరకేశిక్షను విధించే వెసులుబాటు ఉండచ్చు. కాదనలేం. అందుకే కింది కోర్టు ఇచ్చేతీర్పును పై కోర్టు, అది ఇచ్చే తీర్పును ఆపై కోర్టు మార్చచ్చు. కొత్త కొత్త భావనలకు, భాష్యాలు వ్యక్తం చేయచ్చు. కానీ ప్రస్తుత తీర్పులో సమాజానికి ఎలాంటి సంకేతం ఇస్తున్నారో కూడా ఆలోచించాలి. క్షణికావేశంలో చేసిన హత్యాచారమని, ఇదేమీ అరుదైనది కాదనడంఅంటే సమాజంలో ఇలాంటివి సర్వసాధారణమైనవేనన్న అభిప్రాయం స్ఫురిస్తోంది. అత్యాచారమంటే అదొక మానసిక క్రూరత్వం. ఇక్కడ సందేహాలబ్ధికి ఆస్కారమే లేదు. సమాజ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నేరాల విజృంభణకు, ఆస్కారమేలేని విధంగా శిక్షలు హెచ్చరికగా ఉంచాల్సిన బాధ్యత న్యాయ పాలికలపై ఉంది. గతంలో నేర చరిత్ర లేదంటే ప్రథమ తప్పు అనుకోవాలా? ప్రథమ తప్పుకు చట్టంలో ఏదైనా వెసులుబాటు ఉంటుందా? వేటికీ పొంతన లేకపోవడం విస్మయమే! మహిళా సమాజం ఏమనుకుంటుందో అర్థం చేసుకోలేని నేరస్తుడు నేరానికి పాల్పడినా, సభ్య సమాజం ఏమనుకుంటుందని ఆలోచించకుండా ఇచ్చే శిక్షలుసమాజ సంస్కరణలకు పనికి రావని తెలినా ఆమోదించాల్సిందే. పవిత్ర భారతదేశంలో స్త్రీని నిస్సహాయంగా చూసే దృష్టి నుంచి మృగాళ్ల దృష్టిని మరల్చాలంటే కఠినశిక్షలనే సభ్య సమాజం కోరుకుంటుంది. పని ప్రదేశాల్లో తమకు భద్రత కొరవడిందని బాధపడే మహిళా లోకానికి పని ప్రదేశాల్లో కమిటీలు వేసిచేతులు దులుపుకోవడం కాదు. ఊరట కలిగించాలి కూడా! ఈ కేసు విషయంలో ఆదినుంచి దర్యాప్తులు ప్రభుత్వాల చేతులు మారిపోయి విశృంఖల రాజకీయ వాతావరణాన్ని సృష్టించాయి. నేరంజరగడమనేది సామాజిక అంశమైనా ఎందుకనో వేర్వేరుపార్టీలు పాలనాపరంగా జోక్యం చేసుకోవడంతో వివాదాస్పద పరిస్థితులు తలెత్తాయి. అవన్నీ అనివార్యంగా చోటు చేసుకున్నవే. ఆ రాష్ట్రంలోనే గత యేడాది 'పోక్సో' కేసుల్లో మరణశిక్ష పడిన దాఖలాలుండగా ప్రస్తుత కేసును అంత తీవ్రంగా ఎందుకు పరిగణించలేకపోయారనే మీమాంసపై చర్చ నడుస్తోంది. ఈతీర్పు పట్ల పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పుపై అప్పీల్‌కు సన్నహాలు చేస్తున్నారు. కానీ ఈ కేసులో నిందితుడు దోషియని స్పష్టంగా తేలాక ఈ పాటి కనికరం సబబుగానూ, సహేతుకంగానూ లేదేమో! బాధితు రాలి మరణానికి 10 లక్షలు, అత్యాచారానికి ఏడు లక్షలు లెక్కగట్టి బాధితురాలి తల్లి తండ్రులకు పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కోర్టు తీర్పులో ఉండగా, బాధితురాలి కుటుంబం నిరాకరించింది. ఇలాంటి వారు కోరుకున్నది దోషికి మరణశిక్ష తప్ప జీవితాంతపు కారాగారవాసం కాదు. అందుకే కోర్టు తీర్పుపై వారిలో తీవ్ర అసంతృప్తి ఉండడం మాత్రం సహేతుకమే.

ఇతరుల నుంచి నీవు ఏమి ఆశిస్తావో దానినే ఇతరులకు చేయడం నిజమైన మానవ ధర్మం.



సోక్రటీస్

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్ స్పియర్

## ప్రజావాక్కు



### హాస్యాన్ని అపహాస్యం చేయవద్దు

**మన తెలుగు** సినిమాలు రోజు రోజుకు మరీ దారుణంగా తయారవుతున్నాయి. కథలో దమ్ము లేకపోయినా, బూతు సంభాషణలను నమ్ముకుని సినిమాలు తీయడం అలవాటుగా మారింది. ప్రేక్షకులను థియేటర్‌కి రప్పించడానికి బూతు డైలాగులను ఎరగావాడుతున్నారు. చివరికి పిల్లల చేతకూడా బూతు సంభాషణలు పలికిస్తున్నారు. ఈ చెత్త మాటలు రాసే రచయితలు కాస్త సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని రాస్తే బాగుంటుంది. ఈఅశ్లీల, బూతు డైలాగులు సమాజంలో ఊతపదాలుగా మారడం మన దౌర్భాగ్యం. హాస్యమంటే బూతుమాటలని దర్శక, నిర్మాతల నమ్మకం అనుకుంటా. అదేహాస్యమని భావించడం ప్రేక్షకుల దౌర్భాగ్యం. దర్శకనిర్మాతలు కేవలండబ్బునే కాకుండా సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని సినిమాలు నిర్మిస్తే, పదికాలాల పాటు గుర్తుండిపోతారు. కామెడీఅంటే హాయిగా కుటుంబ సమేతంగా నవ్వుకోవాలి. హాస్యమంటే వెకిలిచేష్టలు, రెండర్థాలు, అవహేళన చేయడం కాదని, తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### యుజిసి నిబంధనలు పాటించాలి

**ఇటీవల** రాజస్థాన్‌లో యుజిసి నిబంధనలు పాటించనందుకు ఆ కోర్సులను నిషేధించారు. గానీ అసలు సరైన అనుమతే లేకుండా డిగ్రీనుండిఎన్నో కోర్సులను దూర విద్య పేరుతోకోర్సులు ఆఫర్‌చేస్తూ చివరికి ధ్రువపత్రాలు నకిలీ అనితెలిసి ఎంతో డబ్బు నష్టపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో ఇలాంటివి కొన్ని ఉన్నట్లు భోగట్టా. కావున ఇటువంటి వాటికి ప్రజాప్రకటన ఇస్తే మంచిది. అభ్యర్థులు యుజిసి అనుమతి ఉన్న వాటినే ఎంచుకొని భవిష్యత్తులో జాగ్రత్తగా చూసి కోర్సులు చేయాలి.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### దావోస్‌లో పర్యటిస్తున్న తెలుగు సిఎంలు

**రాష్ట్రాల** ముఖ్యమంత్రులు, గురుశిష్యులు అయిన నారా చంద్రబాబు నాయుడు, శ్రీ రేవంత్ రెడ్డి, తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తూ, తమ రాష్ట్రాల అభివృద్ధి కొరకు శ్రమిస్తున్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండాతెలుగు ప్రజల కొరకు వారిభవిష్యత్తు కోసంపాటుపడుతున్నతీరు హర్షణీయం. ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే వారిరువురి అభిమతంగా ఉండడం ఆనందదాయకం.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనాలు

**రాష్ట్రవ్యాప్తంగా** గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాలుఏర్పాటుచేసి వివిధరకాల మొక్కలనునాటడం జరిగింది. అన్నిరకాల మొక్కలు, పండ్ల మొక్కలు నాటి వాని రక్షణ గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ప్రస్తుతం అనేక గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు నీరు పోసేవారు లేక ఎండిపోయి మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. గతంలో గ్రామంలో వున్న యువత, వృద్ధులు స్వచ్ఛమైన గాలి కోసం పల్లె ప్రకృతి వనాలకు వెళ్ళేవారు. అంతట ఎండి కళావిహీనంగా మారాయి. అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలకు పూర్వ వైభవం తేవాలి. ప్రతీ రోజూ వానికి నీరు పోసి ఏపుగా మొక్కలు ఎదిగేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### విభజన హామీల మాటేమిటి?

**రాష్ట్రపర్యటనలో** కేంద్రహోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కేంద్రం రాష్ట్రానికి ఎంతో సహాయం చేస్తున్నదని ముక్త కంఠంతో చెప్పారు! కానీ చాలా అంశాల్లో స్పష్టత లేదు! ఉదాహరణకు రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ ఇస్తున్న రుణభారం రాష్ట్రం మీదే పడుతుంది? అలాగే గతంలో పవన్ కళ్యాణ్ విభజన చట్టంప్రకారం కేంద్రంనుంచి రావాల్సిన నిధులుపై నియమించిన నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రానికి 74వేలకోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ఆ నిధులు ఇంతవరకు జమఅయిన సమాచారం లేదు? సదరు నిపుణులు కానీ పవన్ కళ్యాణ్ కానీ దీనిపై ప్రజలకు వాస్తవాలు చెప్పాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### కొత్త కోర్సులు ఇంటర్‌లో అవసరం

**తెలంగాణ** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కోర్సులలో నూతన సంస్కరణలో భాగంగా 2025-2026 విద్యా సంవత్సరం నుండితెలంగాణరాష్ట్రఇంటర్మీడియట్ స్థాయిలో గురుకులాలలో కూడా సామాజిక శాస్త్రాలను ప్రారంభించాలి. సైన్స్ మ్యాస్ సబ్జెక్టులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ సామాజిక శాస్త్రాలైన ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కామర్స్ వంటి కోర్సులను కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రవేశపెట్టాలి. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ యుజిసి ఉన్నత విద్యాస్థాయిలో డిగ్రీకోర్సులలోకూడా ఈ విద్యా సంవత్సరంనుండి నూతన కోర్సులను ప్రవేశపెట్టడానికి ఆదేశాలు జారీ చేస్తుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చేనేత శంఖారావంవైపు అడుగులు

**రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని చేనేత కులాలతో పాటు, చేనేత సంఘాలనుకూడా కలుపుకు పోవాలని నిర్ణ యించారు. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంతమంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారుఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేతకులాలలో ఐక్యత, బలప్రదర్శన కోసం రాష్ట్రస్థాయిలో భారీఎత్తున 'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు.**

**శిరందాసు నాగార్జున**

చేనేత వర్గానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన ప్రాధాన్యత లేదు. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అత్యధిక మంది చేనేత, దాని అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. రాజకీయంగా బలపడటం కోసం, శాసనసభా స్థానాల్లో తమ వాటాకోసం రాష్ట్రంలోని చేనేత కులాలు ఏకమవుతున్నాయి. దేశంలో తరతరాలుగా చేనేత వృత్తిపైనే జీవించే కులాలు అనేకం ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి పద్మశాలి, దేవాంగ, జాండ్ర, పట్టుసాలి, తొగట వీరక్షత్రియ, స్వకుల శాలి, కుర్నీసెట్టి (కుర్ణి)(నెస్సి), సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, కరికాల భక్తులు, సాధనాసూరులు, బావసార క్షత్రియ, ఖత్రి, నీలి, నీలకంఠి, కోస్టి, ముదలియార్‌మొత్తం 18 చేనేత కులాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇవి అత్యంత వెనుకబడిన కులాల(ఎంబీసీ) జాబితాలో ఉన్నాయి. జాతీయ స్థాయిలో చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హ్యాండ్‌లూమ్‌డే) నిర్వహించాలని 2015లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన ఈ రంగానికి చెందిన కులాల నుంచి రాష్ట్ర శాసనసభలో ఒక్కరు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత శాసనసభలో ఆ ఒక్కరు కూడా లేరు. చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపమే దీనికి ప్రధాన కారణం. ఇతర కులాలు, రంగాల నుంచి శాసనసభ్యులుగా ఎన్నికవుతున్నారు. మంత్రులు అవుతున్నారు. ఆయా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే, చేనేత రంగం విషయానికి వచ్చేసరికి రాష్ట్ర జనాభాలో దాదాపు 13శాతం మంది ఉన్నా, రాజకీయ పార్టీలు వారికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు. రాష్ట్రంలోని 175 మంది శాసనసభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరంటే ఒక్కరే ఉన్నారు. ఈ రంగానికి చెందిన వారికి మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 1,77,447 మంది చేనేత కార్మికులు ఉన్నారు. ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8లక్షల మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. దీర్ఘకాలంగా చేనేత కులాలకు చెందిన వారికి మంత్రిపదవి ఇవ్వకపోవడం వల్ల వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన మంత్రులకు చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వారికి ఈ రంగం పట్ల తగినంత అవగాహన లేకపోవడం వల్ల వీరి సమస్యల పరిష్కారంపట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్, రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు, ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, ఇతర సౌకర్యాలు వంటి సమస్యలు సమగ్రంగా తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈ కారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఆ సమస్యల పరిష్కారం దిశగా కూడా అడుగులు పడటం లేదు. అవగాహనా లోపం వల్ల నిజమైన చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అందడంలేదు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు ఇచ్చే పథకం ఇంట్లో చేనేత మగ్గం ఉన్నవారికే వర్తిస్తుంది. మగ్గం పట్టే ఇల్లు అద్దెకు తీసుకునే స్తోమతలేని కార్మికులు బయట షెడ్లలో నేత




నేస్తారు. జీవితాంతం షెడ్లలోనే నేతనేసే కార్మికులు వేలల్లో ఉన్నారు. వాస్తవానికి ఈ పథకం వారికి వర్తించాలి. ప్రభుత్వానికి, మంత్రులకు, అధికారులకు చేనేత కార్మికునిబతుకు చిత్రం తెలియకపోవడం ఇలా జరుగుతోంది. రాష్ట్రంలోని చేనేత కార్మికుల స్థితిగతులను, వృత్తిపరంగా వారు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వానికి అర్థమయ్యేరీతిలో వివరించవలసి ఉంది. అందుకు చేనేత వర్గాలనుంచి, చేనేతరంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులు నేతలుగా ఎదగవలసి ఉంది. గతంలో మాచాని సోమప్ప, ప్రగడ కోటయ్య, పుచ్చల సత్యనారాయణ, కుండా రామయ్య, అగిశం వీరప్ప, దామర్ల రమాకాంతరావు, గోలి వీరాంజనేయులు వంటివారు మరణించిన తరువాత ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వ లోపం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. వారు చేనేత కార్మికుల మధ్యే తిరిగేవారు. వారికి చేనేత సమస్యలపై పూర్తి అవగాహన ఉండేది. అందువల్ల వారి హయాంలో ఈ రంగానికి ఎంతో మేలు జరిగింది. ఆ తరువాత ఈ కులాల వారు రాజకీయంగా బలహీనమవడం వల్ల చేనేత రంగానికి తీవ్ర నష్టం జరుగుతూ వస్తోంది. ఈ కులాల వారికి, కార్మికులకు న్యాయం జరగడంలేదు. చేనేత వర్గాల వారు దాదాపు 65లక్షల మంది, అంటే రాష్ట్ర జనాభాలో 12 శాతం మంది ఉన్నా ఒక్క మంత్రి పదవి కూడా లేదు. చేనేత మంత్రిత్వశాఖ ఈ వృత్తి గురించి తెలియని, మరో కులం వారు నిర్వహించడం వల్ల వారికి చేనేత సమస్యలపై అవగాహన ఉండదు. నేరుగా చేనేత రంగంతో సంబంధం ఉన్న, చేనేత వృత్తి, ఆ రంగంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నవారు శాసనసభలో, మంత్రి మండలిలో ఉండవలసిన అవసరం ఉంది. ఆ దిశగా, రాజకీయ లక్ష్యంతో ఉద్యమించాలని చేనేత కులాల వారు నిర్ణయించుకున్నారు. అందరూ ఐక్యంగా ఉండి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాల పునరేకీకరణ అవసరాన్ని గుర్తించారు. గతంలో క్రియాశీలకంగా ఉన్న కొన్ని సంఘాలు వివిధ కారణాల వల్ల ప్రస్తుతం యాక్టివ్‌గా లేవు. అందువల్ల కూడా ఈ రంగానికి నష్టం జరిగింది. దాదాపు 8 ఏళ్ల క్రితం ఏర్పడిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. ఫెడరేషన్‌ని బలోపేతం చేయడంతోపాటు చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అన్ని చేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. చేనేత రంగానికి ప్రసిద్ధి చెందిన గుంటూరు జిల్లా మంగళగిరిలో ఇటీవల ఫెడరేషన్ ఈ18 కులాలలోని ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో చేనేతవర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఆయా కులాల పెద్దలు పాల్గొన్నారు. అందరూ కలసికట్టుగా రాజకీయంగా తమకు రావలసిన వాటాను రాబట్టుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. అయితే, ఇందుకు చేనేత కులాల ఐక్యతతోపాటు యువతను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, చాలా శ్రమించవలసి ఉందని గుర్తించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని చేనేత కులాలతో పాటు, చేనేత సంఘాలనుకూడా కలుపుకు పోవాలని నిర్ణయించారు. రాష్ట్రంలో45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంతమంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారుఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేతకులాలలో ఐక్యత, బలప్రదర్శన కోసం రాష్ట్రస్థాయిలో భారీఎత్తున 'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు. ●

# ట్రంప్ 2.0 అధిగమించాల్సిన సవాళ్లు!

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

డొనాల్డ్ ట్రంప్ ఈజ్ బ్యాక్ అగేన్. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండవ సారి శ్వేతసౌధంలోకి అడుగిడి పదవీ బాధ్యతలు స్వీకరించిన వేళ పలు సవాళ్లు ఆయన పాలనకు ప్రధాన అంశాలుగా నిలవనున్నాయి. అమెరికాకు అనుకూలంగా తమ అంతర్గత సమస్యలకు పరిష్కారాలను చూపుతూనే విదేశీ సవాళ్లకు పరిష్కారాలు చూపుతారని ప్రపంచ ప్రజలు టెంపరి ట్రంప్‌ను విశ్వసిస్తున్నారు. రిపబ్లికన్ అధ్యక్షుడిగా రెండు సార్లు గెలిచిన డొనాల్డ్ ట్రంప్ 2001-09 మధ్య డెమొక్రాటిక్ పార్టీలో, 2011-12 మధ్య స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయాల్లో పని చేశారు. తొలి దశలో అధ్యక్షుడిగా పలు కుంభకోణాలు, పక్షపాత ధోరణిలు, విచారణలు, అక్రమ లైంగిక సంబంధాలు లాంటివి ఎదుర్కొని అత్యంత వివాదస్పద అధ్యక్షుడిగా 'అన్‌ప్రెసిడెంటెడ్ (తనదైన కొత్తదనం)' అని పిలువబడ్డారు. 20 జనవరి 2025 రోజున అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫస్ట్, అమెరికా ది గ్రేట్ అగైన్, ఇక స్వర్ణయుగమే, మూడవ ప్రపంచ యుద్ధం వద్దు, అక్రమ వలసలపై ఉక్కుపాదం, ఉగ్రవాద సంస్థల మెడపై కత్తులు అంటూ చేసిన ప్రసంగం రానున్న రోజుల్లో నిజం కావాలి. ట్రంప్ 2.0 పాలనకు గీటురాయిగా నిలవనున్న ప్రధాన అంశాలను ప్రస్తావించే ప్రయత్నం చేద్దాం. ట్రంప్ పదవీ బాధ్యతలు తీసుకోవడానికి కొన్ని గంటల ముందే ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య గత 15నెలలుగా జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదరడం, తొలి దశ ఒప్పందం అమలులోకి రావడం జరుగుతున్నది. గత 1059 రోజులుగా జరుగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర లక్షల మందిని పొట్టన పెట్టుకో గాయాల పాలు చేయడం, కనీసం పది మిలియన్ల ఉక్రెనియన్లు నిరాశ్రయులుగా మారి ఆకలిచావుల అంచున ఉన్నారు. నేడు మాస్కో, కీవ్ నగరాల మధ్య చర్చలుప్రారంభమై, రెండు దేశాల మధ్య కనీసం సుహృద్భావ వాతావరణంలో ఓ అంగీకారానికి రావడానికి ట్రంప్ చొరవ చూపాల్సి ఉంది. కాల్పులు/యుద్ధ విరమణ చర్చలను ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ రష్యా మాత్రం ససేమిరా అంటున్నది. ఉక్రెయిన్‌కు బాసటగా నిలుస్తూనే రష్యాను ఒప్పించడం కొంత కష్టంగానే తోస్తున్నది. సమీప దేశాల నుంచిఅక్రమ వలసలను నిరోధించడానికి సరిహద్దు చుట్టు ఇనుప గోపురశైలిలో కంచెలు నిర్మిస్తామని ట్రంప్ ఇప్పటికే




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

తెలియజేయడం విన్నాం. మెక్సికో, కెనడాల నుంచి అక్రమ వలసలను, మాదకద్రవ్యాల అక్రమరాకను కట్టడి చేయడానికి కఠినచర్యలు తీసుకోవడం, బహిష్కరణ వేటు వేయడం, అనధికార వలసదారులకు కల్లెంవేయడం, కఠిన శిక్షలువిధించడం, వీరిని ఆయా దేశాలకు తిరిగి అప్పగించడం జరుగుతుందనితెలిపారు. కెనడాను అమెరికాలో ఒకరాష్ట్రంగావిలీనం చేసుకుంటామని, ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడోను ఆ రాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తామని ఎగతాళికూడా చేయడంచూసాం. విదేశాల అక్రమమానవ వలసలను కచ్చితంగా నివారించడానికి చర్యలు తీసుకోనున్నారు. మేడిన్ ఇన్ అమెరికా నినాదాన్ని కార్యరూపం దాల్చడానికి విదేశీ వస్తు వులపై, ముఖ్యంగా చైనా వస్తువుల వరదలపై 10 60 శాతంవరకు పన్నులు విధిస్తామని తెలియజేశారు. అమెరికా ఫస్ట్" అనే నినాదంతో స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వాణిజ్యానికి ఊపును తీసుకురావాలని చూస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ఓటమి సమయంలో 06 జనవరి 2021 రోజున క్యాపిటల్ భవనంపై దాడి చేసిన దాదాపు 1,000 మంది ట్రంప్ అభిమానులు లేదా అనుచరులపై పెట్టిన కేసులను తొలగించి, వారిని దేశ భక్తులుగా విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రనేరాలు చేసినవారికి మాత్రం శిక్షలు పడతాయని కూడా తెలిపారు. ప్రపంచమే అగ్నిగుండం అయిపోతున్నది. భూతాపం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. పారిస్ ఒప్పందానికి లోబడి కార్బన్ ఉద్గారాల వాడకాన్ని తగ్గించి విద్యుత్తు వాహనాలకు పట్టంకట్టాల్సి ఉంది. అధిక కార్బన్ ఉద్గారాలకు కారణమైన అమెరికా లాంటి అభివృద్ధిచెందిన దేశాలు వాతావరణ ప్రతికూల మార్పులకు చెక్‌పెట్టడానికి నిర్దిష్ట ప్రణాళికలను అమలు చేయాల్సి ఉన్నది. అబార్షన్ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేయడం, అమెరికా అభివృద్ధికి దోహదపడే రంగాలకు పన్నుల్లో రాయితీలులేదా తగ్గించడం, ఎల్‌జీబిటిక్యూ లేదా ట్రాన్స్ జెండర్ వర్గాలకు చట్టపరమైన రక్షణలు కల్పించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేయడం, సామాజిక భద్రతకు పెద్దపీట వేయటం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యంఇవ్వడం, గృహనిర్మాణరంగానికి ఊపిరులూదడం, సెమీకండక్టర్ చిప్‌ల తయారీకి యూఎస్ చైనా తైవాన్‌ల సహకారం పెంచుకోవడం, ఏఐక్వాంటమ్ సైన్స్‌రంగాలకుప్రాధాన్యం ఇవ్వడం, ఎగిరే కార్లను ప్రవేశపెట్టడం లాంటి ఎజెండాతో ట్రంప్ పాలన ప్రారంభం కానుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ●

# మరుగున పడుతున్న మాతృభాష?

**సి.హెచ్. పద్మ**

మనిషికి చావుపుట్టుకలు సహజం – ఇది కర్మ సిద్ధాంతం. అలాగే, భాషకూ చావుపుట్టుకలు ఉంటాయా? ఇది కచ్చితంగా ఖర్మ సిద్ధాంతమే. ఇది ప్రతి తెలుగు భాషాభిమానినీ వేధించే విషయం. ఒకవేళ భాషకు కాలం చెల్లిపోవటం నిజం అయితే, అది కొన్ని భాషలకేనా లేక అన్ని భాషలకూ ఈ గతి సంభవిస్తుందా? ఈ విషయంపై లోతైన చర్చ అవసరం. ఇక మన మాతృభాషను గురించి చాలా మంది భాషావేత్తలు ప్రస్తుత సామాజికాంశాలను, జరుగుతున్న పరిణామాలను ఎన్నో కోణాల నుండి పరిశీలించి, తెలుగుభాష కొంతకాలం తరువాత మృతభాషగా పరిణమించబోతుందని హెచ్చరిస్తున్నారు. అసలు భాష మరణించటం అంటే ఏమిటి అనే దానికి సమాధానంగా ఆ భాషను మాట్లాడేవారు కానీ, నేర్చుకొనేవారు కానీ లేకపోవటంగా మనం భావించవచ్చు. భాషా వినియోగ శూన్యతకు కారణాలు ఆ భాషను మాట్లాడే ప్రాంతంలోని సామాజిక అంశాలు ప్రపంచస్థాయి గర్తింపును సంతరించుకోలేకపోవటం, భాషను సాధికారికంగా ఉపయోగించలేకపోవటం, మన భాషలో శాస్త్ర, సాంకేతిక విషయ బోధనలు లేకపోవటం వంటి ఎన్నో విషయాలను చెపుకోవచ్చు. తెలుగు అంతరించిపోతుందేమో అని మనం ఎంతో ఆందోళన చెందుతున్నాం. కానీ ఏది అసలైన తెలుగు అని మనం భావిస్తున్నాం? ప్రస్తుతం మనం మాట్లాడేదా? మన పూర్వుల వాడకంలో ఉన్న తెలుగా? ప్రస్తుతం వినియోగంలో ఉన్నదే తెలుగు అనుకొంటే, ఇప్పుడు భాషలో సహజత్వం, తెలుగుతనం తగ్గుముఖం పట్టాయని ఆందోళన చెందుతున్నాం. అసలు భాషాస్వరూపమే తన రూపురేఖలు మార్చుకొంటూపోతుందని భావిస్తున్నాం. తెలుగుభాషకు దూరం అయినవారిగా, తెలుగుతనం తెలియని తెలుగు వారిగా నిలిచిపోవలసివస్తుందేమో. ఇదంతా సహజమే అయితే, నన్నయ వంటి కవిశ్రేష్ఠుడు 'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' అని చెప్పటం – ఇటువంటి ఎన్నో అంశాలను ఎంతో ముందుచూపుతో గ్రహించటం వలనేనా! జరుగుతున్న విషయాలను గమనిస్తే, మన భాషకు గ్రహపట్టినట్టుగా భావించటం ఎంతో సమంజసం. మన మాతృభాష మరుగునపడుతూ ఉందనీ, కొంతకాలానికి పూర్తిగా తొలిగిపోతుందనీ మధనపడుతున్న మనం భాష పునరుద్ధరణకు పూనుకోవటం తప్పనిసరి అని భావించాలి. కొన్ని దేశాలు, వాటి సొంతభాషలోనే చిన్న చదువులనుండి, ఉన్నత చదువుల వరకూ చదువుకొనే అవకాశం కలిగించటమే కాకుండా, ఆయాదేశాలలో చదువుకోసమో, ఉద్యోగాల



కోసమో వచ్చేవారికి అక్కడి భాష వచ్చితీరాలనే తీరుతో వ్యవహరించటం వలన ఇటువంటి దేశాలకు వెళ్ళాలనుకొనే వారు తప్పనిసరిగా ఆయా దేశభాషలను నేర్చుకోవలసి రావటం వల్ల, ఆ దేశాల భాషావ్యాప్తి విస్తృతంగా జరుగుతూ వస్తుంది. అలాగే, తెలుగు ప్రాంతంలో విద్యను అభ్యసించటం కోసంగానీ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించటానికి గానీ వచ్చే ఇతర ప్రాంతాలవారికీ, ఇతర దేశాలకూ తెలుగు భాష కచ్చితంగా వచ్చితీరాలని నియమం మనకు ఉన్నట్లయితే, మన తెలుగు ప్రాంతానికి పై కారణాల కోసం వచ్చే విదేశీయులు సైతం మన తెలుగుభాషను నేర్చుకొని తీరాల్సి వస్తుంది. ఇది అమలులోకి వస్తే, కచ్చితంగా మనభాష కూడా విస్తృత వ్యాప్తిని, ప్రపంచస్థాయిలో ఆధిక్యతనూ తెచ్చుకొంటుంది. ఆంగ్లభాష రాకుండా మనం విదేశాలకు వెళ్ళి చదువుకోవటం కానీ, ఉద్యోగం కానీ చేయలేం. ఆంగ్లం అంత తప్పనిసరి అయింది నేడు. మరి మన తెలుగు ప్రాంతంలో అవే కారణాలతో వచ్చేవారికి మాత్రం తెలుగు భాష రాకపోయినా, అవకాశాలు అనేకం. అంతదాకా ఎందుకు తెలుగు మాట్లాడటం, రాయటం కూడా రాని అచ్చమైన తెలుగు వీరులు కూడా పరాయిభాషల ఆసరాతో గౌరవాలను పొందుతూ ఉండటం అనేది మనం గమనిస్తున్న నిత్య దౌర్భాగ్యం. ఇటువంటి ఎన్నో అంశాలు మన తెలుగును మరుగున పడేస్తున్నామనడంలో సందేహంలేదు. కర్మ సిద్ధాంతవాదులమైన మనం తెలుగు ఇక్కడ మరణించినా ఇంకోచోట ఇంకో పేరుతో మనుగడలో ఉంటుందన్న భావంతో సర్దుకుపోతున్నామనటం అతిశయోక్తికాదు. తెలుగు ప్రాంతంలో తెలుగుభాష అంతరించిపోతే, ఏ భాష మనుగడలోఉంటుంది? పూర్వం తెలుగుభాషలో చాలా వరకు శబ్దజాలం సంస్కృత, ప్రాకృత భాషలోని పదజాలంతో విడదీయరానంతగా కలిసిపోయి, మనం మాట్లాడే తెలుగులో అవి కూడా తెలుగు పదాలేనేమో అనుకొనే విధంగా అల్లుకొని పోయాయి. అలాగే, ప్రస్తుతం వాడకంలో ఉన్న తెలుగులో హిందీ, ఉర్దూ, అరబిక్, రష్యన్, ఆంగ్లం వంటి భాషల్లోని పదజాలం విస్తృతంగా చొచ్చుకొని వచ్చింది. ఈ పరభాషా పదజాల ప్రవేశాన్ని మనం ఆపగలమా? సముజాయించు, ఫిరాయించు, రోడ్డు, కారు వగైరా వగైరా పదాలు సహజమైన తెలుగు పదాల్లాగానే వాడబడుతున్నాయి. ఇలాంటి పదజాలాలు చిక్కని తెలుగును విలీనం చేస్తున్నాయి. ఇంతకుముందు చెప్పుకొన్నట్టి తెలుగు ప్రాంతంలో మనుగడకు ఎవరికైనా మినహాయింపు లేకుండా తెలుగు తప్పనిసరి అనే నియమం అమలుల్లోకి రాగలిగితేనే తెలుగుతనం పరిపుష్టం అయి చాలాకాలం మనుగడనుసాగిస్తుంది. ఆదిమకాలంలోని రకరకాల చప్పుళ్ళు, అరుపులు ఒక భాషగా రూపాన్ని సంతరించుకొని, ఇన్ని భాషలుగా విడిపోయి, కొంతకాలం ఆయా భాషలు తమ స్వయం ప్రతిపత్తిని స్థిరం చేసుకొని, మరల అన్ని భాషలు ఒకే భాషగా సమ్మిళితమై పూర్వపుస్థితికి జారిపోతామేమోననే సందేహం కలగక మానదు. ప్రస్తుతం చక్కని చిక్కని తెలుగుభాషావిలీనానికి వెనుక గల కారణాలను గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ●

# ‘డోజ్’కు వివేక్ రామస్వామి గుడ్‌బై

## ఆశాఖపై కోర్టుకు వెళ్లిన అమెరికా ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య



**వాషింగ్టన్, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం తొలిసారిగా ఏర్పాటు చేసిన డోజ్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ)కి చట్టపరమైన సవాళ్లు ఎదురయ్యాయి. ప్రమాణస్వీకారం ముగిసిన నిమిషాల్లోనే దానిపై తొలి దావా దాఖలైంది. అమెరికాలోని అతిపెద్ద ఉద్యోగ సంఘమైన ది అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్‌గవర్నమెంట్ ఎంప్లాయీస్ దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అసలు ఆటు వంటి డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయడాన్ని ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు. అది ఫెడరల్ అడ్వైజరీ కమిటీ చట్టపరమైన నిబంధనలు పూర్తి చేయలేదని పేర్కొంది. రోజువారీ అమెరికన్ల ప్రయోజనాల కోసం పనిచేయని వారి డోజ్‌లో సభ్యులుగా ఉన్నారని దీనిలో ఆరోపించారు. వారు ప్రభుత్వ ఏజెన్సీల వ్యయనియంత్రణలను సూచిస్తుంటారని ఆ సంఘం పేర్కొంది. వాస్తవానికి ఫెడరల్ నిబంధనల ప్రకారం కమిషన్ లేదా టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటుచేస్తే, ప్రైవేటు రంగం నుంచిసూచనలు స్వీకరించవచ్చని గుర్తు చేసింది.

**డోజ్‌కు ఉద్యోగుల కేటాయింపు:** మరోవైపు డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్)ను ఏర్పాటు చేస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేశారు. ప్రభుత్వ పనితీరును మెరుగుపర్చడం, ఫెడరల్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్‌లను ఆధునీకరించడం వంటివి దీనిలో ఉన్నాయి. దీనికి మస్క్‌ను అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటించారు. డోజ్ సభ్యులను కూడా కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ కార్యవర్గంలో కీలకమైన డోజ్ బాధ్యతల నుంచి భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేకరామస్వామి వైదొలిగారు. ఒహాయో రాష్ట్ర గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి వివేక్ సమాయత్తమవుతున్నట్లు సంబంధిత వర్గాలు ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. ఒహాయో గవర్నర్ ఎన్నికలు నవంబరు 2026లో జరగనున్నాయి. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్షాభ్యర్థిగా అవకాశం కోసం రామస్వామి తీవ్రంగా ప్రయత్నించి విఫలం అయ్యారు.

**అధ్యక్షుడిగా తొలిరోజే నలుగురుపై వేటు**

**వెయ్యి మంది అధికారులకు ట్రంప్ హెచ్చరిక**

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ ఆయన హెచ్చరించారు. అధ్యక్ష కార్యాలయం ప్రస్తుతం అధికారుల వడపోత పనులు చూస్తోందని ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలి. మా విధానానికి అనుగుణంగా లేనివారంతా విధుల్లో కొనసాగరు. అలాంటి వారిని గుర్తించే ప్రక్రియలో మా అధ్యక్ష కార్యాలయం ఉంది. మునుపటి అధ్యక్షుడి హయాంలో నియమితులైనవారిలో అలాంటి వెయ్యిమందిని తొలగిస్తాం' అని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రెసిడెంట్స్ కౌన్సిల్ ఆన్ స్పోర్ట్స్, ఫిట్‌నెస్ అండ్ న్యూట్రిషన్, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్వైజరీ కౌన్సిల్, ప్రెసిడెంట్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్‌కు సంబంధించి నలుగురు సీనియర్ అధికారులను ట్రంప్ తొలగించారు. వీరితోపాటు మరో వెయ్యి మందిని తొలగిస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందు.. యుఎస్ కేపిటల్‌పై దాడి చేసిన తన మద్దతుదారులకు ఉపశమనం కల్పించారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. వీటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు కూడా జారీ చేశారు.

**నా కుమారుడు చాలా పొడగరి : ట్రంప్**

పలు కేసుల సుడిగుండాల్లో చిక్కుకొని దోషిగా తేలినా.. పట్టినపట్టు వదలకుండా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ ఈ విజయంలో తన కుమారుడు బారన్ ట్రంప్ పాత్ర కీలకమంటూ కొనియాడారు. 'నా కుమారుడు చాలా పొడగరి. యువత ఎలా ఓటింగ్ చేస్తారో అతడికి బాగా తెలుసు. బారన్ సూచనలతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాం. యువత ఓట్లతో 36పాయింట్లు గెలిచాం' అంటూ ప్రశంసలు కురిపించారు.

# గల్ఫ్‌ఆఫ్ మెక్సికో ఇకపై గల్ఫ్ ఆఫ్ అమెరికా

## మెక్సికో వ్యతిరేకిస్తున్నా ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు




**వాషింగ్టన్, జనవరి 21:** అందరూ ఊహించినట్లే ట్రంప్ తన సొంతకాల పరంపరను ప్రారంభించారు. గల్ఫ్ ఆఫ్‌మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీచేసారు. ట్రంప్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమ శక్తిమంతమైన దేశంగా ఆస్థానాన్ని అది పొందిందని అన్నారు. జనవరిలో మార్ ఎలాగో ఎస్టేట్‌లో జరిగిన సభలో పాల్గొన్నపుడు తొలిసారి ప్రస్తావించిన ట్రంప్ ఇపుడు ఏకంగా ఉత్తర్వులే జారీ చేసారు. ప్రస్తుతం ఈప్రదేశాలను మాదకద్రవ్యాలు కంట్రోల్ చేస్తున్నాయని, ఈముఠాలు అమెరికా సరిహద్దుల్లోకి చొచ్చుకువస్తున్నాయని తాము ఈ ముఠాల ఆగడాలను కట్టడిచేస్తామని ప్రకటించారు. ఆరులక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. ప్రపంచంలోనే తొమ్మిదో అతిపెద్ద జలవనరు అది. తొలిసారి ఈపేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. ఈక్రమంలో ట్రంప్ ప్రతిపాదనలను మెక్సికో తొలినుంచి వ్యతిరేకిస్తోంది. ఆదేశం అధినయక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మాట్లాడుతూ 1607లో గల్ఫ్ ఆఫ్‌మెక్సికో పేరును వాడిన మ్యాప్‌లుచూపించారు. గతంలో కూడా అమెరికాను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించే వారన్నారు. మౌత్ ఆఫ్ రియో గ్రాండ్ అనే ప్రదేశంలో అమెరికా మెక్సికోల మధ్య సరిహద్దులు ప్రారంభం అవుతాయన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థకు ఈప్రదేశం అత్యంత కీలకమైనదని ఈ ప్రదేశంలో అమెరికాలో వినియోగించే సగానికిపైగా శుద్ధిచేసిన గ్యాస్ తయారీకేంద్రాలు న్నాయి. అమెరికాలో అమలు చేసే 40శాతం మత్స్యసంపద ఇక్కడే లభిస్తుంది. ఇక గ్రీన్ ల్యాండ్ కొనుగోలుపరంగా కూడా తమతోపాటు డెన్మార్క్ కలిసివస్తుందని అమెరికా అద్యక్షుడు ట్రంప్ అన్నారు. ఆయన ఓవల్ ఆఫీసులో బాధ్యతలు చేపట్టిన తర్వాత మాట్లాడుతూ గ్రీన్‌ల్యాండ్ ఒక అద్భుతప్రదేశం అని అంతర్జాతీయ భద్రతకోసం ఇది అమెరికా అధీనంలో ఉండటం చాలా అవసరమన్నారు. ఈ క్రమంలో మాతో డెన్మార్క్ కలిసొస్తుందని కచ్చితంగా విశ్వసిస్తున్నట్లు ట్రంప్ అన్నారు. ఇప్పటికే ట్రంప్ బృందం ఒకపర్యాయం గ్రీన్‌ల్యాండ్‌కు వెళ్లి చర్చలు కూడా జరిపింది.

# ట్రంప్ కుటుంబమే వలసవాదుల మయం..

## తండ్రి హయాంనుంచే బీజాలు..ఇపుడు చట్టం వర్తిస్తుందా?



**వాషింగ్టన్, జనవరి 21:** అమెరికా 47వ అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలు స్వీకరిస్తూనే జన్మతఃవచ్చిన పౌరసత్వంపై ఉక్కుపాదం మోపారు. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ చట్టాన్ని రద్దుచేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేయడంతో అసలు ట్రంప్ కుటుంబమే వలసవాదుల కుటుంబం అన్న వాదన తెరపైకి వచ్చింది. రాజకీయవేత్తలు, ప్రైవేటు వ్యక్తులు, కుంభకోణాల చరిత్ర ఉన్న ట్రంప్‌ల కుటుంబంలో ఆధునిక రాజకీయ వంశవృక్షం అన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ట్రంప్‌తండ్రి ఫ్రెడ్‌ట్రంప్ 1905–1999 వరకూ జీవించారు. ఆయన జర్మన్ వలసవాదులకు జన్మించారు. బ్రాంక్స్‌లో పుట్టిన ఫ్రెడ్ నిర్మాణ రంగంనుంచి రియల్‌ఎస్టేట్ టైకూన్‌గా ఫ్రెడ్ ట్రంప్ ఆర్గనేజేషన్‌ను క్వీన్స్‌లో పెంచారు. ఫ్రెడ్‌పైన అక్రమ లాభాలు, పన్నులమోసం, హౌసింగ్ విధానాల్లో వర్ణ వివక్ష, 1927 నాటి హౌసింగ్ చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలున్నాయి. కూ క్లక్స్ క్లాన్ మార్చిలో పాల్గొన్నారని అరెస్టులు కూడా చేసారు. ఇక ట్రంప్ తల్లిమేరి మెక్‌లాయిడ్ ట్రంప్ 1912–2000 వరకూ ఉన్నారు. ఆమె స్కాటిష్ ఇమ్మిగ్రెంట్.లూయిస్ ద్వీపంలో జన్మించారు. అమెరికాకు 1930లో వచ్చి ఇంటి పనిమనిషిగా 50 డాలర్లకు పనులుచేసేవారు. ఆ తర్వాత ఫ్రెడ్‌ను వివాహం చేసుకున్నారు. ఐదుగురు పిల్లలు జన్మించారు. మేరియాన్నే, ఫ్రెడ్ జూనియర్, ఎలిజబెత్ డొనాల్డ్, రాబర్ట్‌లు పుట్టారు. ట్రంప్ సోదరి మేరియాన్నే ట్రంప్ 1937నుంచి 2023 మధ్యలో జీవించారు. అమె ఫెడరల్ జడ్జిగా దశాబ్దాలపాటు పనిచేసారు. రీగన్, క్లింటన్‌ల హయాంలో కూడా ఉన్నారు. డొనాల్డ్ ట్రంప్‌ను వ్యతిరేకించేవారు. ఆమె సోదరి మేరిట్రంప్‌తో ప్రైవేటు చిట్‌చాట్‌లో ట్రంప్‌ను వ్యతిరేకించేవారు. ఇక ఫ్రెడ్‌కుమారుడు ఫ్రెడ్ జూనియర్ 1938 నుంచి 1981మధ్యకాలంలో పెరిగారు. కుటుంబ వ్యాపారం ముందు నిర్వహించేవారు. తాగుడుకు బానిస అయి కెరీర్ నాశనం చేసుకున్నారు. గుండెపోటుతో 42 ఏళ్లకే చనిపోయేంతవరకూ పైలట్‌గా కూడా పని చేసారు. ఫ్రెడ్‌జూనియర్‌కు ఇద్దరుపిల్లలు. మేరిట్రంప్, ఫ్రెడ్‌ట్రంప్–3, ఆ తర్వాత మేరి కుటుంబాన్ని తరచూ విమర్శిస్తూ మేరి వార్తల్లో నిలిచారు. ఇక ఫ్రెడ్‌ట్రంప్‌కు జన్మించిన ఎలిజబెత్ ట్రంప్ గ్రావు 1942లో జన్మించారు. జెపిమోర్గాన్‌లో పనిచేసారు. డాక్యుమెంటరీ నిర్మాణం జేమ్స్ గ్రావ్‌ను పెళ్లాడారు. పామ్ బీచ్‌లో ఉంటారు. వారికి పిల్లలు లేరు. ఇక ట్రంప్‌సోదరుడు రాబర్ట్‌ట్రంప్ 148 నుంచి 2020వరకూ ఉన్నారు. డొనాల్డ్‌కు విధేయుడుగా ఉండేవారు. ట్రంప్ సంస్థలోనే సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసారు. పిల్లలు లేకపోవడంతో ఒకరిని దత్తత తీసుకున్నాడు. ఇక డొనాల్డ్ జాన్‌ట్రంప్ పరంగాచూస్తే ఆయన మొదటిభార్య ఇవానా ట్రంప్ 1949లో పెళ్లాడారు. చెక్ అమెరికా బిజినెస్ మహిళ ముగ్గురు పిల్లలున్నారు. 2022లో ఆమె చనిపోయారు. ఆమెకు డొనాల్డ్‌ట్రంప్ జూనియర్ ట్రంప్‌సంస్థలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఇవాంక ట్రంప్ అధ్యక్షుడికి సీనియర్ సలహాదారుగా కూడాపనిచేసారు. జారేడ్ కుష్నర్‌ను పెళ్లాడారు. వారికి అరబెల్లా, జోసెఫ్, థియోడర్ అనే ముగ్గురుపిల్లలున్నారు. ఇక ఎరిక్‌ట్రంప్ ట్రంప్ సంస్థలోనే ఉపాధ్యక్షుడు. లారాట్రంప్‌ను పెళ్లాడి ఇద్దరుపిల్లలతో ఉన్నాడు. ఇక ట్రంప్ రెండోభార్య మార్లా మ్యాపిల్స్‌ను 1963లో పెళ్లాడాడు. ఆమె టెలివిజన్ పర్సనాలిటీ. ఒక కుమార్తె టిఫానీ ట్రంప్ జార్జిటౌన్ లా గ్రాడ్యుయేట్ నిరాడంబరంగానే ఉంటారు. ఇక ప్రస్తుత భార్య మెలానియా ట్రంప్ 1970లో ఆమెను వివాహమాడారు. సాల్వేనియన్ అమెరికా ప్రాంతానికి చెందిన ఆమె మాజీ మోడల్. వారికి బారన్ ట్రంప్ అనే కుమారుడున్నాడు.

# తాలిబన్లతో అమెరికా ఒప్పందం

## ఖాన్‌మహ్మాద్ విడుదలకు యుఎస్ ఓకే



**ఇస్లామాబాద్, జనవరి 21:** అమెరికాకు తాలిబన్లకు మధ్య ఖైదీల మార్పిడి ఒప్పందం కుదిరింది. అమెరికాలో ఖైదీగా ఉన్న ఆఫ్గన్ ఫైటర్ ఖాన్ మహ్మద్‌ను విడిపించుకోడానికి తమ వద్ద ఉన్న అమెరికా ఖైదీలను విడుదలచేస్తామని తాలిబన్‌ప్రభుత్వం తెలిపింది. రెండు దశాబ్దాల క్రితం అరెస్టు అయిన ఆఫ్గన్ ఫైటర్ ఖాన్ మహ్మద్ ప్రస్తుతం కాలిఫోర్నియాలోని జైలులో జీవితఖైదు శిక్షలో ఉన్నాడు. ఖాన్‌ను తమకు అప్పగిస్తే తమ వద్ద ఉన్న ఇద్దరు అమెరికా ఖైదీలను విడుదల చేస్తామని విదేశాంగశాఖ ప్రకటించింది. యుఎస్‌తో తాము జరిపిన సుదీర్ఘచర్చల అనంతరం ఈసమస్య పరిష్కారం అయినట్లు తాలిబన్ అధికారులు తెలిపారు. ఖతార్‌మధ్యవర్తిత్వంతో ఈమార్పిడి ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలమధ్య సాధారణ సంబంధాలస్థాయికి రావడానికి ఈచర్యలు దోహదంచేస్తున్నట్లు తెలిపారు. అమెరికా ఖైదీల్లో ఒకరయిన ర్యాన్‌కార్బెట్ కుటుంబం మీడియాతో మాట్లాడుతూ ర్యాన్ దూరం అయిన 894 రోజులు తమ జీవితంలో అత్యంత సవాళ్లతో కూడుకున్నవన్నారు. విదేశీపర్యటనలో ఉండగా తాలిబన్లు కిడ్నాప్‌చేసారని తిరిగి ఇన్నాళ్లకు తమకు అప్పగిస్తున్నందుకు అమెరికా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామన్నారు.

### తుర్కియే హోటల్‌లో అగ్నిప్రమాదం

## 69 మంది మృతి, మరో 51 మందికి తీవ్రగాయాలు

**అంకారా, జనవరి 21:** వాయవ్య టుర్కియేలో మంగళవారం ఒక హోటల్ రిసార్టులో జరిగిన అగ్నిప్రమాదంలో 69 మందివరకూ చనిపోయారు. తుర్కియే అంతర్గత వ్యవహారాల మంత్రి ప్రమాదం వివరాలను వెల్లడించారు. తాళ్లసాయంతో అతిథులు అక్కడినుంచి బయటపడాలని ప్రయత్నించారు. కిటికీలనుంచి బెడ్‌షీట్లు తాళ్ల మాదిరిగా వేలాడుతు కనిపించాయి. బయటపడేందుకు కొందరు దూకే ప్రయత్నంచేసి చనిపోయారు. అనేక మంది తుర్కియే మంత్రులు సంఘటన ప్రాంతానికి చేరుకుని రక్షణ చర్యలుప్రారంభించారు. దేశరాజధాని అంకారాకు వాయవ్యంగా 170 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్తల్‌కాయ రిసార్టులో ఈప్రమాదం జరిగింది. అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయా మాట్లాడుతూ ప్రస్తుతం 66 మంది చనిపోయారని, 51 మంది తీవ్రగాయాలపాలయినట్లు తెలిపారు. 12 అంతస్తుల్లో నిర్మించిన గ్రాంట్ కర్తాల్‌హోటల్‌లో ఈ ప్రమాదం తెల్లవారుజామున 3.27 గంటలకు జరిగింది. హోటల్‌ను ఎక్కువశాతం కలపతోనే నిర్మించారు. మొత్తం 238 మంది అతిథులు హోటల్‌లో ఉన్నట్లు తెలిపారు. రెండువారాలపాటు స్కూళ్లకు సెలవులు రావడంతో గెస్ట్‌లు



ఎక్కువమంది వచ్చినట్లు తేలింది. ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇప్పటికీ నిర్ధారణ కాలేదు. మంటలను అదుపుచేయడం ఒకదశలో అగ్నిమాపక సిబ్బందికి కూడా కష్టతరంగా మారింది. అయితే తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇప్పటికీ ఆ కార్యక్రమం కొనసాగుతూనే ఉందని మంత్రి వెల్లడించారు.



### ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి

# వైదొలగిన యుఎస్

## మా పూర్తి మద్దతు ఉంటుంది: చైనా కీలక ప్రకటన

**బీజింగ్, జనవరి 21:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) నుంచి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించిన నేపథ్యంలో చైనా కీలక ప్రకటన చేసింది. యుఎస్‌ఎ వైదొలగినా డబ్ల్యుహెచ్‌ఒకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత అనూహ్య నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగడం కూడా ఉంది. కొవిడ్ వ్యాప్తి సమయంలో ఈ సంస్థ బాధ్యతారహిత్యంగా వ్యవహరించినందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో చైనా స్పందించింది.

డబ్ల్యుహెచ్‌ఒకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించింది. ‘ప్రపంచ ఆరోగ్య సంస్థను మరింత బలోపేతం చేయాలి తప్ప బలహీన పరచకూడదు’ అని చైనా విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి జియాకున్ పేర్కొన్నారు. డబ్ల్యుహెచ్‌ఒ కార్యకలాపాలకు చైనా సహకారం ఉంటుందన్నారు. ఆరోగ్యకర ప్రపంచం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

# ఇటు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం.. అటు పుతిన్-జిన్‌పింగ్ వీడియో కాల్

## రష్యా విషయంలో స్వరం మార్చిన ట్రంప్

**మాస్కో, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన సమయంలో అంతర్జాతీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా ప్రత్యర్థి దేశాలైన చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్–పుతిన్ ఆ సమయంలో వీడియో కాల్ మాట్లాడుకున్నారు. జిన్‌పింగ్‌ను ‘డియర్ ఫ్రెండ్’ అంటూ పిలిచిన పుతిన్ రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత వృద్ధి చేసుకునే దిశగా చైనా అధ్యక్షుడితో చర్చలు జరిపారు. దీనికి సంబంధించిన వీడియోను రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ విడుదల చేసింది. చైనాను అమెరికా పెద్ద పోటీదారుగా భావిస్తుండగా రష్యాను ముప్పుగా పరిగణిస్తోంది. ప్రపంచంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ రెండు నిరంకుశ దేశాల నుంచి సవాలు ఎదుర్కొంటున్నాయని గతంలో మాజీ అధ్యక్షుడు జో బైడెన్ విమర్శలు చేశారు. ఇప్పుడు అగ్రదేశానికి కొత్త అధ్యక్షుడు వచ్చిన వేళ జిన్‌పింగ్, పుతిన్ వీడియో కాల్ మాట్లా



డటం ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికా 47వ అధ్యక్షుడిగా సోమవారం ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత రష్యా విషయంలో ట్రంప్ చేసిన అసాధారణ వ్యాఖ్యలు రిపోర్టర్లను ఆశ్చర్యపర్చాయి. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పుతిన్‌ను తీవ్రస్థాయిలో విమర్శించారు. ‘ఆయన ఒప్పందం చేసుకోవాలి. సంధి కుదుర్చుకోకుండా రష్యాను నాశనం చేస్తున్నాడని అనుకొంటున్నాను. రష్యా పెద్ద చిక్కుల్లో పడనుంది’ అని విలేకర్లతో వ్యాఖ్యానించారు. గతంలో పుతిన్‌ను బాగా అభిమానించిన ట్రంప్‌లో మార్పు రావడం గమనార్హం.

### ఆర్జీకర్ వైద్యురాలి హత్యాచార కేసులో కీలక పరిణామం..

# మృతదేహంపై మహిళ డిఎన్ఎ ఆనవాళ్లు



**కోల్‌కతా, జనవరి 21:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్‌రాయ్‌కి న్యాయస్థానం జీవితఖైదు విధించిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా సెంట్రల్ ఫోరెన్సిక్ లాబోరేటరీ కోర్టుకు సమర్పించిన రిపోర్టులోని విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మృతురాలి శరీరంపై ఓ మహిళ డిఎన్ఎ లభించినట్లు అందులో పేర్కొంది. జూనియర్ వైద్యురాలి అత్యాచార ఘనటలో దోషిగా తేలిన సంజయ్‌రాయ్ డిఎన్ఎ 100 శాతం మృతురాలి శరీరంపై కనుగొన్నారు. అదేవిధంగా అతికొద్ది స్థాయిలో ఓ మహిళ డిఎన్ఎ సైతం బయటపడింది. అయితే అది పొరపాటున ఈ డిఎన్ఎతో కలిసిందా లేక సదరు మహిళ కూడా నేరంలో భాగమైందా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. విచారణలో భాగంగా జూనియర్ వైద్యురాలి శవపరీక్ష వీడియోను పరిశీలించిన న్యాయమూర్తి పోస్టుమార్టం కోసం ఉపయోగించిన వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో స్టెరిలైజ్ చేయలేదని ఈ వీడియోను చూస్తే అర్థమవుతోంది. తగిన సదుపాయాలు లేని కారణంగా వైద్య సిబ్బంది తగిన ప్రోటోకాల్ పాటించలేదని తెలుస్తోంది. కానీ తప్పనిసరి పరిస్థితిలో వారు ఈ విధుల్ని నిర్వర్తించడం మినహా మరో మార్గం లేదు అని వ్యాఖ్యానించారు. ఈ నేరంలో మరికొందరి ప్రమేయం ఉందని జూనియర్ వైద్యురాలి తండ్రి గతంలో ఆరోపణలు చేశారు. తమ కూతురి గొంతుపై గాయాలున్నా స్వాబ్ సేకరించలేదని కేసు చేధించడానికి సిబిఐ ఎక్కువగా ప్రయత్నించడంలేదన్నారు. ఈ ఘటనలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లుగా డిఎన్ఎరిపోర్టులో వెల్లడైందని అధికారులుతనకు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

# ఆసుపత్రినుంచి సైఫ్ డిశ్చార్జి

## మరో వారం రోజులపాటు విశ్రాంతి

**ముంబయి, జనవరి 21:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్ ముంబయి లీలావతి ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. ఆరురోజులపాటు ఆయన ఆసుపత్రిలో చికిత్సపొందినతర్వాత సమగ్ర పరీక్షలు జరిపిన వైద్యులు ఆయన్ను డిశ్చార్జి చేయవచ్చని సిఫారసులు చేసారు. భారత్‌లో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశీయుడు సైఫ్ ఆలీఖాన్ ఇంట్లోప్రవేశించి అలజడి సృష్టించిన నేపథ్యంలో ఖాన్‌కు నిందితుడికి జరిగిన పెనుగులాటలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలోనే నిందితుడు తన కత్తితో సైఫ్‌పై దాడిచేయడంతో 2.5 అంగుళాల కత్తిముక్క ఆయన వెన్నుభాగంలో నిలిచిపోయింది. దీనితో వెంటనే ఆయన్ను ముంబయి లీలావతికి తరలించి శస్త్రచికిత్సలుచేసి కత్తిముక్కను తొలగించారు. ఐసియులో కొన్నిరోజులు తర్వాత ప్రత్యేక వార్డులో మరికొన్నిరోజులు చికిత్సలు పొందిన తర్వాత సైఫ్‌ను మంగళవారం డిశ్చార్జిచేసారు. అయితే మరో వారం రోజులపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు



సూచించారు. అలాగే సందర్శకులు ఎవ్వరినీ కూడా అనుమతించవద్దని పదేపదే విశ్రాంతికి భంగం కలిగించుకోవద్దని కూడా సూచించారు. సైఫ్ డిశ్చార్జి సందర్భంగా లీలావతి ఆసుపత్రి, సైఫ్ నివాసం వద్ద భారీ బందోబస్తును ఏర్పాటుచేసారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ అనే బంగ్లాదేశీయుడిని అరెస్టుచేసారు. భారత్‌లోకి రాగానే ఆతని పేరును బిజోయ్‌దాస్‌గా మార్చుకున్నాడు. బెంగాల్‌లో మరొకరి ఆధార్‌సాయంతో సిమ్‌కార్డుకొనుగోలుచేసి వినియోగించినట్లు తెలుస్తోంది. నిందితుడిని సైఫ్ నివాసం బాంద్రా నివాసానికి తీసుకుని వచ్చి సీన్‌రిక్రియేట్‌చేసారు.



### నక్సల్స్‌లేని భారత్ దిశగా

# ఓ కీలక అడుగు

## కేంద్ర మంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, జనవరి 21:** చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. దీనిపై తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉంది. సిఆర్‌పిఎఫ్, ఒడిశా, చత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా స్పందించారు. చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు జిల్లాలైనా గరియాబంద్, నౌపాడలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరుగుతోంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.

# పంచాయతీ పోరుకు తుది ఓటర్ల జాబితా!



**శ్రీనగర్, జనవరి 21:** జమ్ముకాశ్మీర్ ఎన్నికల కమిషన్ పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలను సవరించి తుదిజాబితాను ప్రకటించడంతో మొత్తం 70 లక్షల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు తేలింది. వీరంతా కూడా కేంద్రపాలితప్రాంత పంచాయతీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈనెల ఒకటవ తేదీనే తుదివిడత జాబితాను ప్రకటించేందుకువీలుగా సవరణలను ఆమోదించింది. రివిజన్‌ను గత ఏడాది నవంబరు 11వ తేదీ నుంచే ప్రారంభించారు. మొత్తం 3,41,072 మంది కొతనత ఓటర్లు వచ్చారు. వీటిలో 1,10,768మంది ఓటర్లను తొలగించారు. కొందరు మరణించడం లేదా వేరొకచోటికి బదలీకావడం వంటివి జరిగాయి. వీటితోపాటు 10,726మంది ఓటర్లు సవరణలుచేసుకోగా 31,180 మంది ఓటర్లు ఇతర పంచాయతీ హల్కాస్, వార్డులకు తరలిపోయినట్లు గుర్తించారు. తుదివిడతగా జాబితా మొత్తం 7000670 మంది ఉన్నట్లు తేలింది. వీరిలో 35,66,475మంది పురుషులు, 34,34,048 మంది మహిళలు ఉంటే 147 మందిట్రాన్స్ జెండర్లు కూడా ఉన్నారు. జనవరి ఒకటవ తేదీనాటికి 18 ఏళ్లునిండినవారికి తుది విడత ఓటర్లజాబితాలో చేర్చారు. 2023 అక్టోబరు నవంబరునెలల్లో జరగాల్సిన ఎన్నికలు వాయిదాపడుతూ వచ్చాయి. ఒబిసి రిజర్వేషన్లపరంగా తలెత్తిన వివాదంతో వాయిదాపడ్డాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు కూడా అదేవిధంగా ఉన్నాయి. 2023 అక్టోబరునవంబరునెలల్లోనే మున్సిపాలిటీల కాలపరిమితి ముగిసింది. పంచాయతీలు ఐదేళ్ల కాలపరిమితి 2024 జనవరితో ముగిసింది. ఇక బిడిసిలు కూడా ఐదేళ్ల కాలపరిమితి ముగియడంతో వాటికి సైతం ఎన్నికలు జరగలేదు. జస్టిస్ జనక్‌రాజ్ కోత్వాల్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీలో రిటైర్డ్ ఐఎఎస్ రాజ్‌కుమార్ భగత్, ఎస్‌కౌస్తె మాజీ ప్రొఫెసర్ మొహిందర్‌సింగ్ భద్వాల్‌లు పనిచేస్తున్నారు. ఈ కమిషన్ నివేదిక ఆధారంగానే ఇపుడు ఎన్నికల రిజర్వేషన్లు కూడా పూర్తిచేస్తామని ఎన్నికల అధికారులు చెపుతున్నారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే సిఎం లక్ష్యాన్ని చేరుకుంటాం

## - ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్



**సచివాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** అత్తలూరు ఆర్గానిక్ ఫార్మింగ్ ఎఫ్‌పిఒ సంస్థకు సంబంధించిన కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని,రాష్ట్రంలో ఆర్గానిక్ ఫార్మింగ్ ప్రోత్సహించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నివేదిక సమర్పించనున్నట్లు 20సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.ఆయన నేతృత్వంలో ఆర్గానిక్ ఫారి ్మంగ్ సర్టిఫికేషన్ ఆథార్టి చైర ్మన్ శేవల దత్తు,అత ్తలూరి ఆర్గానిక్ ఫార్మింగ్ ఎప్‌పిఒ వ్యవస్థాపకులు నూతలపాటి సురేంద్ర,ఆరా ్గనిక్ ఫార్మింగ్ నిపుణులు శరత్‌కుమార్‌రెడ్డి పెద్దకూరపాడు నియోజకవర్గం అత్తలూరులోని అత్తలూరు ఆర్గానిక్ ఫారి ్మంగ్ ఎఫ్‌పిఒ సంస్థ సంబంధించిన కార్యకలాపాలను క్షేత్రసా ్థయిలో పరిశీలించడం జరిగిందని సచివాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి చుట్టు 75లక్షల మొక్కలు పెంపకం కోసం రైతుల భాగస్వామ్యం చేసేందుకే కార్యచరణ చేయనున్నామని,అత్తలూరు ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఆర్గానిక్ ఫార్మింగ్ పై రైతులను ప్రోత్సహించే విధంగా కార్యాచరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఉన్నత విద్యావంతులు పీఎం సూర్యాఘర్ పై ప్రజల్లో అవగాహన కలి ్పస్తున్నారని పిఎం సూర్యఘర్ ద్వారా విద్యుత్ చార్జీలు గతంలోరూ.1500-2000 ఉంటే ఇప్పుడు సూర్యాఘర్ వినియోగం ద్వారా రూ.300-400చార్జీలు పరిమిత ం అయ్యాయని అక్కడి యువత తెలిపారని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలో త్వరలోనే అక్కడి ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వ్యవసాయా ధికారులు సమక్షంలో పైలెట్ ప్రాజెక్టుగా ఆరా ్గనిక్ ఫారి ్మంగ్‌కి సంబంధించినటువంటి కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు.రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రీయ పంటలు పండించేందుకు ప్రోత్సాహం దిశగా రైతులకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ ఆథార్టి చైర ్మన్ శేవల దత్తు తెలిపారు.అత్తలూరు లో సేంద్రీయ పంటలు పండించి వాటి ద్వారా పచ్చళ్ళు,కారం నూనె మొదలగు వాటిని అక్కడి రైతుల ఉత ్పత్తి చేస్తున్నారని 200పైచిలుకు ఆవులతోగోశాల్లో పాల ఉత్పత్తి చేస్తున్నారని బాగా డిమాండ్ ఉండడంతోఅక్కడ సగటు మూడు లీటర్ల అవసరం ఉంటే 1లీటర్‌మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని తద్వారా నాణ్యమైన ఉత్పత్తులకు ఉన్న డిమాండ్ అందరూ గమనించాలన్నారు.రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే సిఎం ఆలోచనను నిజం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రతి పంటను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లిస్తామని 100శాతం ఆర్గానిక్ ధృవీకరణ పంటల ఉత్పత్తి దిశగా సేంద్రీయ ఉత్పత్తులపై సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు తద్వారా ప్రకృతి వ్యవసాయం ద్వారా గ్లోబల్ వార్మింగ్ అరికట్టవచ్చని తెలిపారు.



# గందరగోళంలో సామాన్యభక్తులు!

## - ఆఫ్‌లైన్‌లో ఎస్ఎస్‌డి టోకెన్లు నిలుపుదలతో అయోమయం

## - ఇప్పటికే సాధారణ సర్వదర్శనంలో భారీగా భక్తులు

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం, వడ్డీకాసులవేంకటేశ్వర స్వామి దర్శనంకోసం దేశంనలుమూలల నుండి వస్తున్న సామాన్యభక్తులకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే ఉచిత సర్వదర్శన టోకెన్లు టిటిడి నిలుపుదలచేసింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఉన్నఫళంగా మంగళవారం ఉదయం ఈ టోకెన్లు జారీచేయాల్సి ఉన్నా అన్ని కౌంటర్లలో తాత్కాలికంగా నిలుపుదలచేశారు. దీంతో దర్శనం టోకెన్లకోసం తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులు బారులుతీరి నిలబడ్డారు. అయితే టోకెన్లు ఎందుకు రద్దుచేశారు, జారీ చేయక పోవడానికి కారణాలను మాత్రం టిటిడి అధికారులు వెల్లడించలేదు.పైగా సామాన్యభక్తులు తక్కువ సంఖ్యలోనే దర్శన టోకెన్లకోసం నిరీక్షించడం కనిపించింది. ఈనెల 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలకు సంబంధించి రోజువారీగా 43వేలవరకు ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లను టిటిడి జారీచేయడం, అందుకున్న భక్తులు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్న విషయం విదితమే. కాగా సోమవారం వేకువజామున నుండి సాధారణ సర్వదర్శనంలో భక్తులను తిరుమలలోని వైకుంఠమ్-2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించడంతో పూర్తిగా 32కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఉన్న భక్తులకు వరుసక్రమంలో కంపార్టుమెంట్ల నుండి భక్తులను దర్శనానికి వదిలిపెట్టారు. ఇలా సోమవారం అర్ధరాత్రి వరకు 83,806మంది భక్తులకు మహాలఘులోనే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించారు. ఎటువంటి టోకెన్లు లేకుండా, విఐపి బ్రేక్ సిఫార్సు దర్శనాలు రద్దుచేయడంతో సామాన్యభక్తులకే ప్రాధాన్యతనివ్వడంతో 83వేలమందికి దర్శనం చేయించే వెసలుబాటు కలిగింది. దీన్ని ప్రాతిపదికంగా తీసుకున్న టిటిడి తిరుమలలో భక్తుల రద్దీని మరింతగా క్రమబద్ధీకరించేలా మంగళవారం తాత్కాలికంగా ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయమై సంబంధిత ఐటి విభాగం అధికారులను, ఆలయ వర్గాలను కలసి అడిగినా సమాధానం మాత్రం రాలేదు. అధికారుల ఆదేశాలతో టోకెన్లుజారీని నిలుపుదలచేశామని మాత్రం చెప్పారు. ఇదిలా ఉండగా పదిరోజుల వైకుంఠద్వారదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకి తొలిరోజు తిరుపతిలో తొక్కిసలాట జరగడం, ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్షతగాత్రులైన భక్తుల నుండి తీసుకున్న అభిప్రాయంతో సాధారణ సర్వదర్శనంలో నేరుగా వైకుంఠమ్ 2లోకి అనుమతించి రద్దీ లేకుంటే నాలుగుగంటల్లో దేవుని దర్శనమ్ చేయించనున్నారనేది ప్రధానమైన సమాచారం.

రద్దీపెరిగితే కంపార్టుమెంట్లలోనికి అనుమతించి తిరిగి యాక్సిస్ కార్డులు ప్రవేశపెట్టి ఆ సమయానికి భక్తులు చేరుకుంటే క్యూలైన్లలోనుండి ఆలయంలోనికి అనుమతించేలా కూడా యోచనచేస్తున్నారు.

మొత్తంమీద తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సాధారణరోజుల్లో 20వేల టోకెన్లు, వారాంతం శని,ఆదివారాల్లో 25వేల టోకెన్లు జారీచేసే విధానంలో కొంతమార్పు తీసుకురానున్నారనేది తెలుస్తోంది.

# తిరుపతి బిజెపి అధ్యక్షుడుగా న్యాయవాది శ్రీనివాస్



**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లా బిజెపి నూతన అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది, ఆ పార్టీ అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం ఉదయం తిరుపతిలో జరిగిన బిజెపి తిరుపతి జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కలసి సామంచి నాయకత్వాన్ని బలపరిచారు. పైగా పార్టీకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడమేగాక పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా ఆయన తనవంతుగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయనకు తిరుపతి జిల్లాలో సామాజిక వర్గం పూర్తిమద్దతుగా వుంది. బిజెపిలోని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు అండగా నిలబడుతున్నారు. తనపై ఉంచిన బాధ్యతను ,నమ్మకాన్ని పూర్తిస్థాయిలో కాపాడుతానని, ప్రజలతో కలసి పనిచేయడమే తనముందున్న కర్తవ్యమని సామంచి శ్రీనివాస్ అన్నారు. ఇదివరకు తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా కొనసాగిన శ్రీకాళహస్తిప్రాంతవాసి చంద్రప్ప పార్టీలో నామమాత్రంగానే మిగిలిపోయారనే నైరాశ్యం ఉంది.

# మధుమూర్తిని మాయచేసేందుకు దందాకు తెరలేపిన బిఎడ్ కళాశాలల యాజమాన్యాలు

## - కూటమి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకోవాలి

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆయన నిజాయితీ, నిబద్ధత, పట్టుదలగా పని చేసే అధికారి. నీతి నిజాయితీలకు నిలువుటద్దంలాగా ఆయన గురించి తెలిసిన వాళ్ళు ఘనంగా చెప్పుకుంటూ ఉంటారు. రాజకీయ నాయకుల మౌఖిక ఆదేశాల కంటే ప్రభుత్వ నిబంధనలు ఆయనకు మార్గదర్శకం. తనకు ఏ బాధ్యత అప్పగించినా ఆ పనిలో నిమగ్నమై నిబంధనల ప్రకారం నడుచుకుంటూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వం సూచించిన విధంగా పనులు వేగవంతంగా జరిగేందుకు కృషి చేయడమే ఆయనకు తెలిసిన విద్య. గడిచిన పదేళ్ల కాలంలో అప్పట్లో పని చేసిన ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం పెత్తం దారులు పనితీరు కారణంగా ప్రభుత్వ ప్రతిష్ఠతకు మచ్చ తెచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలిని గాడిలో పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తదితరులు ఏరికోరి తెచ్చుకున్న ఉన్నత విద్యావంతులు నీతివంతమైన పాలనను అందించడంతో పాటు నిర్దేశించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేయడంలో ఘనపాటిగా పేరు గాంచిన ప్రస్తుత మధుమూర్తిని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా నియమించడం జరిగింది. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి అయినప్పటికి ఆయన విధి నిర్వహణలో భాగంగా ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వరి నందు ఐఐటీ నందు ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మూడేళ్ల పాటు ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా పని చేసేందుకు డిప్యూటేషన్‌పై రావడం జరిగింది. ఇంత వరకు భాగానే ఉంది. ఎలాంటి అధికారి ఉన్నత విద్యామండలికి చైర్మన్‌గా వచ్చిన సదరు అధికారిణి మనసు చేతను, మాయ చేతను అవేమి పనిచేయకపోతే పనిచేతనో లోబపర్చుకుని తాము చేయాలనుకున్న పనులన్ని ఉన్నత విద్యామండలి కేంద్రంగా ఎడ్యుకేషన్ మాఫియాను నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు రాడ్ తేలి ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 2014- 2019 సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికి అప్పటి రాష్ట్ర విద్యాశాఖలో పలువురు పెద్దలు ఏపీ ఉన్నత విద్యా మండలి అధికారులను మాయచేసిన బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరించి బీఎడ్ అడ్మిషన్ల నిబంధనలకు నీళ్లు వదిలి తమకు నచ్చినట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహారించారు. ఆ తరువాత 2019-2024 కాలంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యామండలిని బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు శాసించాయి. అక్కడ పని చేస్తున్న అధికారులను గుప్పిట్లో పెట్టుకుని ఎన్ని రకాల దందాలు చేయాలో అన్ని విధాలుగా చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మారిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలికి చెందిన కొన్ని ఫైళ్ళను కృష్ణానది కరకట్ట వద్ద తగలబెట్టారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అందులో సగానికి పైగా బీఎడ్ కళాశాలలకు చెందిన ఫైల్స్ ఉన్నాయన్నది అప్పట్లో పలు ఆరోపణలు వచ్చాయి.

# మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతికి భారీ ఏర్పాట్లు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

**అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో** .తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిటాల రవి మరణించి 20 ఏళ్లు గడిచిన నేపథ్యంలో, ఈ సారి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి. మరోవైపు వేలాది మందికి జరిగే అన్నదానం సంబంధించి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# నివేదిక సిద్ధమైతే ఇంకొందరిపై చర్యలు

## - 8న బందోబస్తు - పోలీసులపై వేటు తప్పేలాలేదు!

**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు ముగియడంతో...ఉచిత దర్శనాలకోసం సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసిన ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలో చోటుచేసుకున్న పరిణామాలపై నివేదికలు సిద్ధమవుతోంది. ముందస్తు ప్రణాళిక లేకుండా ఉన్నఫళంగా భక్తులను క్యూలైన్లలో అనుమతించే విషయంలో ఆయా చోట్ల విధుల్లో ఉన్న కొందరు పోలీసు, టిటిడి అధికారులు నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందనేది ప్రాథమిక విచారణలోనే తేల్చారు. దీనిపై 9వతేదీ తిరుపతికి చేరుకున్న సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, వైసిపి అధినేత వైఎస్‌జగన్ కూడా తీవ్రస్థాయిలో విచారం వ్యక్తం చేసిన విషయం విదితమే.వేలసంఖ్యలో భక్తులు పలు చోట్ల టోకెన్ జారీచేసే కేంద్రాల వద్ద గుమికూడటం, ఒకటిరెండుచోట్ల కౌంటర్లకు దూరంగా ఖాళీస్థలలాల్లో భక్తులను ఉంచడం జరిగింది. వీరందరినీ నియంత్రించి వరుసక్రమంలో పంపే విషయంలో పోలీసులు, టిటిడి సిబ్బంది అజాగ్రత్తగా వ్యవహరించడమే ప్రధాన కారణంగా తేల్చారు. దర్శన టోకెన్లు కొసం వచ్చి ఒకేసారి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పవడం సంచలనం కలిగించింది. 50మందివరకు క్షతగాత్రులవడం జరిగింది. బాధితులందరికీ టిటిడి నగదు పరిహారం చెల్లించినా ,పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ముగియడంతో టిటిడి చరిత్రలో ఇదివరకు జరగని అనూహ్య విషాదఘటనలతో దేశం మొత్తం కలతచెందింది. దేశం నలుమూలల నుండి విచ్చేసిన వేలాదిమంది భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో టిటిడి యంత్రాంగం, జిల్లా అధికారగణం విఫలమైందనేది భక్తుల్లో వినిపించిన నిరసనలు. ఈ కారణంగానే సొమ్మసిల్లి భక్తులు క్రిందపడిపోతే తొక్కిసలాట జరిగిందనేది కూడా భక్తుల్లోనే వినిపించిన వాదనలు. ఈ నేపథ్యంలో ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు పాఠశాల ప్రాంగణం, శ్రీనివాసం,విష్ణునివాసం ప్రాంగణాల్లో జరిగిన తప్పిదాలతో భారీ చెడ్డపేరును టిటిడి మూటగట్టుకునే పరిస్థితి వచ్చింది. ఈ ఘటనపై ఉన్నఫళంగా ఒక్కరోజులోనే టిటిడి జేఈఓ గౌతమి. సివిఎస్ఓ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడును ఆయా స్థానాల నుండి తప్పించారు. తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డిలపై సస్పెన్షన్ వేటువేశారు. ఇంకా తాజాగా తిరుపతి టౌన్ డిఎస్పీ జె.వెంకటనారాయణ పనితీరు,ఒకింత పర్యవేక్షణ కూడా సరిగా లేకపోవడం ఒకింత కారణమని భావించినట్లు చెప్పారు.

# సహజ వనరుల వినియోగంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి:మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్ రంగంలో కొత్త లక్ష్యాలతో ముందుకు సాగినపుడు మాత్రమే మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.భువనేశ్వర్‌లో నిర్వహించిన నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ సమావేశంలోసస్టైనబుల్ మైనింగ్ ఫర్ వికసిత్ భారత్ మూడో సదస్సులో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో మైనింగ్ రంగంలో ఉన్న అపార అవకాశాలు, క్రిటికల్ మైనింగ్ ఆవశ్యకతను మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. దేశస్థాయిలో మైనింగ్ శాఖల సదస్సుల ద్వారా రాష్ట్రాలు తమ సూచనలను,, పాలసీలను, అవసరాలను, ఆకాంక్షలను పరస్పరం పంచుకోవడానిక అవకాశం కలుగుతుంది. ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు, యువతలో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకునే అవకాశం లభిస్తోంది.



నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ సమావేశంలో ప్రసంగిస్తున్న కొల్లు రవీంద్ర

డీఎంఎఫ్ ద్వారా రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల పెంపు సహా సమగ్రాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. భారతదేశం గత 75 సంవత్సరాల్లో స్టీల్, సిమెంట్, అల్యూమినియం వంటి అనేక ఉత్పత్తుల్లో మెరుగైన స్థానాన్ని సంపాదించుకుంది. ఇనుప ఖనిజం, బాక్సైట్, లైమ్ స్టోన్ లాంటి లాంటి కీలక మినరల్స్ ఎగుమతిలో తమదైన ముద్ర వేసుకున్నాం.

# అంబేడ్కర్ స్మృతివనం పనులను త్వరలోనే పూర్తి చేస్తాం


## - మంత్రిడాక్టర్ బాల వీరాంజనేయ స్వామి

**విజయవాడ.జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోని అంబేడ్కర్ స్మృతివనం నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం మంత్రి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని అంబేడ్కర్ స్మృతి వనం ను సందర్శించి, మిగిలిపోయిన నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... నవ్యాంధ్ర రాజధానిలో దేశంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గత టిడిపి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందుకనుగుణంగా అమరావతిలో స్థలం కేటాయించి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు.

# దుర్గమ్మకు హుండీలో రూ.3కోట్ల కానుకలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 21, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెకి ్కంచగా రు.3,22,45,920ల నగదు, బంగారం 618 గ్రాములు, వెండి 6కెజిల 28 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్లు 773 , ఆస్ట్రేలియా డాలర్లు 125 డాలర్లు, సౌదీ రియాల్స్ 30, యూరోలు 5, యుఎఇ దిర్హామ్స్ 35, కెనడా డాలర్లు 205, సింగపూరు డాలర్లు 14, మలేషియా రింగేట్లు 93, థాయిలండ్ 120 భాట్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, స్కాట్లాండ్ 10 పౌండ్లు, న్యూజిలాండ్ 10 డాలర్లు, హాంకాంగ్ 10 డాలర్లు, ఖతర్ 50 రియల్‌లు, ఒమన్‌లు 400 బైసా, కువైట్ 0.5దినార్‌లు లెక్కించినట్లు ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు . ఇఒ, డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ లెకి ్కంపుల్లో అమ్మవారి సేవాదారులు, ఏఇఒలు, ఎండోమెంట్ అధికారులు, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్ పాల్గొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ హుండీల ద్వారా డిసెంబర్ 31 నుండి జనవరి 20 వరకు రు.1,13,084లు లభించాయని ఇఒ తెలిపారు. దుర్గమ్మను మంగళవారం సిఎం కార్యదర్శి ఏవి రాజమౌళి దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రంలను ఇఒ కె రామచంద్రమోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు .



ముఖ్యమంత్రి కార్యదర్శి ఎవి రాజమౌళికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# శివరాత్రి సాంస్కృతిక కళావేదిక రూపకల్పన

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబులు యుద్ద ప్రాతిపదికపై చక చకా సాగుతున్నాయి.ఈ నేపథ్యంలో రాజగోపురం పక్కనే ఏర్పాటు చేయనున్న ధూర్జటి కళాప్రాంగణం వేదిక రూపకల్పనకు సిద్దం చేస్తున్నారు. గత ఏడాది ఇక్కడ వేదిక స్క్రీన్‌ను రూ.7లక్షలతో రూపకల్పన చేసారు.ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా రూపొందించుటకు పనులు అప్పగించారు. పానగల్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రతాప్ అనే యువకుడు కళావేదికను రూపకల్పన చేసారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలక కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు.గతంలో సన్నిధివీధిలోని ప్రస్తుత కార్‌పార్కింగ్ వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసే వారు.కానీ భక్తులకు అందుబాటులో స్థానికులు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేందుకు వీలుగా కళావేదిక వెనుక సీన్‌ను రూపొందించారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియాపై అవగాహన కోసం విజయవాడలో తమన్ మ్యూజికల్ నైట్




తమన్ మ్యూజికల్‌నైట్ పోస్టరును ఆవిష్కరిస్తున్న నారా భువనేశ్వరి

**విజయవాడ.జనవరి21, ప్రభాత వార్తప్రతినిధి:** తలసేమియా వ్యాధిపై అవగాహన కలిగించేందుకు ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మైదానంలో తమన్ మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేస్తున్నటు ఎన్టీఆర్ ట్రస్టు అధినేత నారా భువనేశ్వరి తెలిపారు. ఇందుకు సంబంధించిన ఒక సమావేశ ప్రాంగణంలో మీడియాతో తలసేమియాపై అవగాహనకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజికల్ నైట్‌కు టిక్కెట్లు ద్వారా ప్రజామద్దతును కోరుతున్నామన్నారు. షో ద్వారా వచ్చే నిధులన్ని తలసేమియా వ్యాధి గ్రస్తులకు వినియోగిస్తామన్నారు.తమన్ మ్యూజికల్ నైట్ టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉన్నాయని భువనేశ్వరి తెలిపారు.అంతేకాకు హైదారాబాద్‌లో తలసేమియా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు భువనేశ్వరి తెలిపారు. త్వరలో ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేస్తామనిభువనేశ్వరి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరవుతారనిభువనేశ్వరి తెలిపారు.మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి పవన్ కల్యాణ్‌ను ఆహ్వానిస్తామన్నారు.ఇక విజయవాడలో తమన్ మ్యూజికల్ నైట్‌కు సంబంధించిన భారీ పోస్టర్ నారా భువనేశ్వరి ఆవిష్కరించారు.


# రైల్వే నిఘా విభాగం అధికారుల విస్తృత తనిఖీలు



**గుంతకల్లు రైల్వే,జనవరి 21,ప్రభాతవార్త** రాష్ట్ర నిఘా విభాగం,జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నిఘా విభాగం అధికారులు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు జంక్షన్ కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర నిఘా అధికారుల,అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక రైల్వే జంక్షన్,స్టేషన్‌లలో ముమ్మరంగా రైల్వే సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు. గుంతకల్లు రైల్వేస్టేషన్/జంక్షన్‌లో అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు,ఉగ్రవాదుల దాడులు,ఆస్తులకు సంబంధించిన నేరాలు,రైళ్లలో చోరీలు,అక్రమ మాదక ద్రవ్యాల సరఫరా,పండుగ వేళలో అధిక రద్దీ సమయంలో విదేశీయుల రాకపోకలపై కదలికలు,మహిళల అక్రమ రవాణా,రైల్వే యూనియన్,రాజకీయ పార్టీల ధర్నాలు,రాస్తారోకోలు జరిగిన పక్షంలో రైల్వే స్టేషన్‌లో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండ ఉండేందుకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి,ఎలాంటి సౌకర్యాలు అవసరం వంటి కీలకమైన వివరాలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ తనిఖీల్లో అనంతపురం జిల్లా ఇంటెలిజెన్స్ డిఎస్‌పి రాంబాబు,గుంతకల్లు ఆర్‌డిఓఎం బివియస్ బి శ్రీనివాస్,మున్సిపల్ కమీషనర్ సిఎంఎ నయీమ్, ఎఆర్ డిఎస్‌పి నీలకంఠేశ్వర్‌రెడ్డి, స్థానిక డిఎస్‌పి శ్రీనివాస్, తహశీల్దార్ రమాదేవి,రైల్వే ఎఎస్‌సి అనిల్ కుమార్ సింగ్,సిఐలు మనోహర్,మస్తాన్, అజయ్‌కుమార్,వసంతకుమార్,వసంతరావు,వెంకట కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు నందగోపాల్,సత్యనారాయణ,స్టేషన్ మేనేజర్ మురారి,లాల్ మీనా,హరిక్రిష్ణ, సంబంధిత విభాగాలకు చెందిన సిబ్బంది నిఘా విభాగం అధికారులు రైల్వే ట్రాక్,రైల్వే స్టేషన్,ప్లాట్ ఫారాలు విస్తృతంగా తిరిగి తనిఖీలు నిర్వహించారు. అనంతరం అవసరమైన సదుపాయాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్చించి తగు సూచనలు చేశారు. ఇందుకు సంబంధించి సమగ్రమైన నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు.

# సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి

## - మిట్టల్ గ్రూప్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌ను కోరిన మంత్రిలోకేష్



**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ మిత్తల్ గ్రూప్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ ను కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీ సర్కార్ ప్రతిపాదనలపై లక్ష్మీమిత్తల్ సానుకూలంగా స్పందించినట్లు లోకేశ్ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేసే ఆర్సెలర్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటిగా నిలుస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు దావోస్ పర్యటనలో భాగంగా మిత్తల్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమిత్తల్,, సీఈఓ ఆదిత్య మిట్టల్ లో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశమైంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలపై లక్ష్మీమిత్తల్ తో మంత్రి నారా లోకేశ్ చర్చించారు. భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. ఏపీలో సోలార్ సెల్ తయారు ప్లాంట్ ఏర్పాటును పరిశీలించాలని కోరారు. పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతమని చెప్పారు. ఎంటీపీఏ సామర్థ్యం గల పోర్టు, వైజాగ్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ కొలువై ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని లోకేశ్ వారికి వివరించారు. బలమైన ప్రభుత్వం మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని చెప్పారు. భావనపాడుమూలపేట ప్రాంతం తయారీ, రవాణా, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అవకాశాలు కలిగి ఉందని పేర్కొన్నారు. హెచ్‌పీసీఎల్-మిత్తల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ హెచ్ఎంఈఎల్ హెచ్ పీసీఎల్‌మిత్తల్ గ్రీన్ ఎనర్జి లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.3,500 కోట్లతో 2 గిగా వాట్స్ సామర్థం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను భారత్ లో ఏర్పాటు చేయాలని భావిస్తుంది.

ఈ ప్లాంట్ ను ఏపీలో ఏర్పాటు చేయాలని లోకేశ్ లక్ష్మీమిత్తల్ ని కోరారు. తద్వారా 2,000ల మందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఆర్సెలర్ మిత్తల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్ట్‌ను ఏపీలో ఏర్పాటు చేస్తున్నామని లక్ష్మీమిత్తల్ గుర్తు చేశారు. అనకాపల్లి జిల్లా సమీపంలో 2 దశల్లో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రీన్‌కో హైడ్రో పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆర్సెలార్ మిత్తల్ భారతదేశంలోని గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం కలిగి ఉందని తెలిపారు.



వైసిపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన దేవన్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకులు,శ్రేయోభిలాషులు



వైశాలి చారిత్రక స్థూపాన్ని సందర్శించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు దంపతులు

8 లో..



రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లక్ష రూపాయలు టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఇల్లపు ప్రసాద్

8 లో



## విశాఖలో రూ.800 కోట్లకు పైగా

# క్రికెట్ బెట్టింగ్

బెట్టింగ్‌లలో పెద్ద తలకాయలు
ఉలిక్కిపడ్డ పోలీస్ యంత్రాంగం
ఒక హెడ్ కానిస్టేబుల్ పై వేటు..
మరో ఏడుగురు అరెస్ట్
కుంభమేళాకు పారిపోయిన బుకీలు

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** విశాఖలో క్రికెట్ బెట్టింగ్లు హద్దు మీరాయి. నగరంలో గడిచిన కొద్ది రోజులుగా 800 కోట్ల రూపాయలకు పైగా క్రికెట్ బెట్టింగ్ జరిగాయి అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొంతమంది పోలీసుల తెరవెనుక సహకారంతో విచ్చలవిడిగా ఈ బెట్టింగుల వ్యవహారం నడిచిపోతోంది. కొద్ది రోజుల కిందట క్రికెట్ బ్యాటింగ్లో ఓడిపోయిన ఒకరి నుంచి బుకీలు 48 లక్షల రూపాయలు డిమాండ్

8 లో





### విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్జి వివరణ

విశాఖలో జరుగుతున్న క్రికెట్ బెట్టింగ్ పై విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్జి మంగళవారం వివరణ ఇచ్చారు. క్రికెట్ బెట్టింగ్ ముఠాలోని ఏడుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసాం అని చెప్పారు. ఈ వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయి. వాళ్లను కచ్చితంగా పట్టుకుంటాం అని వెల్లడించారు. క్రికెట్ బెట్టింగ్ లో ఇన్వాల్వ్ అయిన ఓ హెడ్ కానిస్టేబుల్ ని సస్పెండ్ చేసి ఎంక్వయిరీ కి ఆదేశించాం అరెస్ట్ చేసిన ఏడుగురు కాకుండా ఇంకా కొంతమంది ఉన్నారు వాళ్ల గురించి ఎంక్వయిరీ చేస్తున్నాం అన్నారు. ఇప్పటికే క్రికెట్ బెట్టింగ్ సంబంధించిన ముఠా సభ్యులతో పాటు వాళ్లకి సంబంధాలు ఉన్నవాళ్లు బ్యాంక్ అకౌంట్స్ సీజ్ చేశాం. రానున్న ఐపీఎల్ సీజన్ లో క్రికెట్ బెట్టింగ్ ఆన్లైన్ ముఠాలను పట్టుకోవడానికి ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశాం.విశాఖ సిటీ ప్రజలే మా ఇన్ఫార్మర్స్ నా ఫోన్ నెంబరు అందరి దగ్గర ఉంది.ప్రజలు ఇచ్చిన సమాచారంతోనే క్రికెట్ బెట్టింగ్ ముఠాలో అరెస్ట్ చేయగలిగాం అని నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో భారీ

# ఎన్‌కౌంటర్

- 20 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో ఒడిశా రాష్ట్ర కార్యదర్శి ,మావో అగ్రనేత చలపతి
- చలపతిపై రూ.కోటి రివార్డ్:
- మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా
- కొనసాగుతున్న ఎదురుకాల్పులు






**పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:** చతిస్గడ్ అడవుల్లో కాల్పుల మోత మోగుతూనే ఉంది. ఛత్తీస్ గఢ్ ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో మంగళవారం జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఇప్పటి వరకు ఎదురు కాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసులు వెల్లడించారు.

తరువాయి 8లో..

## గజ గజ..

చలికి వణుకుతున్న మన్యం
సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రతలు.
అరకు వ్యాలీలో 4.3° డిగ్రీలు.



మిగత 8 లో..

## 29 నుంచి గీతంలో ఎక్సలెన్స్‌మీట్-2025



**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా, సాంస్కృతిక నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ ముదు రోజుల పాటు నిర్వహించే గీతం ఎక్సలెన్స్ మీట్ (జెమ్) 2025ను ఈ ఏడాది జనవరి 29,30,31 తేదీలలో నిర్వహిస్తున్నట్లు బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. మంగళవారం తేది: 21%-01-2025న జెమ్-2025 ఆహ్వానం కమిటితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో జెమ్ వివరాలను వెల్లడిరచారు. జెమ్ కన్వీనర్ డాక్టర్ బి.కృష్ణకుమారి వివరాలను తెలియ జేస్తూ గత 30 సవత్సరాలుగా "జెమ్"ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ వస్తున్నామని ఎందరో విద్యార్థుల ప్రతిభకు వేధికగా జెమ్ నిలిచిందన్నారు. ఈ ఏడాది "సామర్థ్య" పేరిట నిర్వహిస్తున్న జెమ్-25 యువజనోత్సవాన్ని "భవిష్య యువతను నాయకత్వ లక్షణాలతో బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా వివిధ

వివరాలు 8లో..



## వీఆర్వోల అసోసియేషన్ డైరీ , క్యాలెండర్, ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు...

మిగత 8 లో..

## బిజెపి నగర అధ్యక్షునిగా పరశురామరాజు



తరువాయి 8లో..

## పర్యాటక కేంద్రంగా కైలాసగిరి అభివృద్ధి

వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్
పర్యాటకుల నుంచి ఫిర్యాదులు రాకూడదు



**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** పర్యాటక ప్రాంతమైన కైలాసగిరిని మరింత అభివృద్ధి చెందేలా పలు కీలక ప్రాజెక్టులు తీసుకు వచ్చేందుకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ అన్నారు. మంగళవారం కైలాసగిరి కొండపై

వివరాలు 8లో..

## పండుగలా హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు

### భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, జనవరి 21, ప్రభాతవార్త :** భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హైస్కూల్లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ

వివరాలు 8లో..





## మంజూరైన పనులు వెంటనే పూర్తిచేయాలి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

4 లో..



## పరశురామరాజు ఎంపికపై కొత్తపల్లి గీత హర్షం

8 లో

## విశాఖ ఉక్కును కాపాడింది చంద్రబాబే!

### మంత్రి కొల్లు రవీంద్ర




**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర సహాయం చేసిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు ఉన్న పల్లా శ్రీనివాసరావు ఆమరణ నిరహార దీక్ష చేశారని అని చెప్పారు. గత వైసిపి

వివరాలు 8లో..

## టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి లోకేష్ భేటీ

దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరైన టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ భేటీ అయ్యారు. విశాఖలో టిసిఎస్ ఏర్పాటుపై వీరు చర్చలు జరిపారు.






## చోరీ సొత్తు రికవరీ మేళ

వివరాలు 8లో..



## కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన జీవీఎల్

మిగత 8 లో..

# గజగజ..

### చలికి వణుకుతున్న మన్యం సింగిల్ డిజిట్‌కి పడిపోయిన ఉష్ణోగ్రతలు. - అరకు వ్యాలీలో 4.3° డిగ్రీలు.

**చింతపల్లి జనవరి 21 ప్రభాతవార్త.**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయి సింగిల్ డిజిట్ కి చేరాయి. మన్యంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో సోమవారం అర్ధరాత్రి నుంచి చలిగాలని తీవ్రత ఎక్కువైంది. సోమవారం ఉదయం 10 గంటల వరకు పొగ మంచు దట్టంగా కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మంచు పోయిన తర్వాత కూడా చలి తీవ్రత తగ్గలేదు. అరకు వ్యాలీలు 4.3, జి మాడుగులలో 5.1, చింతపల్లి 5.5, పాడేరు 5.7, జీకే వీధి, పెదబయలు 6.3, 5.8, హుకుంపేట ,6.5, ముంచంగి పుట్టు 8.7, కొయ్యూరు 10.7, అనంతగిరి 11.5 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైనట్లు స్థానిక ప్రాంతీయ వ్యవసాయ స్థానం ఏడీఆర్, వాతావరణ విభాగ అధిపతి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మన్యంలోనిస్థానికలు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10 గంటల వరకు మంచు అధికంగా కొరవడంతో వాహన చోటుకులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి చలిగాలు వీస్తుండడంతో వృద్ధులు చిన్నారులు బయటకు రాకపోవడం కనిపించింది.

## వీఆర్వోల అసోసియేషన్ డైరీ, క్యాలెండర్, ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు...

**ఎలమంచిలి జనవరి 21 ప్రభాతవార్త:**

గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అనకాపల్లి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో అచ్యుతాపురం లోని ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ వీఆర్వోలు గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి డివిజన్ సెక్రెటరీ శశిధర్, జిల్లా సహాయ కార్యదర్శి సింహాచలం నాయుడు, వీఆర్వోలు శ్రీనివాస్ చిన్నప్పారావు తదితరులు పాల్గొన్నారు

## పరశురామ రాజు ఎంపికపై కొత్తపల్లి గీత హర్షం

**విశాఖపట్నం, జనవరి,21, ప్రభాతవార్త**

విశాఖ బీజేపీ నగర అధ్యక్షునిగా పరశురామరాజు ఎన్నిక పై రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అరుకు మాజీ పార్లమెంట్ సభ్యులు కొత్తపల్లి గీత హర్షం వ్యక్తం చేసారు. పరశురామ రాజు వంటి సీనియర్ నాయకులను మహా విశాఖ నగరం బిజెపి అధ్యక్షుడు అధ్యక్షులుగా ఎంపిక కావడం వల్ల విశాఖ లో పార్టీ మరింత బలపడుతుందనే ఆశా భావం వ్యక్తం చేశారు. పదవికి వన్నె తెచ్చే విధంగా రాజు కష్టపడతారని, పార్టీ అభివృద్ధి కోసం అంకిత భావంతో పని చేస్తారని గీత అన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టనం నిర్ణయం పట్ల గీత ఆనందం వ్యక్తం చేశారు

## మంజూరైన పనులు వెంటనే పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, జనవరి, 20, ప్రభాతవార్త**

పంచాయతీ రాజ్ శాఖకు మంజూరైన పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగు అదికారులతో జిల్లా కలెక్టరు సమీక్షాసమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల వారీగా మంజూరైన పనులు, పూర్తయిన పనులు, పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులు సమర్పణ, పెండింగు పనులు, బిల్లులపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను పేమెంటు కొరకు వెంటనే సమర్పించాలని తెలిపారు. పల్లెపండుగ కార్యక్రమంలో మంజూరైన పనులన్నింటిని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం నాటికి పనులన్నింటిని పూర్తిచేసి, బిల్లులు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టరు ఇంజనీర్లను ఆదేశించారు. ప్రస్తుతం మంజూరెట్కన రోడ్లు, కల్వర్టులు,కాలువలు మొదలైన పనులు పూర్తిచేసిన తరువాతే కొత్తపనులకు ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు, డివిజినల్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## బీజేపీ నగర అధ్యక్షునిగా పరశురామరాజు

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:**

బిజెపి నగర అధ్యక్షునిగా ఎం.ఎం %శ్రీ%.ఎన్.పరశురామరాజు నియమితులయ్యారు. పరశు రామరాజు బిజెపిలో క్రియాశీలకంగా వ్యవహరించి, 2024 ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేశారని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. పరశురామరాజు సేవలను గుర్తించి బిజెపి అధిష్టానం ఆయనను ఈ పదవిలో నిర్మించింది అని తెలిపారు. కాగా పరశురామరాజు ప్రస్తుతం బిజెపి స్టేట్ బిల్డింగ్ కమిటీ మెంబర్గా అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పరశురామరాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యకర్తలను నాయకులను కలుపుకొని పార్టీని ముందుకు తీసుకు వెళ్తామని తెలియజేశారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆసియాలకు అనుగుణంగా పార్టీ ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చాలని సూచించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైశాలి చారిత్రక స్థూపాన్ని సందర్శించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు బీహార్ రాష్ట్రంలోని ప్రసిద్ధ వైశాలి, కొల్హువా ప్రాంతంలో ఉన్న చారిత్రక బౌద్ధ స్థూపాన్ని సందర్శించారు. ఈ స్థూపం వద్ద, అప్పటి అశోక చక్రం ప్రత్యేకతలతో, పైన ఒక సింహంతో పూర్తిగా చెక్కుచెదరకుండా ఉన్న ఏకైక అశోక స్తంభం ఎంతో ఆకర్షణీయంగా ఉంది.ఈ సందర్శనలో స్పీకర్ అయ్యన్నపాత్రుడితో పాటు, డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు దంపతులు ఆంధ్రప్రదేశ్ శాసన సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన జీవీఎల్

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:**

విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్ల భారీ ప్యాకేజీ ని ప్రకటించడం ద్వారా నిరాశలో ఉన్న వేలాదిమంది కార్మికులు, ఉద్యోగులకు పునరుజ్జీవనం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి, భారీ పరిశ్రమలశాఖ కేంద్ర మంత్రి కుమారస్వామికి బిజెపి మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం మంత్రి కుమారస్వామి కార్యాలయంలో కలిసి స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కుమార స్వామిని విశాఖపట్నంకు రమ్మని జీవీఎల్ ఆహ్వానించగా, దానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈనెల 30వ తేదీన తన విశాఖ పర్యటన ఖరారు చేయనున్నామని తెలిపారు. వేలాదిమంది కార్మికుల మరియు ఉద్యోగుల జీవనోపాధి ఉత్తరాంధ్ర సెంటిమెంట్ గా నిలిచిన విశాఖ ఉక్కు కార్మికులకు మరింత నమ్మకాన్ని కల్పించడం తమ బాధ్యతని అందుకు తప్పనిసరిగా విశాఖ స్టీల్ సందర్శిస్తానని తెలియచేసారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని తాను పార్లమెంట్ లో అనేకమార్లు ప్రస్తావించిన విషయాన్ని, అలాగే మంత్రి కుమారస్వామి వైజాగ్ స్టీల్ ప్లాంట్ సందర్శన సందర్భంగా తాను ప్రస్తావించిన అంశాల్ని జీవీఎల్ కేంద్ర మంత్రికి గుర్తు చేశారు.

## 29 నుంచి గీతంలో ఎక్సలెన్స్‌మీట్-2025

కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవ వనరుల ప్రాధాన్యతను, సంస్థల నిర్వహణలో హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ల ప్రాధాన్యతను తెలిపే విధంగా 29వ తేదీన చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్స్ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. దీనికి ప్రముఖ కార్పొరేట్ సంస్థల నిపుణులు హాజరై యువతకు దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. 30,31 తేదీలలో విద్యార్థులకు వాణిజ్య అంశాలపై వర్క్‌షాప్‌లు, సమకాలీన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా విద్యార్థుల భాగస్వామ్యం అయ్యే విధంగా వాణిజ్యరంగంలో విభాగాలు ఏవిధంగా పనిచేస్తాయో అదే విధంగా జెమ్%-%25 నిర్వహణలో విద్యార్థులు చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, సెక్రెటరీ, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, క్రియేటివ్ డైరక్టర్, కల్చరల్ డైరక్టర్, స్పోర్ట్స్ డైరక్టర్, మీడియా డైరక్టర్ హోదాలో అనుభవ పూర్వకంగా తెలుసుకునేందుకు పనిచేస్తారని పేర్కొన్నారు. వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులకు నిర్వహణ సామర్థ్యం పెంచడానికి జెమ్-25 వేదికగా ఉపయోగపడుతుందన్నారు. జెమ్-25 ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఎస్.మిత్ర మాట్లాడుతూ యువనాకోత్సవంలో భాగంగా విద్యార్థులలో మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను వెలికి తీసే విధంగా వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెమ్-25 కో సిఇఓ కె.చైత్ర హెడ్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, త్రోబాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విజేతలకు నగదు బహుమతులను, సర్టిఫికేట్లను అందజేస్తామన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ఫ్యాషన్‌షో, రాక్‌బాండ్, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలియజేశారు. విలేకర్ల సమావేశంలో కార్యక్రమాల జెమ్%-%25 నిర్వాహక కమిటి బృంద సభ్యులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా కైలాసగిరి అభివృద్ధి

ఉన్న వ్యాపారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార కార్యకలాపాల కోసం వి.ఎం.ఆర్.డి.ఎ నిర్దేశించిన స్థలం కంటే ఎక్కువ ఆకమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యాటకులతో మర్యాద పూర్వకంగా ఉండాలని, వారినీ ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తే లైసెన్స్ రద్దుకు సిఫారసు చేస్తామన్నారు. అధిక ధరలు వసూలు చేయవద్దని, వ్యాపారులకు వి ఎం ఆర్ డి ఎ అండ గా ఉంటుందని, అవసరాన్ని బట్టి సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో కైలాసగిరి పై అనేక కొత్త ప్రాజెక్టు లు రానున్నాయని తెలిపారు. పర్యాటకులు వస్తేనే వ్యాపారాలు సాగుతాయనే విషయం ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. కొండపై వ్యాపారులు, పర్యాటకులు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతే గాని వి ఎం ఆర్ డి ఎ కి వచ్చే ఆదాయం గండీ కొట్టేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఏ కార్యదర్శి మురళీకృష్ణ పాల్గొన్నారు.

## పండుగలా హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు

వ్యాప్తంగా వందేళ్లు పూర్తి చేసుకున్న హైస్కూళ్లు అరుదుగా ఉంటాయని, వాటి సరసన భీమిలి హైస్కూల్ చేరడం గర్వకారణమని పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాలను ఆశీర్వదిస్తూ, సావనీర్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక సందేశం పంపారని వెల్లడించారు. ఫిబ్రవరి 1, 2 తేదీల్లో రెండు రోజుల పాటు జరగబోయే ఈ కార్యక్రమానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించనున్నామని తెలిపారు. సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకుని హైస్కూల్ సుందరీకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు, పూర్వ విద్యార్థుల సంఘానికి సూచించారు. హైస్కూల్ లో టాయ్ లెట్లు, తరగతి గదులు, అసంపూర్తి భవనాల నిర్మాణం తదితర పనులకయ్యే నిధులను సమకూర్చడానికి తన మిత్రులు ముందుకు వచ్చారని, ఉత్సవాల సమయంలో ఆ పనులకు శంకుస్థాపన చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘాన్ని విస్తృతం చేయడం ద్వారా అనేక అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకారం చుట్టిన ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం డేటా బేస్ లో ప్రస్తుతం 2 లక్షల మంది వివరాలు ఉన్నాయన్నారు. అనుకున్న సమయానికి పైలాన్ సహా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించి శతాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకుని తనతో చర్చిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల లోగోను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తదితరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డి.ఈ.ఓ. ప్రేమ్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణి, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు గాడు అప్పలనాయుడు, పార్వతీశం, షణ్ముఖరావు, లక్ష్మణరావు, పి.శ్రీనివాస్, బసవ కృష్ణమూర్తి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కార్పొరేటర్ అప్పలకొండ, గంటా నూకరాజు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును కాపాడింది చంద్రబాబే!

పాలనలో కేవలం భూ దోపిడీ కోసం మాత్రమే స్టీల్ ప్లాంట్ ను లేకుండా చేయాలని చూశారని ఆయన ఆరోపించారు. రైల్వే జోన్ భవనాలకు భూమిని కేటాయించింది చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని, దీనికి శంకుస్థాపన చేసింది ప్రధాని మోదీ అని పేర్కొన్నారు. దీన్ని బట్టి కూటమి ప్రభుత్వానికి ఈ ప్రాంతంపై ఉన్న విశ్వసనీయత అర్థం చేసుకోవచ్చని చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు సరదాగంగా జరుగుతున్నాయని మంత్రి రవీంద్ర వెల్లడించారు. ఐదేళ్ల క్రితం జగన్ ప్రభుత్వం విశాఖ లో భూములు కొట్టేశారు.దసపల్లా, వాల్తేరు క్లబ్ భూములు కూడా కొట్టే ప్రయత్నం చేశారని ఆయన విమర్శించారు. విశాఖ కు టి సి ఎస్ ,గూగుల్, సంస్థలు వస్తున్నాయి. పోలవరం పనులు వేగంగా జరుగుతాయి. పోలవరం నుంచి బాహుదా వరకు అన్ని ప్రాజెక్టుల పరుగు పెడుతున్నాయి.ఏటా పది వేల క్యూసెక్కుల నీళ్ళు అందించే పనులు జరుగుతున్నాయ ని మంత్రి వివరించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్రాన్ని ఒప్పించి డబ్బులు తెచ్చింది చంద్రబాబు అని అన్నారు. స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉంటే 1998-2000లో ఆర్థిక సహకరం అందించారు. ఆ రోజు మూడు వేల కోట్లు ప్రధాని వాజ్ పేయ్ ద్వారా ఇప్పించారని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం నుంచి 11,400 సాయం రావడం అంత చిన్న విషయం కాదు అని అన్నారు కేంద్ర మంత్రి కుమార స్వామి, బిజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు, యువనాయకుడు నారా లోకేష్ కు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని పల్లా ఆవేదన వ్యక్తం చేశారు.

**టిడిపి కోటి మంది సభ్యత్వం**

ఇలా ఉండగా ఈసారి సాంకేతికతను వినియోగించుకుని పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ముమ్మరం చేశామని ఇప్పటికే కోటి మంది పార్టీలో సభ్యత్వం తీసుకున్నారని శ్రీనివాసరావు వెల్లడించారు. గడిచిన ఐదేళ్ళ దుర్మార్గపు పాలన నడిచింది. గంగవరం పోర్టు లో వాటా అమ్మేశారు.కనీసం ఒక్కరోజు కూడా కార్మికులు దగ్గరకు వైసిపి నాయకుడు జగన్ వెళ్ళారా? అని ఆయన ప్రశ్నించారు .కేవలం స్టీల్ ప్లాంట్ భూములు కొట్టేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు

## విశాఖలో రూ.800 కోట్లకు పైగా క్రికెట్ బెట్టింగ్

చేశారు. ఆ మొత్తం చెల్లించకపోతే అసభ్య వీడియోలు బహిర్గతం చేస్తామంటూ వేధించడంతో వారు నగర పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించారు. దీంతో బెట్టింగ్ బుక్ ఇలా డొంక కదిలింది. పోలీసులు రంగ ప్రవేశం చేయగా, దీని వెనక పెద్ద మాఫియా ఉన్నట్లు పోలీసులు గమనించారు. ఇందులో పారిశ్రామికవేత్తలు, ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు యాక్షన్ లోకి దిగారు. ముందుగా 80 బ్యాంకు ఖాతాలను లింకుల ద్వారా అత్యంత గోప్యంగా పరిశీలించారు. ఈ ఖాతాల ద్వారా సుమారు 176 కోట్ల రూపాయలు చేతులు మారినట్లు పోలీస్ అధికారులు గమనించారు. సుమారు 1000 బ్యాంకు ఖాతాల ద్వారా ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుసుకున్నారు. ఇప్పటివరకు విశాఖలో సుమారు 800 కోట్ల రూపాయల వరకు క్రికెట్ బెట్టింగ్ జరిగాయని పోలీసులు నిర్ణయానికి వచ్చారు. వెంటనే ఖాతాలను సీజ్ చేయవలసిందిగా పోలీస్ అధికారులు ఆయా బ్యాంకులకు సమాచారం అందించారు. ఈ బెట్టింగులలో పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, యువకులు ఉన్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా ఈ బుక్కిలకు నగరంలోని ఒక హెడ్ కానిస్టేబుల్ తెర వెనకనుంచి సహకరిస్తున్నట్టు ధ్రువీకరించుకున్న పోలీసులు అతనిపై వేటు వేశారు.కాగా, బుకీల కోసం పోలీసులు పెద్ద ఎత్తున గాలిస్తున్నారు. కొంతమంది నగరానికి దూరంగా ఉన్నా రిసార్ట్లో తలదాచుకున్నారు. పోలీసు గాలింపు ఇందులో కొంతమంది కుంభమేళాకు పారిపోయారు. అక్కడ కోట్లాదిమంది జనంలో తమను గుర్తించలేరు అన్న భావనతో వారు అక్కడ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వారిని అరెస్టు చేసే సమయంలో పలుకుబడి కలిగిన వ్యక్తుల నుంచి పోలీసులపై ఒత్తిడి వస్తోందని తెలుస్తోంది.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, చతిస్గడ్ కు చెందిన కోబ్రా, ఒడిశాకు చెందిన స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.

**ఎదురు కాల్పుల్లో మావోయిస్టుల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం.**

ఈ కాల్పుల్లో భద్రతా సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్లో పాల్గొంటున్నాయి.ఒడిశాకు సరిహద్దు జిల్లా గరియాబంద్ జిల్లా మెయిన్పురి పోలీస్ స్టేషన్ పరిధిలోని కులారి ఘాట్ అటవీ ప్రాంతంలో నిన్న రాత్రి నుంచి ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతి చెందగా, ఓ జవాన్కు గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం జరిగిన ఉదురుకాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోల మృతుల సంఖ్య 20కి చేరింది. ఇప్పటికి సెర్చ్ ఆపరేషన్ జరుగుతున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ ఆపరేషన్లో వెయ్యి మంది వరకు వివిధ భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు సమాచారం. ఈ ఎదురుకాల్పుల్లో మృతి చెందిన వారిలో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు ఉన్నట్టు సమాచారం. ఈ ఉదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి మరణించినట్లు తెలుస్తోంది ఆయనపై రూ. కోటి రివార్డును గతంలో ప్రభుత్వం ప్రకటించింది. చలపతి స్వస్థలం చిత్తూరు జిల్లా. ఇంకా మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోడం బాలకృష్ణ, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఉన్నట్లు రాయ్పూర్ రేంజ్ ఐజీ అమ్రేశ్ వెల్లడించారు. ఇప్పటివరకు 20 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామనిఅయన వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం మావోయిస్టులు - భద్రతా బలగాలు మధ్య ఎదురు కాల్పులు జరుగుతున్నాయని పోలీస్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**నక్సలిజం లేని భారత్ కు బలమైన అడుగు: కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా:-**

2026 మార్చి నాటికి మావోయిస్టుల ఉనికే లేకుండా చేస్తామని, ఈ ఎన్ కౌంటర్ను నక్సలిజం రూపుమాపేందుకు మరో బలమైన అడుగు అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. 'నక్సలిజం లేని భారత్ను నిర్మించడంలో మన భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. సీఆర్పీఎఫ్, ఎస్జీ ఒడిశా, ఛత్తీస్ గఢ్ పోలీసులు.. ఒడిశా- ఛత్తీస్ గఢ్ సరిహద్దులో సంయుక్త ఆపరేషన్లో నక్సలైట్లను మట్టు బెట్టారు' అని ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

## నూతన బి.జె.పి.అధ్యక్షుడు పరశురామరాజును సన్మానించిన మహేష్

**పద్మనాభం, జనవరి 21, ప్రభాతవార్త**: విశాఖపట్నం జిల్లా నూతనంగా ఎన్నికైన బి.జె.పి.అధ్యక్షుడు పరశు రామరాజును పద్మనాభం మండలం యువమోర్చ అధ్యక్షుడు హంస మహేష్ సీనియర్ నాయకుడు సారిక ప్రకాష్ మంగళవారం విశాఖపట్నంలో దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. పద్మనాభం మండలంలో బి.జె.పి.ని బలోపేతం చేయడానికి తమ సహకారంతో కృషి చేస్తారన్నారు.

## కింజరపు ప్రభాకర్‌కు వెలమ సంఘం అభినందనలు



**విశాఖపట్నం, జనవరి,21, ప్రభాతవార్త**

అంచలంచెలుగా ఉన్నత స్థాయికి చేరుకొని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ బాధ్యతలు స్వీకరించానా శుభసందర్భంగా కింజరపు ప్రభాకర్ కు వెలమ సంఘ నాయకులు అల్లు శంకర్ రావు ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కింజరాపు సూర్యనారాయణ , మరడాన శేషగిరి రావు . ముకల జగదీష్ వంగపండు నాగభూషణ్ పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షులు మంతెన పరశురామ్ రాజుకు దేనం కొండ కృష్ణంరాజు అభినందనలు



**గాజువాక,జనవరి 21,ప్రభాతవార్త :**

విశాఖ జిల్లా బీజేపీ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన మంతెన పరశురామ్ రాజుకు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు దేనం కొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో గాజువాక బీజేపీ శ్రేణులు అభినందనలు తెలియజేసారు. మంగళవారం జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పరశురామ్ రాజుకు శాలువ కప్పి పుష్పగుచ్చనిచ్చి అభినందనలు తెలిపారు. పార్టీ లో సీనియర్ నాయకుడైన పరశురామ్ రాజు కు ఈ పదవి దక్కడం ద్వారా బీజేపీ మరింత బలోపేతం కాగలదని,అలాగే ఆయన రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వి రోహిణి,కట్ట పద్మ జోనల్ ఇంచార్జి,యువశ్రీ,గూటూరు శంకరర్, పి నాగేశ్వరరావు, దేనంకొండ పావని తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లక్ష రూపాయలు టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఇల్లపు ప్రసాద్

**అగనంపూడి ప్రభాత వార్త.**

గాజువాక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇల్లపు ప్రసాద్ ఒక లక్ష రూపాయలు తో శాశ్వత తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగినది. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇల్లపు ప్రసాద్ టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నందుకు అభినందిస్తూ 85 వార్డులో టిడిపి నాయకులు కార్యకర్తల ను మరియు జనసేన టిడిపి నాయకులను సమన్వయం చేసుకొని వార్డు అభివృద్ధికి కృషి చేయాలని వార్డులో కీలకమైన సమస్యలను పరిష్కరించడంలో నా సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు. 85 వార్డు టిడిపి కమిటీ మరియు కార్యకర్తలు వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి కి వార్డు కార్పొరేట్ ఇంచార్జ్ ఇల్లపు ప్రసాద్ కి సంపూర్ణ సహకారాలు అందించాలని సమన్వయంతో వార్డు అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని కోరారు. దేశంలో రాజకీయ పార్టీల్లో కోటి టిడిపి సభ్యత్వం తీసుకోవడం గర్వనీయమని అన్నారు ఇటీవల జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కోటి సభ్యత కార్యకర్తలకు భీమా భరోసా ఇన్సూరెన్స్ వారితో రెండు సంవత్సరాలకి ఒప్పందం చేసుకోవడం జరిగిందని అన్నారు.85 వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశాంద్ర మాట్లాడుతూ సిట్టింగ్ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ఇంచార్జ్ ఇళ్లకు ప్రసాదు టిడిపి లో కలవడం వల్ల వార్డులో టిడిపి మరింత బలోపేతం అవుతుందని త్వరలో సచివాలయం పరిధిలో కూటమి నాయకులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఇల్లపు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పదములో ఒక విజన్ తో చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలు నచ్చి రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధికారుల నాయకులతో సమన్వయం చేసుకొని రాష్ట్రంలోనే గాజువాక నియోజకవర్గం మోడల్ కాన్స్టెన్సీగా అభివృద్ధి చేయుటకు స్థానిక సమస్యలు పరిష్కారానికై లక్షలాదిమంది జీవనోపాదుకు విశాఖ ఉక్కు కర్మాగార పరిరక్షణకు కృషి చేస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చే రూ 11,440 కోట్లు ప్యాకేజీ రావటానికి కృషి చేసిన పల్లా శ్రీనివాసరావు పని విధానం నచ్చి టిడిపి లో నేను శాశ్వత టిడిపి సభ్యత్వం తీసుకొని నా అనుచరులు 200 మందిచే సాధారణ మెంబర్షిప్ చేపించడం జరిగిందని. వార్డ్ అభివృద్ధికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు టిడిపి మరియు కూటమి నాయకుల్ని కార్యకర్తలను మమైకం చేసుకొని పని చేస్తాని అన్నారు. 85 వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ వార్డు టిడిపి ఇన్చార్జ్ గంతకోరు అప్పారావు టిడిపి కార్యదర్శి విందుల రాజు వార్డు టిడిపి నాయకులు మొల్లి కోటేశ్వరరావు వడ్డాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా విద్యుత్ సమస్యలు పరిష్కారం



**ఆనందపురం జనవరి 21, ప్రభాత వార్త**

విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదులను ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తామని ఏపీఈపిడీసీఎల్ సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ బి.సత్యనారాయణ వెల్లడించారు. ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం విద్యుత్ వినియోగ దారుల అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి వచ్చిన వినియోగదారులు నుంచి అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, కొత్త లైన్లు వేయాలని, లో ఓల్టేజి సమస్య వంటి పలు సమస్యలపై వినతులు అందాయని చెప్పారు. వాటినన్నింటినీ క్రోడీకరించి అంశాల వారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వినియోగదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సభ్యులు ఎస్.మసిల మణి, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్, స్వతంత్ర్య సభ్యులు ఎన్. మురళీ కృష్ణ, జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు, ఆనందపురం డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్, ఏఈ సురేష్ కుమార్ పాల్గొన్నారు

## చోరీ సొత్తు రికవరీ మేళ

### విశాఖలో నలుమూలల చోరీకి గురైన సొత్తును సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బగ్చి చేతులు మీదగా బాధితులకు అందజేత

**విశాఖపట్నం, జనవరి,21, ప్రభాతవార్త**

సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం రికవరీ మేళా నిర్వహించారు. సిటీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్స్ లో నమోదైన చోరీ కేసుల్లో రికవరీ అయిన సొత్తును బాధితులకు పోలీస్ కమిషనర్ మేళా ద్వారా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినెల నిర్వహిస్తున్న మేళాలో అత్యధికంగా రికవరీ ఈనెల వసూలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో పండుగ సమయాలు కావడంతో చోరీలు విశాఖలో జరుగుతున్నాయని గత మూడు సంవత్సరాల నుంచి జరుగుతున్న చోరీలకు కట్టడి చేస్తూ ఆధునిక పరిజ్ఞానంతోనూ క్రైమ్ డివిజన్ చాతుర్యంతో మునుపటి కన్న క్రైమ్ రేటు తగ్గిందని ఇందుకు సహకరించిన క్రైమ్ విభాగానికి సంబంధించిన అధికారులు అందరికి అభినందనలు తెలియజేశారు. చోరీరికవరీ అయిన సొత్తు వివరాలు తెలియజేశారు. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బంగారం ఒక కేజీ, వెండి ఆభరణాలు రెండున్నర కేజీలు, నగదు 12 లక్షల 760 ,ద్విచక్ర వాహనాలు 10 ,1 మూడు చక్రాల వాహనం ఆటో, మొబైల్ ఫోన్లు 329 ,కాపర్ కేబుల్ 100 మీటర్లు, సొత్తును నేరస్తుల నుండి రికవరీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వాటి విలువ అక్షరాల 90 లక్షల 53,226 రూపాయలు ఉంటుందని తెలిపారు. క్రైబ్ రేట్ ని తగ్గించేందుకు త్వరలో నవయుగ నిర్మాణం పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్రైమ్ రేటు తగ్గించేందుకు విద్యార్థి దశ నుంచే ప్రణాళికలు ఏ విధంగా చేపట్టాలో ప్రతి పాఠశాలలోనూ కళాశాలలోనూ అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు. నిరంతరం క్రైమ్ జరిగే పోలీస్ స్టేషన్లను గుర్తించి హాట్స్పాట్లుగా ఏర్పాటైన వాటిని నివృత్తి చేసేందుకు డ్రోన్ సాంకేతిక టెక్నాలజీని కూడా ఉపయోగిస్తామని ఆయన అన్నారు. సిటీ పరిధిలో ఏ నగరాన్ని చూసిన విశాఖను తలదన్నే విధంగా తయారు చేసేందుకు అభివృద్ధి చెందుతున్న సిటీలో క్రైమ్ రేట్ ని తగ్గించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన తెలియజేశారు. క్రైమ్ డిసిపి కే.లతా మాధురి మాట్లాడుతూ వ్యవస్థలో పారదర్శకతకు కొలమానంగా పోలీస్ కమిషనర్ చర్యలు ఉంటున్నాయని దానికి ఒక ఉదాహరణ తెలిపారు ఒక కానిస్టేబుల్ వృత్తి ఒత్తిడిని తట్టుకోలేక చనిపోతున్నాను అని సిపి గారికే తెలియపరచడం కొసమెరుపు అయితే ఆ విషయాన్ని చాకచక్యంగా పరిష్కరిస్తూ సిపి ఔదార్యాన్ని ప్రజలందరికీ తెలియపరిచారు. ఒక మరణాన్ని ఆపి తన సమస్యను ఏ విధంగా పరిష్కరించారో తెలియజేశారు. చోరీ కేసుల్లో నిందితుడులా ఒక్క మంచి వాడు కూడా బలి కాకూడదనే దర్యాప్తులో ప్రతి ఒక్కరు ఆలస్యమైన ఆధారాలతో పట్టుకోండి అంటూ ఒత్తిడిని జయించండి అంటూ అధికారులకు సిబ్బందికి తెలియచేశారని ఆమె తెలిపారు.సిటీ పరిధిలో సర్వస్వం కోల్పోయిన బాధితులు రాదు అనుకున్న నగదును బంగారాలను సిపి చేతుల మీదుగా అందుకోవడంతో వ్యవస్థను మరియు సిటీ పోలీస్ కమిషనర్ అవలంబిస్తున్న చర్యలను పలువురు హర్షించారు. వ్యవస్థ పై మరింత గౌరవం పెరిగిందని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో క్రైమ్ డిసిపి లతా మాధురి, సిసిఎస్ క్రైమ్ విభాగం ఏ వెంకటరావు క్రైమ్ విభాగం ఏసిపి లక్ష్మణరావు, హార్బర్ సబ్ డివిజన్ క్రైమ్ విభాగం సిఐ జి శ్రీనివాస్, మల్కాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్సై ఎంవి రమణ ,పెందుర్తి క్రైమ్ విభాగం ఎస్సై సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## పరవాడ మెట్రోకెమ్‌లో అగ్నిప్రమాదం

అనకాపల్లి, జనవరి 21, ప్రభాతవార్త

పరవాడ మెట్రోకెమ్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్‌లో మంగళ వారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించి నట్లు పరిశ్రమలు జనరల్ మేనేజర్ జి.నాగరాజా రావు తెలిపారు. ఈటీపీ ట్యాంక్ టెర్రస్ ఏరియాలో మంటలు చెలరేగడంతో పాటు హెచ్‌డీపీ డ్రమ్ములకు మంటలు అంటుకున్నాయని ఈ ఘటనలో కార్మికులు ఎవరు గాయపడలేదని, ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలిపారు. 15-20 నిమిషాలలో వారి అంతర్గత అగ్నిమాపక పరికరాలు, ర్యాంకీ ఫైర్ టెండర్ సహాయంతో మంటలు పూర్తిగా ఆర్పివేయడం జరిగిందని తెలిపారు. ప్రమాద సంఘటనపై జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ విచారణకు ఆదేశించారని, దర్యాప్తు అనంతరం నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు.

## లక్ష్యాలకు మించి ఇళ్ల నిర్మాణాలకు కృషిచేయాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



జిల్లాలో లక్ష్యాలకు మించి ఇళ్లు నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ గృహనిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో గృహనిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇళ్లు నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయుటకు లబ్దిదారులకు అవసరమైన సహకారాన్ని అందించాలని తెలిపారు. లక్ష్యానికి మించి ఇళ్లు నిర్మాణ పనులు చేపట్టాలని, స్టేజి వారీగా పనులు పురోగతి సాధించాలని తెలిపారు. లక్ష్యాలను పూర్తిచేయుటకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, ప్రతి వారానికి స్టేజి వారీగా పురోగతి వచ్చేలా పనులు చేపట్టాలని తెలిపారు. అర్హులైన గృహ నిర్మాణదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పని దినాలు కల్పించాలని తెలిపారు. లే అవుట్‌లలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని, దానికి సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్దిదారులకు అందించాలని తెలిపారు. లబ్దిదారులకు స్టేజివారీ పేమెంట్స్ సకాలంలో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. గృహనిర్మాణ శాఖ ప్రోజెక్టు డెట్కరెక్టరు వై.శ్రీనివాస్, మండల ఇంజనీర్లు, వర్క్ ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

## టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను అకస్మికంగా తనిఖీ చేసిన పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్...

ఎలమంచిలి, జనవరి 21, ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా పరవాడ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన విష్ణు స్వరూప్ ఎలమంచిలి సర్కిల్ పరిధిలో గల టౌన్, రూరల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పరిధిలో గల రికా ర్డులను తనిఖీ చేసి అనంతరం పట్టణ స్టేషన్లో బస్టాండ్ కూడలి వద్ద పరిశీలించారు. అనం తరం రూరల్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై రాకపోకలు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం పోలీసులు ప్రజలు మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని దీనికి అందరూ కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, రూరల్ ఎస్సై ఉపేంద్ర, పట్టణ ఎస్ఐ సావిత్రి, ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు...

ఎలమంచిలి, జనవరి 21, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు కుటుంబ సభ్యులకు త్వరలో ప్రభుత్వం మంజూరు చేయు బడునున్న ఎస్సీ బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల మంజూరు చేయబడును అని కావున ఆసక్తిగల ఎస్‌హెచ్‌జి సభ్యులు వారి కుటుంబ సభ్యులు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మీ సేవా సెంటర్లో నమోదు చేసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు తెలిపారు పూర్తి వివరములకు మెప్మా సిఎం ఎం.పద్మావతి సంప్రదించాలని అన్నారు. సబ్సిడీ రుణాలు కోసం దరఖాస్తు చేసుకునే యూనిట్లు వివరాలు బ్యూటీ పార్లర్, టెంట్ హౌస్ షామియానాలు, ఫుడ్‌ట్రాక్, టాటా మ్యాజిక్ వ్యాన్, ఫుట్వేర్ షాప్, ఫోటో స్టూడియో, దుస్తులు మార్కెటింగ్, హోటల్ క్యాటరింగ్, సారీస్ రోలింగ్, వీటికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అపరాలు సాగులో సమగ్ర పంట యాజమాన్యం పాటించాలి: వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



పొలం పిలుస్తోంది కార్యక్రమములో భాగంగా మండలంలోని 950 ఎకరాల్లో జరుగుతున్న అపరాల సాగు విషయమై మంగళవారం కాగిత, వేంపాడు గ్రామా ల్లో క్షేత్ర పర్యటన వ్యవసాయ అధికా రులు ఏవో ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యటించారు. రైతులకు అపరాలులో యాజమాన్య పద్ధతు లపై పూర్తిస్థాయిలో వివరించారు- ఎకరాకు పసుపు రంగు జిగురు అట్టలు 10 నుంచి 15 వరకు పొలంలో కట్టడం ద్వారా రసం పీల్చు పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. తొలి 20 రోజుల లోపు లీటరు నీటికి 5 మిల్లీ లీటర్ల చొప్పున వేప నూనె పిచికారి చేయడం ద్వారా మీదపీల్చు పొలంలోకి రాకుండా కాపాడు కాపాడు కోవచ్చు అని వివరించారు. 15 నుంచి 20 మధ్యలో కలుపు రెండు నుంచి మూడు ఆకుల దశలో ఉన్నప్పుడు ఇమాజిథాపిర్ మందు ఎకరాకు 200 మిల్లీ లీటర్లు పిచికారి చేయడం ద్వారా అన్ని రకాల కలుపు మొక్కలను నియంత్రించవచ్చు తెలియజేశారు. ఈ సమయంలో నేలలో కొద్దిగా తేమ ఉండాలి. పేనుబంక లేదా తామర పురుగులు ఆశించినప్పుడు ఆకులు ముడతలు పడి కనిపిస్తాయి అని. ఆకుముడత పురుగు లేదా పూత పురుగు ఆశించినప్పుడు ఎసిఫేట్ పొడి మందు ఎకరాకు 300 గ్రాములు లేదా మోనోక్రోటోఫాస్ మందు 360 ఎమ్ ఎల్ పిచికారి చేస్తే రసంపీల్చు పురుగులతో పాటుగా, కాయతొలుచు పురుగును కూడా నియంత్రించుకోవచ్చు- పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరాంట్రానిలిప్రోల్ లేదా ఫ్లూబెండమైడ్ ఎకరాకి 60 మిల్లీ లీటర్ల చొప్పున వాడటం ద్వారా ఆశించిన ఉన్న పురుగును నియంత్రించుకోవచ్చు వివరించారు. బూడిద తెగులు లేదా తుప్పుతెగులు ఆశించినప్పుడు లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున మాంకోజెబ్ లేదా 2 మిల్లీలీటర్ల చొప్పున హెక్సాకోనజోల్ కలిపి పిచికారీ చేయడం ద్వారా నియంత్రించుకోవచ్చు రైతులకు తెలియ జేశారు. పంట చివరి దశలో నీటి ఎద్దడి గమనించినట్లయితే ఎకరాకి ఒక కిలో పొటాషియం నైట్రేట్ (13-0-45) పిండి దశలో పిచికారి చేయడం ద్వారా నాణ్యమైన దిగుబడి పొందవచ్చు- ధాన్యం కొనుగోలు చేసే రైతులు ఆర్ఎస్కెల ద్వారా చేసి కనీస మద్దతు ధర పొందవలెను అన్నారు. ఏఈఓ సత్యనారాయణ,గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్, సన్యాసి నాయుడు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త

రేవు పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మాజీ సర్పంచ్ చోడిపల్లి బంగారి తన సొంత ఆర్థిక నిధులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్సు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో బంగారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, పేద విద్యార్థులకు, విద్యాభ్యాసం నిమిత్తం ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, పాఠశాలలు మండలంలో ప్రథమ స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. 2025వ సంవత్సరం ఫలితాల్లో మండలంలో ప్రథమ ద్వితీయ లేదా తృతీయ స్థానాలను సాధించినట్లయితే అమూల్యమైన బహుమతులను అందిస్తానని వాగ్దానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లా శ్రీను, ఉపాధ్యాయ బృందం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 12వ పి.ఆర్.సి కమిషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలి : యూటీఎఫ్

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త



12వ పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలని ఉద్యోగుల, ఉపాధ్యాయుల బకాయిలు చెల్లింపుకు రోడ్ మ్యాప్ ప్రకటించాలని, 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యూటీఎఫ్ విశాఖ జిల్లా కమిటీ పక్షాన మంగళవారం సాయంత్రం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్ హరేంధిర ప్రసాద్‌కి ప్రతినిధ్యం వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టి ఆర్ అంబేడ్కర్, కోశాధికారి కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు రియాజ్ అహ్మద్, టి.జగన్ పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న "గెద్దం, వీసం, కొప్పిశెట్టి"

నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండ పురం ఆంజనేయస్వామిని పండుగ సందర్భంగా స్వామివారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ గెద్దం బుజ్జి, మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి లతోపాటు టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి తదితరులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పెద్దలు వారికి ప్రసాదాలు అందజేశారు.

## ఆధార్ క్యాంపులను పరిశీలించిన ఎండిఓ దెందుకూరి





నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళ వారం మండలస్థాయి బృందంతో కలిసి పరిశీలన చేశారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులు 0 నుండి 6 సం.ల లోపు బాల బాలికలకు ఏర్పాటు చేయ డం జరిగిందని ఎండిఓ సీతారామరాజు తెలిపారు. బాధ్యతగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మండలంలో దోసలపాడు, వేంపాడు, చినదొడ్డిగల్లు గ్రామాల్లో ఆధార్ క్యాంపు నిర్వహణ పరిశీలించారు. ఈ మేరకు ఉపమాకతోపాటు సచివాలయాలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు కార్యదర్శి పివిపి రాజశేఖర్, సర్పంచ్ చంద్రరావు, ఎంపిటిసి తోట సత్తిబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు వెలగ సుధాకర్ ఉన్నారు.

## పింఛన్లు పరిశీలన

నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో పలు పింఛన్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాక్టర్ల బృందం మంగళ వారం ఆయా ప్రాంతాల్లో ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు ఆధ్వర్యంలో సచి వాలయ కార్యదర్శులు సహకారంతో ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. వ్యక్తిగతంగా వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇరు బృందాలు ఈ పింఛన్ల పరిశీలనలో పాల్గొని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి పండగ.. తరలివచ్చిన భక్తులు..



నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా చరిత్ర కలిగిన మండలంలోని ఉద్దండ పురం ఆంజనేయ స్వామి పండగను అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తులు నడుమ మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం దర్శనాలతో ప్రారంభమయ్యాయి. ముందుగా సన్నాయి మేళాలతో ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. జాతీయ రహదారిపై నృత్య ప్రదర్శనలతో ఆలయానికి స్వామివారిని తీసుకొచ్చారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు అనుకూలంగా ఏర్పాటు చేశారు. పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన అనేకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతీయ రహదారి ఆనుకొని ఉండడంతో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా సిఐ కె.కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు రాజకీయ పార్టీ ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రతి కుటుంబానికి వందరోజులు పనిదినాలు కల్పించాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.) ద్వారా ప్రతి కుటుంబానికి వందరోజులు పని దినాలు కల్పించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలుపై డుమా, హౌసింగు, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పల్లెపండుగ పనులను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. లక్ష్యం మేరకు ప్రతి కుటుంబానికి వందరోజులు పనిదినాలను కల్పించాలని, ఇండ్ల నిర్మాణం చేసుకొనే లబ్దిదారులకు 90 రోజులు పనిదినాలు కల్పించాలని తెలిపారు. రోడ్లు, ఫారం పాండ్స్, ఇంకుడు గుంతలు, పట్టుపరిశ్రమ షెడ్లులు, గోకులం షెడ్డులు, పల్లెవనాలు, అంకుడు కర్ర పెంపకం, వ్యవసాయ అనుబంధ పనులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సమావేశంలో డుమా ప్రోజెక్టు డైరెక్టరు ఆర్. పూర్ణిమాదేవి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు, జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డా.బి.రామమోహనరావు, హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు వై.శ్రీనివాస్, ఎపిఒలు, ఎపిడి.లు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై మండల కమిటీ ఏర్పాటు

గొలుగొండ జనవరి 21, ప్రభాతవార్త



అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మండల కమిటీ ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు, అంగన్వాడీ సిబ్బందితో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. విద్య, వైద్య, ఆరోగ్యశాఖ, అంగన్వాడి, బ్యాంక్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు పలు వేధింపులకు గురవుతున్నారని అన్నారు. మహిళా వేధింపు నివారణకు ఏర్పాటు చేసిన పోషో చట్టం 2013 ద్వారా మహిళలకు రక్షణ కల్పించే ప్రభుత్వాలు అన్ని చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. వివక్షత వేధింపుల నుండి రక్షణ కల్పించేందుకు మండల కమిటీని కూడా ఏర్పాటు చేశారన్నారు. మహిళలు వివిధ రంగాల్లో పనిచేస్తూ తోటి సిబ్బందితో ఎదుర్కొంటున్న వివక్షత వేధింపులను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది అన్నారు. మండల కమిటీ ద్వారా మహిళా సమస్యలను తెలుసుకొని చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేస్తామని అన్నారు. ఈ కమిటీలు పోలీస్, మండల స్థాయి మహిళా ఉద్యోగులు ఉన్నారని వారికి తోటి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేసుకోవచ్చు అన్నారు. అలాగే నెల రోజులు వ్యాధులు ఎప్పుడైనా తమ సమస్యను కమిటీ ఎదుటికి తీసుకురావచ్చు అని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సత్య, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలి..

అనకాపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



జాతీయ స్ఫూర్తి ప్రస్ఫుటించేలా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 26న అనకాపల్లి ఎన్.టి.ఆర్. స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలన్నారు. గణతంత్రదినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధిత శాఖల సమన్వయంతో సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వేడుకల నిర్వహణకు నిర్ధేశించిన మినిట్ టు మినిట్ అనుసరించి ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే ప్రధాన వేదికు సంబంధించి ఏర్పాట్లు ప్రొటోకాల్‌కు అనుగుణంగా రూపొందించాలన్నారు. రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనే అతి ముఖ్య అతిధులకు, విఐపిలు, ఇతర ప్రజా ప్రతినిధులకు, సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేక గ్యాలరీలు, సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ స్ఫూర్తి, సమగ్రత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమిష్టి కృషితో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవం తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఎస్.పి. తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్‌డిఒలు షేక్ ఆయిషా, వివి రమణ, ఎఎస్పి దేవప్రసాద్, సిపిఒ జి.రామారావు, కలెక్టరేట్ ఎఒ బి.వి.రాణి, అధికారులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి కొల్లు రవీంద్ర చోడవరం రాక

చోడవరం, జనవరి 21, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి,అనకాపల్లి జిల్లా ఇంఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఈనెల 22న చోడవరం మండలంలో పర్యటించనున్నట్టు స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా గంధవరం గ్రామంలో గల విత్తన పరిశోధన అభివృద్ధి కేంద్రం సందర్శిస్థారనీ, తదుపరి గోవాడలో గల చక్కెర కర్మాగారాన్ని పరిశీలిస్తారన్నారు. అనంతరం చోడవరం తహసిల్దార్ ఆఫీస్ కార్యాలయ భవనము చోడవరంలో గల జిల్లా కోర్టు భవనము, రైతు బజార్ పనులను పర్యవేక్షిస్తారు. కాబట్టి కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.




## టిడిపిలో చేరిన కుమారపురం

గొలుగొండ, జనవరి 21, ప్రభాతవార్త



రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నాయకత్వాన్ని కోరుకుంటూ.. జరుగుతున్న అభివృద్ధి చూపుతున్న ఆదరణకు ఆకర్షితులై గ్రామ సంక్షేమం కోరుకొని గ్రామమంతా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని వార్డ్ మెంబర్ భర్త అప్పారావు, రాము తెలిపారు. సిహెచ్ నాగపురం పంచాయతీ శివారు గ్రామమైన కుమార పురం గ్రామస్తులంతా మాజీ సర్పంచ్ కొలగాన రామారావు ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి పార్టీలో చేరారు. గ్రామం మొత్తం అభివృద్ధిని కోరుకుంటూనే అయ్యన్న నాయకత్వంలో పనిచేయాలని ఆకాంక్షతో తెలుగుదేశంలో చేరుతున్నామని ముక్తకంఠంతో తెలిపారు. ఇప్పటివరకు వైసీపీ పార్టీనే నమ్ముకుని ఉన్నామని అయితే ఎకకపోగా వెనుకబాటు తనానికి కూడా గురయ్యాయమన్నారు. వైసీపీ పార్టీ పంచాయతీ నాయకులు సర్పంచ్ ఇచ్చిన మాట తప్పడమే కాకుండా గ్రామానికి చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తమ గ్రామం కూడా అభివృద్ధిలో భాగం కావాలని బలంగా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా అన్నారు. 130 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి జగ్గయ్యదొర, బొప్పన ప్రసాద్,సేనపతి వరహాలు బాబు, కలం నాగేశ్వరరావు, కుమార పురం గ్రామ ప్రజలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూలిన చెట్టు తొలగింపు

గొలుగొండ, జనవరి 21, ప్రభాతవార్త

లింగంపేటలో ప్రధాన రహదారికి అడ్డంగా కూలిన చింత చెట్టును కృష్ణాదేవి పేట ఎస్సై తారకేశ్వరరావు బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. కావడంతో ప్రయాణికులకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా రహదారికి అడ్డంగా ఉన్న చెట్టును తొలగించి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. దీంతో వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రహదారి రహదారిపై అడ్డంకులు లేకుండా ఏర్పాటు చేయడంపై వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



మండలంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న చరిత్ర కలిగిన ఉద్దండపురం ఆంజనేయస్వామి పండగ సందర్భంగా దర్శించుకున్నందుకు వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉద్దండపురం సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పొడగట్ల పాపారావులతోపాటు గ్రామ నాయకులు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి, అయినంపూడి బంగార్రాజులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించు కున్నారు. వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు వారితోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహ మూర్తి, అల్లు రమణ, యలమంచిలి తాతబాబు, అయినం పూడి సురేష్ రాజు, కొలుకులూరి సురేష్ వర్మ, జిల్లా నాయకులు సురకాసుల గోవిండ్‌లు దర్శించుకున్నారు.



## బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన నర్సీపట్నం నాయకులు

నర్సీపట్నం, జనవరి 21,ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నికైన ద్వారపురెడ్డి పరమేశ్వరరావుకు నర్సీపట్నం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోళెం శివ శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుతం అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతూ కిందటి సాధారణ ఎన్నికలలో అనకాపల్లి పార్లమెంట్టెలుపుకు, భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గెలుపుకు ఆయన కృషి ఎంతో ఉందని తెలిపారు. అంతే కాకుండా జిల్లా అధ్యక్షునిగా అనకాపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు ఆయన కృషి చేశారని, ఆయన అధ్యక్షునిగా ఉన్న సమయంలో ఎంతో మంది భారతీయ జనతా పార్టీలోకి రావడానికి ఆకర్షితులు అయ్యారని తెలియజేశారు.రెండవసారి జిల్లా అధ్యక్షునిగా ఈరోజు నుండి రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఈ రెండు సంవత్సరాల కాలంలో కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ఆయన కృషి ఎంతో అవసరమని తెలియజేశారు. నర్సీపట్నం అసెంబ్లీ సంయోజిక్ గవిరెడ్డి త్రినాథ్, అయిత అప్పలరాజు కలిసి శుభాకాంక్షలు అందజేయడం జరిగింది.

## మరొకసారి జిల్లా బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన ద్వారపురెడ్డిని అభినందించిన పేట బిజెపి నేతలు

పాయకరావుపేట జనవరి 21,ప్రభాతవార్త



మరొకసారీ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన ద్వారపురెడ్డి పరమేశ్వరరావును పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని బిజెపి శ్రేణులు మంగళవారం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు అనకాపల్లిలో గల పార్టీ కార్యాలయానికి తరలి వెళ్ళి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్ సహా బిజెపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పలువురు జిల్లా బిజెపి అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైన ద్వారపురెడ్డి పరమేష్ ఆత్మీయ అభినందన ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ నాయకులు, అభిమానులు పలువురు జిల్లా బిజెపి అధ్యక్షులు పరమేష్‌కు ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని పాయకరావుపేట, నక్కపల్లి,ఎస్. రాయవరం, కోటవుట్ల మండలాల పార్టీ అధ్యక్షులు మంచాల గాంధీ,పోల్నాటి నానాజీ, బి.జోగునాయుడు, సేనాపతి గణేష్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ధూళి నూకరాజు, ఆ పార్టీ నాయకులు గట్టెం సన్యాసిరావు (నానాజీ), సేనాపతి సూర్యారావు సహా నియోజకవర్గం నుంచి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గున్నారు.



మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో ఆంజనేయస్వామి పండగ సందర్భంగా స్వామివారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మంగళవారం దర్శించుకున్న సందర్భంగా మ్రొక్కుబడులు చెల్లించుకున్న దృశ్యం.. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## గిరి గ్రామంలో వైద్య శిబిరం ముఖ్యం..



డుంబ్రిగుడ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త

నులిపురుగుల నివారణకు డివార్మింగ్ తప్పకుండా పశువులకు వేయించాలని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం సోవ్వా పంచాయతీ గ్రామాల్లో వైద్య అధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు.సర్పంచ్ సోయిత ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 31వ తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కేంద్రంలో పశువారికి శిబిరాలు నిర్వహించి నులి పురుగు నివారణ మందులను ప్రతి రైతు వారి వారి మేక, గొర్రె, పశువులకు వేయించుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. వైసీపీ సీనియర్ నాయకులు అశోక్ కుమార్, పశువైద్య సిబ్బంది దివ్య, సంజీవ్, మనోజ్, అప్పారావు, అనంతరావు, లోకేష్, ప్రకాష్, అనంతరావు, రత్నం, రమేష్, జయరాజు, జానకి, జయరాజు, ప్రకార్, తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన ..

అరకులోయ, జనవరి 21, ప్రభాతవార్త



అరకులోయ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, టిడిపి అరకు నియోజకవర్గం ఇంచార్జ్, ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్నుదొర, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్, స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులతో కలిసి స్థల పరిశీలన జరిగారు. గత కొన్ని నెలలు గా అరకులోయలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని నిర్మించేందుకు ఆర్యవైశ్యులు సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా అరకులోయ కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్‌ను స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకుని అమ్మవారి ఆలయ నిర్మాణం గురించి వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన చైర్మన్, స్థానిక పెద్దలు టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి సివేరి దొన్ను దొర, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబుతో కలిసి శ్రీ వెంకన్న ఆలయంకు చేరుకుని అక్కడ స్థల పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ మాట్లాడుతూ అరకులోయలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే నాయకులు దొన్ను దొర, దాసు బాబులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన జరిపినట్లు చెప్పారు.అరకులోయ ఆర్యవైశ్య సంఘం సభ్యులు కొల్లా రమేష్, రంగా, వెలగా గుప్తా, కాపుగంటి గుప్తా, పొట్టా ప్రకాష్, కొల్లా ప్రసాద్, గ్రంధి భాస్కర్, గుణేశ్వరావు, సాయి పాల్గొన్నారు.

## పశుఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏ.డి.గణేష్



రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

పశు ఆరోగ్య వైద్యశిబిరాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకొవాలని పశు వైద్య సహ సంచాలకులు డా.సి.హెచ్.గణేష్ అన్నారు. మంగళవారం జడ్డంగి పశువైద్యశాల వద్ద సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన ఎల్.ఎస్.ఏ.అనుసూరి లక్ష్మనరావు ఆధ్వర్యంలో జరిగిన పశు ఆరోగ్య మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.డి.గణేష్ మాట్లాడుతూ కోళ్లు ఇటీవల కొక్కిర తెగులుతో చనిపోయాయని అన్నారు. వ్యాధి నివారణకు వ్యాక్సిన్ ఉందని, 100 కోళ్లకు ఒక బాటిల్ వ్యాక్సిన్ ను వినియోగించాల్సి ఉంటుందని అన్నారు. మేకలు, గొర్రెలకు మసూచి వ్యాధులు బారిన పడకుండా ముందస్తులో భాగంగా వైద్యశిబిరాల్లో సేవలను పొందాలన్నారు. జలగ తెగులు నివారణకు ఇచ్చే మందును త్రాగించడం వల్ల పాల ఉత్పత్తి 10 శాతం పెరుగుతుందని అన్నారు. సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యాధులు నివారణకు మందులను రాయితీపై అందించాలన్నారు. జడ్పీటీసీ జ్యోతి మాట్లాడుతూ గోకులాల్లో గిరిజనేతరులకు అవకాశం కల్పించాలని అన్నారు. రైతులు మందులు కొరత, పశువైద్యశాల భవనం కారిపోతుందని, నిర్ణీత ధరకే దాణా కూడా అందించడానికి సహకరించాలని ఏ.డి.ని కోరారు. మందులు బడ్జెట్ ప్రకారం ఇవ్వడం జరుగుతుందని ఏ. డి.అన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్ గణేష్, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మనరావు. సచివాలయాల పశువైద్య సహాయకులు చప్పా వీరబాబు, సుబ్బరాజు. రమణ, చిన్నయ్య, వెంకటేష్. రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఏడోసారి చెరుకుంపాలెం పీసా కమిటీ ఎంపిక వాయిదా

రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

మంగళవారం చెరుకుంపాలెం సచివాలయం వద్ద ఏడోసారి నిర్వహించిన పీసా కమిటీ ఎన్నికల గ్రామసభ కోరమ్ లేని కారణంగా వాయిదా పడినట్లు సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు. చెరుకుంపాలెం, మర్రిపాలెం, మిరియాల వీధి, కొత్త వెలగలపాలెం, పాత వెలగలపాలెం గ్రామాలకు చెందిన 976 మందికి 220 మంది గ్రామసభకు హాజరు కావడంతో వాయిదా వేసినట్లు తహసీల్దారు వెల్లడించారని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు ఏ. సత్యనారాయణ, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యంపీటీసీ మీనవల్లి సుబ్బారావు, ఇన్ చార్జి వీఆర్వో నానాజీ, కార్యదర్శి నాగూర్ వల్లీ, చెక్కా రమేష్, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## 765 పశు ఆరోగ్య సేవలు



రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

మంగళవారం ఎర్రంపాడు, జడ్డంగి గ్రామాల్లో నిర్వహించిన పశుఆరోగ్య వైద్యశిబిరాల్లో 765 పశు, జంతువులకు వైద్య సేవలను అందించడం జరిగిందని డా.తరుణ్ కుమార్ తెలిపారు. 148 తెల్లజాతి పశువులు 45 నల్లజాతి పశువులు, గొర్రెలు మేకలకు కలిపి 175 డీవార్మింగ్ (నట్టల నివారణ మందులు ), 400 కోళ్ళుకు మందులను ఇవ్వడం జరిగిందని డా. తరుణ్ కుమార్ తెలిపారు. జడ్డంగిలో జరిగిన మెగా శిబిరానికి ఏ.డి.గణేష్ పాల్గొని వైద్యసేవలను అందించి, ప్రజాప్రతినిధులతో కలిసి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఏ.లక్ష్మనరావు, సచివాలయాల సహాయకులు చప్పా వీరబాబు, సుబ్బరాజు. రమణ, చిన్నయ్య, వెంకటేష్ కిషోర్, ప్రవీణ్, ఏసుబాబు, వెంకటేష్, వెంకన్న, రాజు, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పేరుతో ఫేక్ అకౌంట్ - స్పందించి నష్టపోకండి..

పాడేరు,జనవరి21, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేరుతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు చెందిన మోసగాళ్లు ఒక ఫేక్ ఖాతాను సృష్టించినట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. o9779748339144 నంబర్తో సృష్టించిన ఖాతా పూర్తిగా మోసపూరితమైనదని, ఆ నంబర్ ద్వారా డబ్బులు అడగటం లాంటి మోసపూరక చర్యలు జరుగుతున్నాయని, ఎవరికి ఎటువంటి నగదు బదిలీ చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆ నంబర్ నుండి వచ్చిన కాల్స్‌కు, మెసేజ్‌లకు ఎవరూ స్పందించరాదని, స్పందించి నష్టపోవద్దని కలెక్టర్ సూచించారు. అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఆ నెంబర్కు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## లడక్ కార్గిల్ రైతుల కోసం గీతం టెక్నాలజీ రైతులు ఉపయోగించేలా హైబ్రీడ్ సోలార్ డయర్

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త



ఏడాది పొడువున చల్లటి వాతావరణంతో ఉండే లడాక్ కార్గిల్క్ష ప్రాంతాలలో ఉద్యాన వన పంటలు వివిధ వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ ప్రమాణాలకు అనుగుణంగా భద్రపరచడానికి వీల్కెన సాంకేతిక పరిజ్ఞానాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని గీతం టెక్నాలజీ ఎనేబిలింగ్ సెంటర్ నిపుణులు అభివృద్ధి చేశారు. హైబ్రీడ్ సోలార్ డయర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని లడాక్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ కె మెహతకు జి టెక్ కోఆర్డినేటర్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు ఇటీవల జరిగిన కార్యక్రమంలో అందజేశారు. జి టెక్‌కు చెందిన నిపుణులు డాక్టర్ కె వి వి ఎన్ ఆర్ చంద్రమౌళి, గీతం విశిష్ట ప్రొఫెసర్ డాక్టర& గురజాడ రవికుమార్ జి టెక్ అధికారి సోంబట్ శాస్త్రీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించారు. తక్కువ వ్యయంతో అయ్యే ఈ సాంకేతిక పరిజ్ఞానంలో ఉష్ణోగ్రతల మధ్య పంటలను సంరక్షించే పరిజ్ఞానం ఉపయోగించినట్లు వారు తెలిపారు. ఈసాంకేతిక పరిజ్ఞానంలో ఉష్ణోగ్రతలను నియంత్రించే సెన్సార్లు పగటి పూట సూర్య రశ్మిని గ్రహించి సౌరశక్తిని నిల్వచేసి రాత్రి సమయం లోను తగు ఉష్ణోగ్రతల మధ్య పంటలకు సంరక్షించే పరిజ్ఞాం ఉపయోగించినట్లు వారు తెలిపారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంలో ఆహర ఉత్పత్తుల రంగు రుచి వాసనలలో ఏ విధమైన మార్పులు ఉండవని పేర్కొన్నారు. లడాక్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ కె మెహత మాట్లాడుతూ సరైన సాంకేతిక పరిజ్ఞానం దిగుబడి అయిన పంటలలో తేమ వల్ల జరిగే నష్టాలను నివారించి నాణ్యతతో కూడిన ఎగుమతులకు మార్గం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయాలోని పరిశోధన ఫలితాలు క్షేత్ర స్థాయిలో ఈ విధంగా ఉపయోగపడటం అభినందనీయమన్నారు జి టెక్ కోఆర్డినేటర్ , గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ ఇటీవల మిజోరాం రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని జి టెక్ నిపుణులు అందజేశారని వెల్లడిరచారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం టిటిఐ డివిజన్ శాస్త్రవేత్త డాక్టర్ పి కృష్ణకాంత్, అకాడమి ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇనోవేటివ్ రీసెర్చి శాస్త్రవేత్త డా.సంజయ్ కుమార్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం టెక్నాలజీ ఎనేబిలింగ్ సెంటర్ నిపుణులు డా.జి ఎస్ ప్రసాద్ ప్రొఫెసర్ ఎస్ రాజగోపాల్ డా.బి సునీల్ గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ అధిపతి వికాష్‌కుమార్ శ్రీవాత్సవ జి టెక్ అసిస్టెంట్ మేనేజర్ అలేఖ్య మారం పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా బీజేపీ నూతన జిల్లా అధ్యక్షురాలుగా మఠం శాంతకుమారి నియామకం





పాడేరు, జనవరి21,ప్రభాతవార్త

బీజేపీ సంస్థ గత ఎన్నికల్లో భాగంగా బీజేపీ అల్లూరి జిల్లా నూతన అధ్యక్షురాలుగా మఠం సర్పంచ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారిని రాష్ట్ర బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. బీజేపీ సీనియర్ నాయకురాలు శాంతకుమారి గత సర్పంచ్ ఎన్నికల్లో అరకు వేలి అసెంబ్లీ హుకుంపేట మండలం మఠం గ్రామ పంచాయితీకి పోటీచేసి గెలిచారు. ఆమె గతంలో బీజేపీలో రాష్ట్ర కార్యదర్శిగా, ప్రస్తుతం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా బీజేపీలో ఉన్నారు. ఆమె భర్త సోమేలి సింహాచలం పిఈటిగా పనిచేస్తున్నారు. భగత సామాజిక వర్గానికి చెందిన మఠం శాంతకుమారి అన్ని వర్గాలకు పరిచయాలు ఉన్న ఆమెను బీజేపీ పార్టీ గిరిజన ప్రాంతాల్లో ఆమె సేవలు మరింతగా పార్టీకి ప్రజలకు అవసరం ఉండటంతో శాంత కుమారిని అధిష్టానం అల్లూరి జిల్లా అధ్యక్షురాలు నియమించింది. ఈ సందర్భంగా పాడేరులో బిజెపి సమావేశం ఏర్పాటు చేసి పలువురు సీనియర్ నాయకులు నూతన జిల్లా అధ్యక్షురాలిగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన బీజేపీ అధ్యక్షురాలు శాంతకుమారి మాట్లాడుతూ తనతో పాటు 3 నామినేషన్‌లు వేయగా బీజేపీ కార్యకర్తలు అభిప్రాయాలూ పరిగినలో కి తీసుకోగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు తనను జిల్లా అధ్యక్షురాలుగా ఎంపిక చేసిన కార్యకర్తలు కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయటంలో తన పనితీరుని పార్టీ గుర్తించింది అని ఆమె అన్నారు. రాబోయే మూడు సంవత్సరాలు అధ్యక్ష పదవిలో ఉంటాను అని కార్యకర్తలందరిని కలుపుకుంటూ వెళ్తానని అమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, బీజేపీ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ పుట్టా గంగయ్య,రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడ కృష్ణా రావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా పూర్వ అధ్యక్షుడు పాంగి రాజారావు, బీజేపీ సీనియర్ నేతలు రవికుమార్ పెనుమాక, సల్ల రామకృష్ణ, కుడుముల వెంకట రమణ, లకే అబ్బాయి దొర, పాపిటి రాజు, శ్రీనివాసరావు, డా.రాఘవేంద్రరావు, స్వప్న కుమారి, కురుసా రాజారావు,దోంబు నాయుడు, బీసాయి మూర్తి,గోపాల పాత్రుడు, రవి చంద్ర, నందోలి ఉమ మహేష్, అన్ని మండలాల బీజేపీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్

పాడేరు,జనవరి21,ప్రభాతవార్త



పాడేరు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్.ఈయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు.అనంతరం అమ్మవారు చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి తూర్పు కాపు సంఘం ప్రతినిధి ఎం. ధర్మారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలి




వి.ఆర్.పురం,జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల్లో ప్రభుత్వం వెంటనే గ్రామ సభలు నిర్వహించాలని, సిపిఎం మండల కార్యాదర్శి పులి సంతోష కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం రేఖపల్లిలో పంకు.సత్తిబాబు అధ్యక్షతన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో సంతోష కుమార్ మాట్లాడారు. ప్రభుత్వం నిర్వాసితులకు పూర్తి స్థాయిలో ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి ఇవ్వకుండా భూ సమస్యలు పరిష్కరించకుండ కాలయాపన చేస్తుందని ఆరోపించారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు సున్నం.రాజులు, సోయం.చినబాబు, మండల నాయకులు తోడం.రాజు, కొండారెడ్డి, చీరపు.తాతబాబు, కమ్మచిచ్చు.సత్యనారాయణ, పొడియం.శ్రీరామ్మూర్తి, గుండిపుడి.లక్ష్మణరావు, తుర్రం.బాబురావు, కారం.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా

అరకులోయ, జనవరి 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితోనే విశాఖ ఉక్కు కు ఆర్థిక భరోసా లభించిందని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపిఎస్ఆర్టిసి విజయ నగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. మంగళవారం అరకులోయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కే కాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారమైన విశాఖ కర్మాగారం, వేలాది మంది తెలుగోళ్లు కలిసి వీరోచిత పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ అని అన్నారు. స్టీల్ ప్లాంట్‌ను పునరుజీవింప చేయడానికి ఎన్‌డిఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తీనా పర్యటనకు వెళ్లి వచ్చిన ప్రతిసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెబుతూనే ఉందని, నేడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు 11 వేల 440 కోట్ల రూపాయలు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదముద్ర వేసిందని చెప్పారు. మూడు మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకు పోయిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సాధించిందని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా 11 వేల 440 కోట్ల సాయాన్ని కేంద్రం ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, మాజీ ఎంపిటిసి కుమార్, సుంకర మెట్ట మాజీ సర్పంచ్ పెట్టెలి రాము, పద్మాపురం మాజీ సర్పంచ్ కొర్ర ఓనది, అనంతగిరి మండలం జనసేన అధ్యక్షుడు సిట్టం నాయక్ మురళి, యువ నాయకుడు వంతల వెంకటరావు, రాజ్ కుమార్, నాగునాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు

చింతపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం మండలంలోని, అంతర్ల గ్రామం వద్దనున్న ఆదివాసి ట్రస్ట్ సభ్యుడు కొర్ర బాలయ్య రహదారి పక్కన ఉన్న టీ దుకాణం వద్దకు వచ్చి టీ త్రాగి తిరిగి ట్రస్ట్ కార్యాలయం వద్దకు నడుచుకుంటూ వెళుతున్నాడు. ఇదే సమయంలో మల్లవరం గ్రామానికి చెందిన గిరిజన యువకులు కిల్లో నర్సింగరావు, కొర్ర బంగారాజు తమ ద్విచక్ర వాహనంపై గూడెం కొత్త వీధి వైపు వెళుతున్నారు. అంతర్ల వద్ద నడుచుకుని వెళుతున్న బాలయ్యను వీరు తమ ద్విచక్రవాహంతో బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బాలయ్యకు రెండు కాళ్లు విరిగిపోయాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకులకు తల, చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే క్షతగాత్రులను అంబులెన్సో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకు వచ్చారు. ఏరియా ఆసుపత్రి వైద్యుడు సాయి కృష్ణ క్షతగాత్రులకు ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు. ఇటీవల కాలంలో ఏజెన్సీలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, కనీ సం బండిని ఎంత వేగంతో నడపాలి అనేది అవగాహన లేకుండా యువత ప్రమాదాల బారిన పడుతు న్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు యువతకు కౌన్సిలింగ్ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

## ఆదివాసీలపై సవతి తల్లి ప్రేమ

పాడేరు,జనవరి21,ప్రభాతవార్త




పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో స్థానికుల తోనే ఖాళీలు భర్తీ చేయాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో స్థానిక ఆదివాసీ యువతతోనే ఖాళీలు భర్తీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పల నరస డిమాండ్ చేశారు. పాడేరు మెడికల్ కళాశాల లో పోస్టు భర్తీ చేయడానికి జారీ చేసిన నోటిఫికేషన్ లో 244 పోస్టు ఉన్నాయి. నూరు శాతం రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ చేయకపోవడం తో కేవలం 39 పోస్టు రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలకు కేటాయించారు. 244 పోస్టులకు సుమారు 15వేల దరఖాస్తులు వచ్చాయి. పాడేరులో మెడికల్ కాలేజ్ రావడం తో ఉద్యోగం పై ఆశలు పెంచుకున్న ఆదివాసీ యువతకు తీవ్ర మైన అన్యాయం జరుగుతుంటే స్థానిక ఆదివాసీ ప్రజా ప్రతినిధులు మౌనం పాటించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కావడం వల్ల ఇప్పటికీ సుమారు 2వేల మంది యువతకు తీవ్ర నష్టం జరిగింది. ఆదివాసీ లపై కేవలం సవతి తల్లి ప్రేమ మాత్రమే చూపిస్తున్న ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే తక్షణమే నూరు శాతం రిజర్వేషన్ పై రాష్ట్ర క్యాబినెట్ లో తీర్మానం చేసి అసెంబ్లీ బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ తప్పిదాలను, మోసాలను చేయమని అధికారం లోకి వచ్చి నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై ఆదివాసీలకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సుందర రావు, దాస్ పాల్గొన్నారు.




## 27న నేషనల్ ఎలక్ట్రిషన్ డే విజయవంతం చేయండి

పాడేరు,జనవరి21,ప్రభాతవార్త



ఈనెల 27న నేషనల్ ఎలక్ట్రిషన్ డేను ఘనంగా నిర్వహించుకోవాలని, గతంలో 2019 సంవత్సరమున విజయవాడ నందు మొట్టమొదటిసారిగా రాష్ట్ర ఎలక్ట్రిషన్ డే ను జరుపుకోవడం మొదలు ఇప్పటివరకు ఘనంగా నిర్వహించుకున్నామనీ ఇదే స్ఫూర్తితో గత సంవత్సరం నుంచి మన చుట్టుపక్క రాష్ట్రాల వారు మన యొక్క స్ఫూర్తిని అనువదిస్తూ ఈ ఏడాది నుంచి దేశంలో ఉండే పలు రాష్ట్రాలు ఈ నేషనల్ ఎలక్ట్రిషన్ డేను జరుపుకొనుటకు ఎంతో ఉత్సాహంగా ఉన్నందుకు ఈ ఎలక్ట్రిషన్ సభ్యులకు గర్వంగా ఉందనీ సంఘం గౌరవ ఆధ్యక్షులు కొట్టగుల్లి రామారావు అన్నారు. గౌరవాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి దామోదర్, కోశాధికారి మఠం స్వామినాయుడు, డివిజన్ అధ్యక్షులు పొట్లూరి బబ్లూ,బంగారు ప్రకాష్, పట్నాయక్ శేఖర్, గోకడా కృష్ణారావు,కోట సన్యాసిరావు, లాకే గిరి పాత్రుడు,బయ్యవరపు కొండబాబు, పిలా రవితేజా, ఎరికిరెడ్డి మదు,గొల్లోరీ సురేష్,యం. దుర్గప్రసాద్,ఆర్.రాజు ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## పునఃప్రారంభం అయిన పాడేరు శ్రీ మోదకొండమ్మ అన్న ప్రసాద కార్యక్రమం



పాడేరు,జనవరి21, ప్రభాతవార్త

మంగళవారం రోజున పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో పాడేరు గుడివాడ కు చెందిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి వర్తన్న సింహాచలం ఆర్థిక సాయంతో అన్న ప్రసాద కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా మూడు రోజులు అన్న ప్రసాద కార్యక్రమం నిలుపుదల చేశామని ఇకపై వారానికి మూడు రోజులు అనగా ఆదివారం మంగళవారం శుక్రవారం యధావిధిగా జరుగుతుందని గుడికి దర్శనం భక్తులు ప్రసాద్ కార్యక్రమము స్వీకరించవలసిందిగా కోటిబాబు కోరారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 2026 మార్చి నాటికి గృహ నిర్మాణాలు పూర్తి..

పాడేరు, జనవరి21, ప్రభాతవార్త



పిఎం జన్ మన్ కింద నిధుల కొరత లేదని, 2026 మార్చి నెలాఖరులోగా అన్ని పివిటిజి గ్రామాలలో అర్హులైన గిరిజనులకు కేటాయించిన గృహ నిర్మాణాలను పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం కొత్త డిల్లి భారత్ మండపం హాలులో జరిగిన పిఎం జన్ మన్ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో అమలు జరుగుతున్న పిఎం జన్ మన్ పథకం గురించి వివరించారు. జిల్లాలో పివిటిజిలకు 25,578 గృహాలు అవసరమని గుర్తించడం జరిగిందని, 23,766 గృహాలు మంజూరు కాగా 226 పూర్తీ చేయడం జరిగిందని మిగిలినవి ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. అదేవిదంగా నిర్మాణాలకు ఎదురవుతున్న సమస్యలు, వాటిని అధిగమించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, హౌసింగ్ పిడి ఎ.బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గోపవరం- లింగాపురం బీటీ రోడ్డు మంజూరు

కొయ్యూరు, జనవరి21 ప్రభాతవార్త



మండలంలోని మారుమూల చిట్టింపాడు పంచాయితీ గోపవరం నుంచి లింగాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 3.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గ్రామానికి ఎన్నో ఏళ్ల తరబడి కనీసం రోడ్డు లేక పోవడంతో ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి దృష్టికి పలుమార్లు తీసు కొని వెళ్లడంతో స్పందించిన ఆమె చొరవతో లింగాపురం గ్రామస్తులకు ఆ రోడ్డు కల నెరవేర బోతుంది. మంగళవారం లింగాపురం గ్రామస్తులతో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నరేంద్ర మోడీ, నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మారుమూల గిరిజన గ్రామాలను డోలీ మోతలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే కూటమి నాయకుల లక్ష్యమని, అలాగే రోడ్డు లేని ప్రతి గ్రామానికి రోడ్డు వచ్చేలా చేయడమే కూటమి నేతల ధ్యేయమని అన్నారు. మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, మాజీ సర్పంచ్ పాడి ధారబాబు, చిట్టెంపాడు బూత్ వారా కొండలరావు, రీమల జగన్, పాడి వెంకటేష్, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## పెదవలస యువకుడికి అరుదైన గౌరవం

### ఉత్తమ పరిశోధకుడిగా సౌత్ కొరియా జాతీయ యూనివర్సిటీ నుంచి అవార్డు అందజేత

గూడెంకొత్తవీధి జనవరి 21 ప్రభాతవార్త



మండలంలో పెదవలస గ్రామానికి చెందిన షేక్ షాజహాన్ అనే యువకుడికి అరుదైన గౌరవం దక్కింది. సౌత్ కొరియాలోని జాతీయ యూనివర్సిటీ నుంచి అరుదైన అవార్డును అందజేశారు. తక్కువ ధరకే హైడ్రోజన్ ఉత్పత్తి చేయడంపై పరిశోధన చేస్తున్న ఆయన పరిశోధనకు సంబంధించిన ఆర్టికల్ ప్రఖ్యాత అడ్వాన్స్ ఎనర్జీ మెటీరియల్ జర్నల్‌లో ప్రస్తుతం ప్రచురితమైంది. దీంతో సౌత్ కొరియాలోని క్యుంగ్ పూక్ యూనివర్సిటీ ఉత్తమ పరిశోధకుడిగా మంగళవారం అవార్డు అందించింది. ఈ అవార్డు అందుకున్న షాజహాన్ పకృతికి హాని జరగకుండా హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు.అరుదైన గౌరవం దక్కిన ఆయనకు పలువురు మండల వాసులు అభినందనలు తెలిపారు.

### వాముగడ్డ గ్రామాన్ని సందర్శించి మృతి చెందిన పిల్లల కుటుంబాలను పరామర్శించిన

## జనసేన నాయకులు గొర్లె వీరవెంకట్, ఉల్లి సీతారాం



చింతపల్లి, జనవరి 21, ప్రభాతవార్త

గత పది రోజుల వ్యవధిలో వాముగడ్డ గ్రామం లో వరుసగా ముగ్గురు పసిపిల్లలు ప్రాణాలు కోల్పోవడం తెలిసిన విషయమే. అనారోగ్య కారణంగా ఒకరు ఊరిలోనే మరణించగా మరో ఇద్దరు పిల్లలు విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు వాముగడ్డ గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాలకు పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చి మరణాలకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.చింతపల్లి మండల. జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు, కిముడు, కృష్ణమూర్తి. సూర్ల, వీరేంద్ర. గాజుల,శ్రీను, యూత్ అధ్యక్షులు, కొర్ర కృష్ణ. సీనియర్ నాయకులు, పొట్టుకోరి. జయరాజ్. సీనియర్ నాయకులు. జీకే వీధి మండల నాయకులు. సోషల్ మీడియా ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్. సీనియర్ నాయకులు, కూడా మధు, యూత్ అధ్యక్షులు పాంగి చంటిబాబు పాల్గున్నారు.

## వైసీపీ సీనియర్ నాయకుడు కిముడు సింహాచలం పాడే మోసిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

చింతపల్లి జనవరి 21 ప్రభాతవార్త



చింతపల్లి మండలం అంజలి శనివారం గ్రామస్తుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కిముడు సింహాచలం అనారోగ్యంతో బాధపడుతు తుదిశ్వాస విడిచారు. ఈ మరణ వార్త విషయం తెలుసుకున్న పాడేరుశాసన సభ్యులు, అల్లూరి జిల్లా అధ్యక్షులు శ్రీ.మత్స్యరాస విశ్వేశ్వర రాజు అంజలి శనివారం గ్రామంలో వారి అంత్యక్రియల్లో పాల్గొని సింహాచలం పాడే మోసి పార్థివ దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. సింహాచలం కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కష్ట సమయంలో ఆదుకొనడానికి తానున్నానని భరోసా ఇచ్చారు. ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## గ్లో ఆధ్వర్యంలో ఈ నెల 22న మెగా రక్తదాన శిబిరం

**-యువత ముందుకు రావాలి: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, జనవరి 21 ప్రభాతవార్త**

తోటి ప్రాణాన్ని కాపాడుకునే అవకాశం మనం చేతుల్లోనే ఉందని, యువత అంతా చేయి చేయి కలుపుదామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు. పలాసలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆమె మీడియాతో మంగళవారం మాట్లాడారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని గ్లో ఆధ్వర్యంలో ఈ నెల 22న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక్కరు చేసిన రక్తదానంతో నలుగురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు శస్త్రచికిత్సలు, కొన్ని దీర్ఘకాల వ్యాధులైన తలసేమియా, లుకేమియా, హెమోర్జాతీయ సికిల్ సెల్ ఎనీమియ, డయాలసిస్ వంటి సమయాల్లో రక్తం, దాని ఉప పదార్థాల ఆవశ్యకత ఎంతో గొప్పదని వివరించారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఏడాదికి మూడు నుంచి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చుని వైద్యులు చెబుతున్నట్లు తెలిపారు. రక్తదానం ఆవశ్యకతను వివరిస్తూ స్వచ్ఛం సంస్థలు సమర్ధవంతమైన పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. పలాస నియోజకవర్గ వ్యాప్తంగా వెయ్యి యూనిట్ల రక్తాన్ని సేకరించే బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ఎటువంటి అపోహాలకు తావీయకుండా యువత రక్తదానానికి ముందుకు వచ్చి మానవత్వం చాటుకోవాలని పిలుపునిచ్చారు.

## అభివృద్ధికి చిరునామా జగనన్న

**కంచిలి, జనవరి 21 ప్రభాతవార్త**



అభివృద్ధికి చిరునామా గడిచిన జగనన్న పరిపాలన అని ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అన్నారు. మంగళవారం కంచిలి మండలం నువ్వాగడ పంచాయతీ నువ్వాగడ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ సబితా గోమాంగో, ఎంపీటీసీ భాగ్యవతి పండా ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం పంచాయతీ నిధులతో అమ్మవారి గుడి నుంచి రేకులవీధి కుమ్మరియా ఇంటి వరకు సుమారు 4.5 లక్షలతో 130 మీటర్ల రోడ్డు, 1.2 లక్షలతో తుట్టాసాయి శివాలయం సమీపంలో 30 మీటర్ల సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనపాల సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు రిషికేష్ భయ్యా, గొమాంగో నేల, బుయా, కుంబిసిమెట్టు, రాజేంద్ర గొమాంగో, బైలోడు, రైక, కోదండ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**కోటబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, ఎం.ప్రజ్ఞచైతన్యలు అన్నారు. మండలంలో గల ఊడికపాడు, యలమంచిలి గ్రామాల్లో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 84 గొర్రెలకు, 56 మేకలకు నట్టల నివారణ మందులు 1124 గొర్రెలకు, 47 మేకలకు అమ్మవారు టీకాలు, 732 కోళ్లలో కొక్కెర వ్యాధి నివారణ టీకాలు వేశారు. అలాగే అనారోగ్యంతో ఉన్న పశువులకు, 11 ఎదకు రాని ఆవులకు, 9 చూడి పశువులకు, 6 చూడి నిలవని పశువులకు గర్భస్థ పరీక్షలు చేశారు. గతంలో వేయని పశువులకు 19 జబ్బవాపు, 14 గొంతువాపు, 24 ముద్ద చర్మవ్యాధి, 9 గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు ఎస్.వెంకటరమణ, ఎన్.శోభ, గ్రామపెద్దలు రోణంకి లీలామోహన్, లచ్చయ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బూడిద తెగులకు నివారణ చర్యలు తప్పనిసరి

**కోటబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త**



రైతులు రబీ సీజన్‌లో సాగు చేస్తున్న మినప, పెసర పంటలకు సోకే బూడిద తెగుళ్ల నివారణకు ఒక గ్రాము కార్బన్‌డిజమ్ మందును ఒక లీటర్ నీటిలో కలిపి లేదా 2 మిల్లీలీటర్లు హెక్సాకనజోల్ మందును ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని స్థానిక వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు అన్నారు. ఆయన మంగళవారం మండలం వాండ్రాడ గ్రామంలో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బందితో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ బూడిద తెగులు విత్తనం వేసిన 35 రోజుల తర్వాత గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు వస్తుందని, ప్రస్తుతం వాతావరణం ఈ తెగులు వచ్చేందుకు అనుకూలంగా ఉందని రైతులు ఈ మందులను చల్లుకోవాలని ఆయన సూచించారు. వీఏఏ ఎస్.శివకుమార్, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రిషా హోండా షోరూం ప్రారంభం

**మంచి మోడల్స్‌తో ఆకట్టుకున్న ద్విచక్ర వాహనాలు**



**సోంపేట, జనవరి 21 ప్రభాతవార్త**

సోంపేట పట్టణంలో బిరుసువాడ కాలనీ సమీపంలో నూతనంగా ప్రారంభమైన త్రిషా హోండా షోరూం మంచి మోడల్ ద్విచక్ర వాహనాలతో వినియోగదారులకు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ మేరకు మంగళవారం బిరుసువాడ కాలనీ సమీపంలో ప్రారంభమైన త్రిషా హోండా అంటే స్థానికుల్లో మంచి గుర్తింపు ఉందని, ఈ గుర్తింపు, పేరును ఇలాగే కొనసాగాలంటే కస్టమర్లుకు మంచి సేవలు మరింతగా అందించాలని హోండా కంపెనీ రాష్ట్ర ఇన్‌చార్జ్ శరత్ ఉంద్రే తెలిపారు. సోంపేటలో అధునాతన సాంకేతికను జోడిస్తూ కస్టమర్లుకు మెరుగైన సేవలందించేందుకు గాను త్రిషా హోండా షోరూం సేల్స్, సర్వీస్ సెంటర్లను హోండా కంపెనీ రాష్ట్ర ఇన్‌చార్జ్ శరత్ ఉంద్రే, ఏరియా మేనేజర్ మంజునాధ్ పాటిల్, స్థానిక త్రిషా హోండా ఎండి డీఎన్ రావు, శరద్ అందర్ మంజునాధ్ పాటిల్ హోండా, శశిధర్ కమ్మర్ టూ వీలర్ ఇండియా మోటారు సైకిల్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కస్టమర్లును ఉద్దేశించి రాష్ట్ర బాధ్యులు శరత్ ఉంద్రే మాట్లాడుతూ సోంపేటలో త్రిషా హోండా నెంబర్ వన్ స్థానంలో నిలవడానికి కస్టమర్లకు అనుగుణంగా సేవలు అందించడంతో పాటు వారు కోరుకున్న ఫీచర్స్‌ను అందివ్వడమేనని చెప్పారు. నిన్నటి వేళ ఓబీడీ టూ బి అనే ద్విచక్ర వాహనాన్ని లాంఛ్ చేయడం జరిగిందని చెప్పారు. ఏరియా మేనేజర్ మంజునాధ్ పాటిల్ మాట్లాడుతూ సోంపేటలో నంబర్‌వన్‌గా త్రిషా హోండా సేవలందివ్వడంతో, సేల్స్‌లో కూడా ముందుంటుందని, టీమ్ వర్క్ వలనే సాధ్యపడిందని చెప్పారు. స్థానిక త్రిషా హోండా ఎండి డీ.ఎన్.రావు మాట్లాడుతూ గత 9 ఏళ్లుగా సోంపేటలో త్రిషా హోండా ద్వారా కస్టమర్లకు మంచి సేవలందిస్తున్నట్లు చెప్పారు. మెరుగైన సేవలందించేందుకు గాను అధునాతన టెక్నాలజీతో నూతనంగా సేవలందించేందుకు షోరూమ్‌లో సర్వీస్, సేల్స్, స్పేర్స్ విభాగాలను ప్రారంభించుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ హరిబాబు, నరేష్, సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.


## 'ఏషియన్ పెయింట్స్ 'వేర్ ది హార్ట్ ఈజ్'

**టెక్కలి, జనవరి 21 ప్రభాతవార్త**

బాలీవుడ్, సౌత్ ఇండియన్ ఫిల్మ్ స్టార్ రకుల్ ప్రీత్‌సింగ్, ఆమె భర్త, నటుడు, నిర్మాత జాకీ భగ్నానీతో కలిసి ఇటీవల ఏషియన్ పెయింట్స్ 'వేర్ ది హార్ట్ ఈజ్' తాజా ఎపిసోడ్‌లో అందంగా డిజైన్ చేసిన తమ ఇంటిని ఆవిష్కరించారు. గోధుమ రంగు టోన్స్తో డిజైన్ చేసిన ఈ ప్రత్యేక టూర్‌లో రకుల్, జాకీ తమ ప్రేమ, శాంతి, వ్యక్తిగత శైలిని ప్రతిబింబించే విధంగా నిర్మించారు. ఈ సందర్భంగా వీరు తమ ఆలోచనలను పంచుకున్నారు. బయట ఎంత కఠినమైన రోజు గడిపినా ఇంటికి రాగానే కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేను. అది ఎంతో రిలీఫ్‌గా ఉంటుంది. ముంబాయిలో ఒంటరిగా ఉండే దానిని. హైదరాబాద్‌లో మొదటి ఇంటిని తీసుకున్నప్పుడు ఒక రకమైన అనుభూతికి లోనయ్యాను.

## వైద్య శిబిరాలు రైతులకు ఎంతో ఉపయోగం

**ఆముదాలవలస, జనవరి 21 ప్రభాతవార్త**



గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా పాడి రైతులకు ఎంతో ఉపయోగముందని పశువైద్యాధికారి ఓంకార్ అన్నారు. మంగళవారం బెలమాం, శ్రీనివాస చార్యులపేట గ్రామాల్లో పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాల్లో పశువులు, మేకలు, గొర్రెలకు టీకాలు వేయడంతో పాటు గర్భకోశ వ్యాధులతో బాధ పడుతున్న పశువులకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నట్టల నివారణకు మందులు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నందున శిబిరాల వద్దకు పశువులను తీసుకువచ్చి రైతులు పశువైద్యసేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి వై.హేమలతతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ రెవెన్యూ కార్యాలయం వేరే చోటుకు తరలింపుపై రాజాంలో నిరసన సెగ

**రాజాం, జనవరి 21 ప్రభాతవార్త**

విద్యుత్ రెవెన్యూ కార్యాలయం విజయనగరానికి తరలించడంతో రాజాం పట్టణంలోని స్థానికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గతంలో రాజాం నియోజకవర్గం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కొనసాగేది జిల్లాల విభజన అనంతరం రాజాంను విజయనగరం జిల్లాలో విలీనం చేయడంతో ఈ సమస్య తలెత్తే పరిస్థితులు వచ్చాయంటూ స్థానికులు. వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. ఇక్కడున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయం విజయనగరం జిల్లా కేంద్రానికి తరలిస్తున్నట్లు తెలియడంతో ఒక్కసారిగా పట్టణంలో నిరసన సెగ మొదలయ్యింది. తక్షణమే ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ అలాగే విద్యుత్ అధికారులు, స్పందించి విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని రాజాంలోనే ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో స్థానిక విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ నిరసన సెగలో విద్యుత్ వినియోగదారులు, స్థానికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన

**ఆముదాలవలస, జనవరి 21 ప్రభాతవార్త**



ఆముదాలవలస నియోజకవర్గం పరిధిలో 22 రోడ్డు పనులకు 349.65లక్షల రూపాయల నిధులను ప్రభు త్వం కేటాయించినట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా చేసేందుకు రోడ్ల మరమ్మతుల కోసం ఈ నిధులు కేటాయిం చినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభు త్వం కృషి చేస్తోందన్నారు. ఈ నిధులు కేటాయించి నందుకు సహకరిం చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రోడ్లు, భవనాలశాఖ మంత్రి జనార్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## శతశాతం ఉత్తీర్ణత సాధించడమే మా లక్ష్యం



**రేగిడి, జనవరి 21 ప్రభాతవార్త**

విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడమే మా లక్ష్యమని విజయనగరం మన్యం ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త ఎస్.రూపావతి, ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావులు అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉంగరాడ మెట్ట సమీపంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల సంస్థ కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయనగరం మన్యం ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త ఎస్.రూపావతి అధ్యక్షతన వర్క్‌షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జేఎల్, పీజీటీలు 110 మంది రిసోర్స్ పర్సన్స్ ప్రతి సబ్జెక్టుకు ఇద్దర చొప్పున హాజరయ్యారని 10వ తరగతి ఇంటర్ విద్యార్థులు 100కు 100 శాతం రిజల్ట్ తీసుకొచ్చేందుకు ఈ వర్క్‌షాప్ నిర్వహణ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పబ్లిక్ పరీక్షలకు ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలి, విద్యార్థుల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత, క్రమశిక్షణ తదితర విషయాలపై తెలియపర్చడం జరుగుతుందని అలాగే ఈ వర్క్‌షాప్ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒక్కరోజు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు వందకు వంద శాతం రిజల్ట్ తీసుకు వచ్చే విధంగా ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులచే మెటీరియల్ తయారు చేయించి విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని ఈ మెటీరియల్ ద్వారా శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కోఆర్డినేటర్ రూపావతి తెలిపారు. పబ్లిక్ పరీక్షల్లో జిల్లా స్టేట్ ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజూ బాదం తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు

**గార, జనవరి 21 ప్రభాతవార్త**

ప్రతిరోజూ బాదం తినడం వల్ల ప్రధానమైన 8 ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని మ్యాక్స్ హెల్త్‌కేర్‌లో రీజినల్ హెడ్ డైటెటిక్స్ రితికా సమర్దర్ చెప్పారు. ఏటా జనవరి 23ను జాతీయ బాదం దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో బాదంను చేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఇది వెల్లడిస్తుందన్నారు. 200 కంటే ఎక్కువ ప్రచురించబడిన శాస్త్రీయ అధ్యయనాలు కాలిఫోర్నియా బాదం ప్రాముఖ్యతను వెల్లడించాయన్నారు. కాలిఫోర్నియా బాదం, మెగ్నీషియం, ప్రోటీన్, రిబోఫ్లేవిన్, జింక్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు మరిన్నింటితో సహా 15 ముఖ్యమైన పోషకాలకు మూలం అని ఈ పోషకాలు మొత్తం ఆరోగ్యంకు దోహదం చేస్తాయన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

**సీతంపేట, జనవరి 21 ప్రభాతవార్త**



వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై అమ్మన్నరావు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక వారపు సంత వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## 'బాలకృష్ణాపురం భూవివాదంలో నా ప్రమేయం లేదు'



**ఇచ్ఛాపురం, జనవరి 21 ప్రభాతవార్త**

బాలకృష్ణాపురం భూవివాదంలో తన ప్రమేయం లేదని గ్రామానికి చెందిన కోట రామారావు చెప్పారు. గతంలో రియల్ ఎస్టేట్ బ్రోకర్ ద్వారా విశాఖపట్నంకు చెందిన కండ్రేగుల సంజయ్‌కుమార్ అనే వ్యక్తి మునిభద్ర గ్రామంలో భూముల కొనుగోలుకు సంప్రదించారని గ్రామ పురాతన నీలకంఠేశ్వరాలయం జీర్ణోద్దరణకు ఒప్పుకోవడంతో రైతులు భూములు అందించేందుకు ముందుకొచ్చారని కృష్ణ అనే వ్యక్తి ద్వారా పనులు ప్రారంభించి అగ్రిమెంట్ చేయడం జరిగిందని చెప్పారు. అదే సమయంలో బాలకృష్ణాపురంనకు చెందిన రైతులు కూడా అగ్రిమెంట్ చేశారని చెప్పారు. కాని ప్రస్తుతం ఇలా ప్లేటు ఫిరాయించి ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలియదని చెప్పారు.

## నియోజకవర్గంలో ఆసుపత్రులను అభివృద్ధి చేయండి

**ఇచ్ఛాపురం, జనవరి 21 ప్రభాతవార్త**



నియోజకవర్గంలో ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.పి కృష్ణబాబుకు సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, సహాయక సిబ్బంది కొరత ఉందని, జనరేటర్ అందుబాటులో లేదని, ఆక్సిజన్ ప్లాంట్ పూర్తి చేయాలని కోరారు. బారువలో నాబార్డు నిధులతో నిర్మించిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు చివరిదశలో ఉన్నాయని ఇది పూర్తయితే తీర ప్రాంత గ్రామాలకు మేలు జరుగుతుందని చెప్పారు. కవిటి, సోంపేటలలో డయాలసిస్ కేంద్రాలు సరిపోవడం లేదని ఇచ్ఛాపురం, బారువలలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## సస్యరక్షణ పద్ధతులపై అవగాహన



**జలుమూరు, జనవరి 21 ప్రభాతవార్త**

పర్లాం, తిమడాం రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రబీ పంటలైన పెసర, మినుము, మొక్కజొన్న, వేరుశనగ పంటలలో సస్యరక్షణ పద్ధతులపై, రబీ పంట నమోదు గూర్చి, వేరుశనగలో జిప్సం ఉపయోగాలు గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మినుము పంట పొలాలను పరిశీలించి సస్యరక్షణ చర్యలు, ఎన్‌పికె పోషకాలు పిచికారి చేపట్టాలని సూచించడం జరిగింది.

## బొడ్డపాడులో ఉచిత పశు వైద్యశిబిరం

**జలుమూరు, జనవరి 21 ప్రభాతవార్త**




జలుమూరు మండలంలో ఉచిత పశువైద్య శిబిరంను బొడ్డపాడు గ్రామంలో మంగళవారం అచ్యుతాపురం పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ నిర్వహించారు. డీవార్మింగ్ బారిన పడిన 25 పశువులకు వైద్యం చేశారు. 120 గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అపరాల పంటకు సస్యరక్షణ చర్యలు అవసరం

**ఆముదాలవలస, జనవరి 21 ప్రభాతవార్త**




అపరాల పంటకు తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆముదాలవలస మండలం నెల్లిపర్తి, తురకపేట, వెదుర్లవలస, కట్టాచార్యులపేట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందజేశారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. రైతులు పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలను పాటించాలని తెలిపారు. అనంతరం పంట పొలాలను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవికి న్యాయంతో పాటు గౌరవాన్ని తీసుకు వస్తా : సిరిపురం



**కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త**

సాధారణ కార్యకర్త నుంచి అంచలంచెలుగా ఎదిగిన తనకు భాజపా జిల్లా అధ్యక్షులుగా లభించిన అవకాశాన్ని కార్యకర్తల కోసం, పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తూ పని చేస్తానని ఆయన అన్నారు. భాజపా పార్టీ అప్పగించిన పదవికి న్యాయంతో పాటు గౌరవాన్ని తెస్తానని ఈ సందర్భంగా సిరిపురం అన్నారు. బిజెపిలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని అందుకు చాయ్‌వాలా నుంచి దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన నరేంద్రమోడీయే ఇందుకు తార్కానం అని ఆయన అన్నారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి, ఎన్నుకున్న గ్రామ, మండల, జిల్లా నాయకులకు ఈ సందర్భంగా సిరిపురం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్లును ఆవిష్కరించిన లోతుగెడ్డ

**కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 31 వరకు నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తెదేపా నేత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు అన్నారు. మండల కేంద్రం కొత్తూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లును, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో పశుఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ఈ శిబిరాల ద్వారా పశువైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. పశుసంపద కలిగిన దేశం ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉంటుందని అందుకే అందరూ పశువులను ఎక్కువగా పెంచాలని వాటి పట్ల భక్తిభావం, స్నేహభావం కలిగి ఉండాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీవరప్రసాదరావుతో పాటు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణరావు, మండల వెటర్నరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తజనం



**మక్కువ, జనవరి 21 ప్రభాతవార్త :**

శంబర పోలమాంబ అమ్మవారిని దర్శించు కునేందుకు భక్తులు పెద్ద ఎత్తున మంగళవారం తరలివచ్చారు. సంక్రాంతి మరుసటి వారు జరగాల్సిన పోలమాంబ జాతర ఈ నెల 27, 28,29 తేదీలలో జరగడంతో ముందుస్తుగానే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్‌లలో బారులు తీరారు. దూర ప్రాంతానికి చెందిన భక్తులు మందుస్తుగానే మొక్కులు అమ్మవారికి చెల్లించుకున్నారు.

## శివనామ స్మరణ కార్యక్రమానికి రూ.50వేలు విరాళం

**జైత్ర కనష్ట్రక్షన్స్ అధినేత ఆల్తి శ్రీనివాసరావు ఉదారత**



**నెల్లిమర్ల, జనవరి 21 ప్రభాతవార్త**

మండలంలోని సారిపల్లిలోని శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయంలో తలపెట్టిన సప్త సప్తాహ కార్య క్రమంలో భాగంగా 50 రోజుల పాటు జరుగునున్న శివనామస్మరణ కార్యక్రమానికి నెల్లిమర్ల టిడిపి నాయకుడు, విజయనగరం జైత్ర కన ష్ట్రక్షన్స్ అధినేత ఆల్తి శ్రీనివాసరావు 50వేల రూపాయిలను విరాళంగా ప్రకటించి ఈ మొత్తాన్ని మంగళవారం ఆ కార్యక్రమం నిర్వహణ కమిటి ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటి ప్రతినిధులు శ్రీనివాసరావు ను అభినందించారు.

## కోటి దాటిన టిడిపి సభ్యత్వం -పార్టీ నాయకుల సంబరం



**నెల్లిమర్ల,జనవరి 21 ప్రభాతవార్త**

రాష్ట్రంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కోటి దాటిన సందర్భాన్ని పురస్కరిం చుకుని విజయనగరంలో మంగళవారం నిర్వ హించిన కార్యక్రమంలో టిడిపి మహిళా నాయ కులు సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత పరస్పరం కేక్ లు తినిపించుకుని వేడుకలు చేసుకున్నారు.

## ఎపి ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి దాతలు కృషిచేయాలి

**-ఎపి ఆశ్రమపాఠశాల కార్యదర్శి వివన్ మస్తానయ్య**

**బొబ్బిలి, జనవరి 21, ప్రభాతవార్త**

ఎపి ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి ధాతలు సాయం కావాలిఅని రాష్ట్ర గురుకు విద్యాలయ సంస్థ కార్యదర్శివిఎన్. మస్తానయ్య పిలుపు నిచ్చారు.మంగళవారం స్థానిక ఎపి గురుకుల బాలుర పాఠశాలలోసైన్సు ల్యాబ్, ప్లేగ్రౌండ్ అభివృద్ధి పనులు పరిశీలించడానికి విచ్చేసిన సందర్భంగా పనులు పరిశీలించి అనంతరం విలేకర్లతో మాట్లాడారు.నాడు నందమూరితారక రామారావుచేత ప్రారంభించబడ్డ (40)సం.లు అయిన వీటిపై పట్టించుకొన్న ధాఖాకలాలు కనిపించలేదన్నప్రశ్నకు ప్రభుత్వం నుంచి కొద్ది మొత్తంలో నిధులు వస్తున్నాయి అని సమాదానం ఇస్తున్నామన్నారు. దీనినికి పాఠశాలపూర్వవిద్యార్ధులు, లేక ధార్మికులు దీనిపై దృష్టి పెట్టాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రస్థాయిలో జూనియర్ కళాశాలకు చిత్తూరు జిల్లా పీలేరు, కలికిరి నందు ప్రతిపాధనలు పంపామన్నారు. బొబ్బిలి కూడా ప్రతిపాధనలు ప్రభుత్వంకు నివేదిస్థామని అన్నారు. రాష్ట్రస్థాయిలో రూ.1.90కోట్లుతో ఒక్కపాఠశాలకు ప్రతిపాదనలు అందజేస్తూన్నామని అన్నారు. ఏపి బాలుర ఆశ్రమపాఠశాలలు 50, జూనియర్10, డిగ్రీకళాశాల 1 నడుస్తూందని అన్నారు. మెగాడిఎస్సీలో 190మంది ప్రతిపాధనలు అందజేసామని అన్నారు.ప్రిన్సిపల్స్ 11 మందనిని,పిజిటి53మందిని టిజిటికి120మంది, పిఇటికి 3మందికి ప్రతిపాదనలు అందజేస్తామన్నారు. 855 సమగ్రశిక్షా ద్వారా రాష్ట్రస్థాలయిలో ప్రోజెక్టుగా 450కోట్లురూపాయులు నిదులు మంజూరి అయ్యాయని అన్నారు.4సంవత్సరాలకు 14వందకోట్లురూపాయులు ప్లేగ్రౌండ్‌కు,సైన్స్ ల్యాబలకు మంజూరి చేస్తారని అన్నారు. బొబ్బిలి ఆశ్రమ పాఠశాలకు ప్రహరిలేకపోవడంతో వాచ్‌మెన్ నానాఅవస్థలు పడుచున్నానని కార్యదర్శిముందు ఉద్వేగభరితం అవవ్వడంతో కార్యదర్శి వీటికి వెంటనే ప్రతిపాధనలు పెట్టాలని అదేశించారు. ప్రిన్సిపల్ రఘునాధరావుకు మీరు ఎక్కడ నివాసం ఉంటున్నారు. పాఠశాలలో సక్రమంగా పనిచేస్తున్నారలేదని సున్నితంగా మందలించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్‌డాక్టర్ రఘునాధరావు, ఏపిసి శ్రీనివాసరావు, ఎఒ బి కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నేతృత్వంలో రాజకీయ పరిపాలన

## జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి

కూటమి నేతృత్వంలో జిల్లాలో రాజకీయ పరిపాలన సాగుతోందని జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) విమర్శించారు. కూటమికి చెందిన ప్రజా ప్రతినిధులు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆక్షేపించారు. మంగళవారం జెడ్పీలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం నిర్వీర్యమైపోయిందని ఆరోపించారు. ఇందుకు వేపాడ మండలంలోని బానాదిలో చోటు చేసుకున్న సంఘటనే ఉదాహరణ అని ఆయనన్నారు. బానాదిలో గత ప్రభుత్వం నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రంలో ఫర్నిచర్‌ను ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలించుకుపోయి ప్రైవేట్ భవనంలో ఉంచారని మజ్జి శ్రీనివాసరావు ఆరోపించారు. ఇంత జరుగుతుంటే జిల్లా కలెక్టర్ ఏం చేస్తున్నారని, అధికారులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. బానాదిలో ఒక మహిళా సర్పంచిగా ఉన్నారని, మహిళా ప్రజా ప్రతినిధికి కూటమి ఇచ్చే గౌరవం ఇదేనా అని నిలదీశారు. టీడీపీ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కోళ్ళ లలితకుమారి ప్రవర్తించే తీరు ఇదేనా అని కూడా మజ్జి శ్రీనివాసరావు ప్రశ్నించారు. వచ్చే సోమవారం నాటికి బానాదిలో యథా స్థితి ఉంచే సరేనని లేని పక్షంలో ప్రతిపక్ష పార్టీగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా -కిమిడి నాగార్జున

విజయనగరం, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి



ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా లభించిందని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను పునరుజ్జీవింప చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తోందని తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ తనపై ఉన్న కేసులు తొలగించాలని, కావాలంటే రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని ఢిల్లీ వెళ్ళి వచ్చేవాడని ఆక్షేపించారు. కానీ ప్రస్తుత సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్తే వచ్చినప్పుడల్లా కేంద్రం గుడ్ న్యూస్ చెబుతూనే ఉందని నాగార్జున అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చెయ్యాలని, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా రక్షించుకోవాలో అని చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది, నేడు తీవ్ర సంక్షోభం నుంచి ప్లాంట్‌ను గట్టెక్కించింది చంద్రబాబేనని చెబుతూ విశాఖ ఉక్కు గురించి వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వినే పరిస్థితుల్లో ఎవరూ లేరని నాగార్జున పేర్కొన్నారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, బొద్దల నరసింగరావు, ప్రసాదుల ప్రసాద్, భరత్ తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



# బంగ్లాలో ఆత్మీయ సమావేశం

విజయనగరం, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి

కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు బంగ్లాలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలతో పాటు పార్టీకి సంబంధించిన పలు అంశాలపై ఇష్టాగోష్టిగా చర్చించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వేడుకగా టీడీపీ సర్వ సభ్య సమావేశం

విజయనగరం, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన జిల్లా టీడీపీ సర్వ సభ్య సమావేశం వేడుక వాతావరణంలో జరిగింది. విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనితతో పాటు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిణామాలతో పాటు పార్టీకి చెందిన విధి విధానాలను వివరించారు. పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని అధిగమించాలని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజుతో పాటు పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్లే ్యలు, నాయకులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రహదారి భద్రత మనందరి బాధ్యత ఎం.వి.ఐ



సాలూరు, జనవరి 21 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై 2025 రహదారి భద్రత మాసోత్స వాలలో భాగంగా జిల్లా కలెక్టర్ అలాగే రవాణాశాఖాధికారి ఆదేశాల మేరకు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.వి.ఎస్.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీపై శ్రద్ధ వహించడి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రి వాహనదారుడు జాగ్రత్తలు పాటించి ప్రయాణం చేయాలన్నారు. బైకుపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ఇంకా కారులో ప్రయాణం చేసినప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. అంతేకాకుండా లైసెన్స్ లేకుండా ఏ వాహనం నడపరాదని అది చట్టపరంగా నేరమని పలు సూచనలు చేశారు. రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రసాబాసగా మండల సర్వసభ్య సమావేశం

బలిజిపేట, జనవరి 21 ప్రభాతవార్త :



మండలంలోని మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం మండల సర్వసభ్యసమావేశం ఎంపిడివో విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి మండల తహశీల్దార్ రత్నకుమారి దుమ్మాకొట్టారని మండల ఎంపిపి గుడివాడ నాగమణి, జడ్పీటీసీ సభ్యుడు అలజంగి రవికుమారు పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయాధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ నెలలో జరగిన తుఫాన్ వల్ల పెసర, మినుము పంటలకు బారీ నష్టం జరిగిందని పంటల బీమా వరిస్తుందా లేదని అడుగుగా పంట నష్టం 30 శాతం కంటే ఎక్కువైతే పంటల బీమా వరిస్తుందని తెలిపారు. రెవెన్యూశాఖ తరపున ఆర్.ఐ మాట్లాడుతుండగా తహశీల్దార్ రత్నకుమారి ఈ సమావేశానికి ఎందుకు హాజరు కాలేదని ఎంపిటిసి సభ్యుడు సాంబమూర్తి అడుగుగా కలెక్టర్ ఆఫీస్‌కు పనిమీద వెళ్ళారని ఆర్.ఐ సమాధనమిచ్చారు. కాగా పెద్దింపేట సర్పంచ్ జయప్రకాష్ గత సమావేశానికి హాజరు కాలేదని ఇప్పుడు కూడా హాజరు కాలేదని గత నెలలో రెవెన్యూ సదస్సులు మండలంలో జరుగుతున్నప్పటికీ ప్రొటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు ఎంపిటిసి, జడ్పీటీసీ సర్పం చ్‌లకు సమాచారం ఇవ్వలేదని తెలిపారు. ఈ గ్రామాలలో ఉన్న టీడీపీ నాయకులతో రెవెన్యూ సదస్సు లు జరిపారని దీనికోసం ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తారని రాలేదన్నారు. విద్యాశాఖ అధికారి సామల సింహాచలం, పశువైద్య అధికారి డాక్టర్ గణేష్, బలిజిపేట పిహెచ్‌సి డాక్టర్లు మాట్లాడుతూ పిఆర్‌జెఈ అంబేడ్కర్ గృహ నిర్మాణశాఖ అధికారులు గుల్ల దివాకర్ సంబందించిన అవసరమైన అంశాలపై మాట్లా డారు. వివిధ శాఖాధికారులు వైస్ ఎంపిపి వెలిది సాయిరాం, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి పాల్గొన్నారు.

# వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామునాయుడు

వేపాడ, జనవరి 21 ప్రభాతవార్త :



విజయనగరం జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వేపాడ మండలం చినగుడిపాల గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడును నియమిస్తూ మంగళవారం రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లగుడు గోవిందరావు నియామకపత్రం అందజేశారు. మండల కేంద్రం వేపాడలో ఏర్పాటు చేసిన వెలమ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో వెలమ సామాజిక వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి విశేష సేవలు అందిస్తున్న రామునాయుడును వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసి నియామక పత్రం అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో వెలమ సామాజిక వర్గానికి చంఎదిన శాసనసభ్యుడికి గత ప్రభుత్వం మాదిరిగా ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టి వెలమ సామాజిక వర్గానికి తగు ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల నుంచి వెనుకబడి ఉన్న వెలమ సామాజిక వర్గాన్ని బీసీ డి జాబితా నుంచి బీసీఏ జాబితాలోకి చేర్చాలని అనేక పర్యాయాలు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కాగా వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యఓఉడు లగుడు గోవిందరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బోజంకి రామునాయుడు అన్నారు.



# అదుపులోనే అతిసారం

కురుపాం, జనవరి 21 ప్రభాతవార్త

ఇటీవల మారిన వాతావరణంలో మార్పులు తాగునీటి కలుషితమవుతున్నా కారణంగా అతిసార వ్యాధితో పదుల సంఖ్యలో రోగాలు బారిన పడి పలుచోట్ల వైద్యం పొందుతున్నారు. మంగళవారం ఈ విషయం తెలుసుకున్న ఎంపిడివో జి.ఉమామహేశ్వరి గాంధీనగర్‌లో పారిశుద్ధ్య పనులు పరిశీలించి పైప్‌లైన్ లీక్‌లను పరిశీలించారు. రావాడ రామభద్రపురం వైద్యులు శివ్వాలవీధిలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గతంలో కురుపాం మేజర్ పంచాయతీలో ప్రబలిన అతిసార వ్యాధి కారణంగా వందల మంది వాంతులు విరోచనాలతో ఏక కాలంలో బాధపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి గతవారం రోజులుగా వరుసగా అతిసార వ్యాధి లక్షణాలు గల కేసులు నమోదు తెలుసుకుని మంగళవారం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి 23 కేసులు కేసుషీట్లు జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ బాస్కరరావు పరిశీలించారు. సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి డాక్టర సునీల్‌తో మాట్లాడుతూ కేసులు వ్యాధి తీవ్రత అడిగి తెలుసుకున్నారు. కేసులు అదుపులో ఉన్నప్పటికీ ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కాచి చల్లార్చిన నీరు తాగాలని వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోజు వారి ఇంటింటికి సర్వే, వైద్య శిబిరాలు నిర్వహణ ప్రజలకు అవగాహన పెంచటంపై రావాడ రామబద్రపురం, డాక్టర్ శంకరరావుకు ఆదేశించారు. గాంధీనగర్‌లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ఎంపిడివో జి. ఉమామహేశ్వరి, జిల్లా అదనపు వైద్య అధికారి డాక్టర్ వినోద్, ఎపిడమిక్ సెల్ డాక్టర్ శ్రీధర్‌లతో కలిసి పరిశీలించారు.

# విశాఖస్టీల్ ప్లాంట్ వివరాలు తెలిపిన ఎమ్మెల్యే

బొబ్బిలి, జనవరి 21 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఫలితంగా ఆర్థికసాయం 11.440 కోట్లు కేంద్రం ప్రకటించిందని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. మంగళవారం ఆయన తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు చంద్రబాబు నాయుడుకు తెలపాలన్నారు. ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగా ఉత్తరాంధ్రకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిహారం మన విశాఖ ఉక్కు కర్మగారమన్నారు. అటువంటి సంస్థ అభివీద్ధి ఎన్డీమే ప్రభుత్వం తమ పూర్తి సహాయసహకారాలు అందిస్తుందన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎం.పి భరత్ తదితరులు కలిసి స్టీల్‌ప్లాంట్ అభివృద్ధికి కావాల్సిన నిధులు వివరించగా కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద ఐదు వందల కోట్లు ముడిసరుకు సంబందించిన చెల్లి ంపు కోసం రూ.1150 కోట్లును రెండు విడతల్లో విడుదల చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం ఎంత దుష్ప్రచారం చేసినా కూడా వాస్తవాలను దాచలేరని, ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.

# మాజీ ఎమ్మెల్సీకి మాతృ వియోగం

పార్వతీపురం, జనవరి 21 ప్రభాతవార్త :



కర్షక మహర్షి ఆసుపత్రి అధినేత డాక్టర్ ద్వారపు రెడ్డి రామ్మోహనరావు, అధికార పార్టీ అధికార ప్రతి నిధి ద్వారపురెడ్డి జగదీష్ మాతృమూర్తి ద్వారపురెడ్డి సావిత్రమ్మ మంగళవారం ఉదయం స్వర్గస్తులు కాగా స్థానిక నాయకులు ద్వారా విషాదకర వార్త తెలుసు కున్న పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు విశాఖపట్నం నుంచి నేరుగా విచ్చేసి మాజీ ఎమ్మెల్సీ నివాసం వద్ద పార్థీవ దేహానికి పూలమాలలు వేసి అశ్రునివాళి అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

# నేటి నుంచి వికలాంగుల పింఛన్‌పై విచారణ



మక్కువ, జనవరి 21 ప్రభాతవార్త :

మండలంలోని నేటి నుంచి వికలాంగుల పింఛనులపై విచారణ జరుగుతుందని ఎంపిడివో డి.డి స్వరూపరాణి తెలిపారు. మొదటి విడతగా 197 దృష్టి లోపం, 683 అంగవైకల్యం మొత్తం 880 వికలాంగుల పెన్షన్లపై విచారణ జరుగుతుందన్నారు. ఈ పింఛన్లపై విచారణ జరిగేటప్పుడు పింఛన్‌దారులు తప్పక హాజరవ్వాల్సిందిగా ఆమె సూచించారు.

# 400 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ

చీపురుపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :



చీపురుపల్లి మండల పత్తికాయవలస, పాలవలస గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించి పశువైద్య శిబిరంలో 46 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందని పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.శారద తెలిపారు. ఈ మేరకు శిబిరంలో 108 పశువులకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. అదేవిధంగా 36 పశువులకు గర్బవ్యాధి నిరోధక చికిత్సలు నిర్వహించి మందులు అందజేయడం జరిగిందని ఆమె వివరించారు. గ్రామంలో గల రెండు వందల గొర్రెలకు వంద మేకలకు గోట్‌ఫాక్స్ వ్యాక్తిన్లు వేశామన్నారు. సుమారు 2500 కోళ్ళకు కూడా వ్యాధి నివారణ కోసం వ్యాక్సిన్ వేయడం జరగిందని దీని ద్వారా 72 మంది రైతులకు లబ్ధి చేకూరాలని ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సంచార వాహన సిబ్బంది డాక్టర్ వినీషాతో పాటు వైద్య సిబ్బంది ఎల్.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు



రామభద్రపురం, జనవరి 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి ఇయంత్రణ పథకం సౌజన్యంతో ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశాల మేరకు మండల పరిధి లోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ హిరణ్య తెలిపారు. ఈ ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాలతో పాటు పశువుల రోగాల నివారణపై, పశుపోషకులకు అవగాహన కల్పించడం వంటి ఉంటాయని తెలిపారు. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెల్నెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మాణం

గరుగుబిల్లి, జనవరి 21 ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలను నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి. పైడితల్లి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. గ్రామ సచివాలయాలు లేని చోట గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మాణం నిమిత్తం గ్రామ పంచాయతీల నుంచి అవసరమైన తీర్మానాలను తక్షణమే గ్రామ పంచాయతీ క్యాదర్శులు అందజేయాల్సి ఉందని ఎంపిడివో పైడితల్లి వెల్లడించారు. బురద వెంకటాపురం, మరుపెంట, కొత్తపల్లి, చిలకాం, లఖనాపురం, దళాయివలస, కొంకిడివరం, పెదగుడబ, గ్రామ పంచాయతీల్లో పక్కా భవనాలను నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పక్కా భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రెవెన్యూ అధికారులు దా ్వరా సేకరించడం జరుగుతుందని ఎంపిడివొ పైడితల్లి పేర్కొన్నారు.

# ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో కాపీ తోటలను పరిశీలించిన వెలుగు సిబ్బంది

పాచిపెంట, జనవరి 21 ప్రభాతవార్త :



మండలంలో ఏజెన్సీ ప్రాంతమైన సతాబి, తంగలాం గిరిజనులు సాగుచేస్తున్న కాఫీ తోటలను మంగళవారం పాచిపెంట వెలుగు సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వెలుగు సిసిలు సమావేశం ఏర్పాటు చేశారు. ఒక్కొక్క గిరిజన రైతు కాఫీతోటలో ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారు. ఎంత ఆదాయం వస్తుంది, ఏ విధంగా ప్రభుత్వం నుంచి సహకారం అందంచాలి, ఎక్కడ అమ్ముతున్నారు అన్న వివరాలను కాఫీ సాగు చేస్తున్న రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి ఏవిధమైన సహకారం ఎంతమంది రైతులు కావాలని రైతులను అడిగారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు ఏజెన్సీలో గల కాఫీ తోటలు రైతులను సిసిలు పి.రామకృష్ణ, కె.ఆనందరావు, కె.బాస్కరరావు, ఆర్.రాములు పరిశీలించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# పశువైద్య శిబిరాలతోనే పాడి రైతులకు మేలు

దత్తిరాజేరు, జనవరి 21 ప్రభాతవార్త



దత్తిరాజేరు పశువైద్య శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని పశువైద్యాధికారులు అవినాష్ దినేష్‌కుమార్ అన్నారు. మండలంలోని పాచలవలస, కొత్తవలస గ్రామంలో పశువైద్య శిబిరాలను మంగళవారం నిర్వహించారు. పశువైద్యాధికారి అవి నాష్ ఆధ్వర్యంలో 40 పశువులకు గర్భకోస వ్యాధులకు చికిత్సలు అందించడం జరిగిందన్నారు. 30 పశువులకు సాధారణ చికిత్స అందించడం జరిగిందన్నారు. 200 గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశామన్నారు. మేకలకు కోళ్ళకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులందరూ వైద్య శిబిరాలను పశువులను తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామ పెద్దలు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీరాముని తీర్థ మహోత్సవం

కొత్తవలస, జనవరి 21 ప్రభాతవార్త :

కొత్తవలసలో శ్రీ రాముల తీర్థ మహోత్స వం సందర్భంగా నాలుగు వాలీబాల్ క్రీడ ఘనంగా జరిగింది. కొత్తవలస ఎస్.సి కాలనీ సీనియర్ వాలీబాల్ సభ్యుడు ఈ టోర్నమెంటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా కంపెనీ సౌజన్యంతో విజలయక్ష్మి, మూర్తి సహకారంతో వైభవ్ టాటా కంపెనీ ఇన్‌చార్జి టోర్నమెంటును నిర్వహించారు. మొదటి బహుమతి గులి ్లపల్లి, రెండో బహుమతి విజయనగరం, మూడవ బహుమతి ఎస్.కె వాలీబల్ అకాడమీ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ రామస్వామి, ఎంపిపి గోపమ్మ, మాజీ ఎంపిపి గొరపల్లి శివ, మాజీ సర్పంచ్ గొరపల్లి రాము, అలాగే స్టేట్ సెక్రటరీ భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ తెలుగు వైద్య ఆరోగ్య సంఘాల క్యాలెంటర్ ఆవిష్కరణ



పార్వతీపురం, జనవరి 21 ప్రభాతవార్త :

మంగళవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏపీ తెలుగు నాడు వైద్య ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాస్కరరావు నోడల్ అధికారి డాక్టర్ వినోద్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ భవాని, పార్వతీపురం మండల జిల్లా ప్రెసిడెంట్ జి.నారాయణరావు, సెక్రటరీ జి.తిరుపతిరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం.రత్నం ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు రమణ, ఆకులు మురళి, మక్కువ శ్రీనివాసరావు, ప్రకాష్, భూషణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరినాట్లలో మెళకువలు పాటించాలి

పాచిపెంట, జనవరి 21 ప్రభాతవార్త :



వరి పంట నాటేటప్పుడు చిన్న చిన్న మేలుకోవలను పాటించడం ద్వారా కనీసం రెండు క్వింటాళ్ళ అదనపు దిగుబడి పొందవచ్చుని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో మంగళవారం కోస్టువలస గ్రామం లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రం నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దమ్ము చేసిన పదవ వారం రోజుల తరువాత మళ్ళీ పంట దమ్ము చేయడం ద్వారా కలుపు నివారించకోవచ్చని అలాగే నాటేటప్పుడు బురద పదును మాత్రమే ఉంచి ఒకటి లేదా రెండు మొనలు పైపైన మాత్రమే నాటుకోవాలని 20 రోజులు ఉండేటట్లు చూసుకోవాని ఈ మెళకువలు పాటించడం ద్వారా కనీసం రెండు గంటల అదనపు దిగుబడి పొందవచ్చని తెలిపారు. అలాగే దమ్ములో తప్పనిసరిగా డిఎపి ఎరువుతో పాటుగా పోటాష్ ఎరువు 15 కేజీలు యూరియా 17 కేజిలు కలిపి వేసుకోవాలని దమ్ములో పోటాష్ వేయడం ద్వారా పంటకు చీడపీడలను తట్టుకునే గుణం పెరుగుతుందని తెలిపారు. అలాగే వేసిన పంటను రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేయించుకోవాలని ఎక్కువ నీరు పెట్టకుండా రెండు అంగుళాలకు మించకుండా నీరు ఉండేటట్లు చూసుకోవాలని తద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందించవచ్చని సూచించారు. అనంతరం కేసలి గ్రామంలో గులి పద్ధతిలో పండిస్తున్న చోడి పంటకు ద్రువజీవమృతాన్ని నీటి ద్వారా పారించారు.

# చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

## ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, జనవరి 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా కలిగిందని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మంగళవారం ఆయన నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. ఉత్తరాంధ్రకే కాక యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉకు ్క పరిశ్రమ అని పేర్కొనాన. వేలాది మంది తెలుగోళ్లు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంటు అని అన్నారు. ఈ పరిశ్రమ పునరుజ్జీవానికి ఎన్‌డిఎ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని అన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కేవలం తన కేసుల విషయంలో మాత్ర మే డిల్లీ వెళ్లేవారని బంగార్రాజు విమ ర్శించారు. జగన్‌కు భిన్నంగా చంద్ర బాబునాయుడు కేవ లం ఎపి అభివృద్ధి కోసమే డిల్లీ వెళ్తున్నా రని అన్నారు. చంద్ర బాబునాయుడి ఢిల్లీ పర్యటన జరిగిన ప్రతి సారీ రాష్ట్రానికి శుభ వార్తలే తెస్తున్నారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు కేంద్రం 11వేల 440 కోట్ల ఆర్థిక ప్యాకేజిని ప్రకటించిన విష యాన్ని బంగార్రాజు గుర్తు చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేసేందుకు జగన్ ప్రయత్నిస్తే, పరిశ్రమను పరి రక్షిం చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని బంగా రాజు అన్నా రు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా కారణంగా విశాఖ ఉక్కు అప్పుల్లో కూరుకుపోయిందని బంగార్రాజు విమ ర్శించారు. తప్పుడు కూతలతో వైసిపి ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాట లను వినే పరిస్థితుల్లో ప్రజలులేరని బంగా రాజు అన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda 117
రింగ్ రోడ్డు బ్రాంచ్
సాయిరాం టిఫిన్స్ ప్రక్కన, విజయనగరం-535002. ఫోన్: 08922-232714, 232715, మొబైల్: 7995565170, ఇ-మెయిల్: rinviz@bankofbaroda.co.in

టు:
1. శ్రీ. నరమామిడి వెంకట పార్వతి నందకిషోర్ (ఋణగ్రహీత), తండ్రి: ఎస్. అప్పయ్య, ఫ్లాట్ నెం.303, బృందావన్ అపార్ట్‌మెంట్స్, గుంటూరు వారి వీధి, కొత్తపేట, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535001.
2. శ్రీ. నరమామిడి ప్రభు నందన్ (సహ-ఋణగ్రహీత), తండ్రి: వెంకట పి.ఎన్. కిషోర్, ఫ్లాట్ నెం.303, బృందావన్ అపార్ట్‌మెంట్స్, గుంటూరు వారి వీధి, కొత్తపేట, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535001.
డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసీ చట్టం, 2002 నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద నిర్దేశించిన 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసు.

మీ అందరికీ తెలిసినట్లుగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, రింగ్ రోడ్డు బ్రాంచ్ తరుపున రింగ్ రోడ్డు బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా నేను సంబంధిత ఋణ ఖాతాలలో క్రింద పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని కోరుతూ దిగువ తెలిపిన సంబంధిత ఋణగ్రహీత/తనఖాదారు మరియు హామీదారులకు దిగువ తేదీలో డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది.

తదనంతరం, బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెల్లించవలసిన బకాయిని చెల్లించుటలో మీరు విఫలమైనందున బ్యాంక్ ఆఫ్ బరోడా తరుపున రింగ్ రోడ్డు బ్రాంచ్ అధీకృత అధికారి గారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు తనఖా ఆస్తులను లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఆ స్వాధీనత నోటీసును SARFAESI చట్టం ప్రకారం దిగువ తెలిపిన తేదీలో ఆంధ్రప్రభ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) దినపత్రికలలో ప్రచురించడమైనది.

కావున, సదరు చట్టం క్రింద రూపొందించిన నిబంధనల ప్రకారం, దిగువ వివరించిన తేది నాటికి చెల్లించవలసిన మొత్తం బకాయిని చెల్లించి మీ తనఖా ఆస్తులను విడిపించుకోవల్సిందిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసును మీకు జారీచేస్తున్నాము.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు చెల్లించవలసిన బకాయి, వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలను కలిపి మొత్తమును చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

| ఋణ సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత నోటీసును ప్రచురించిన తేది | రూల్ 8(6) నోటీసు తేది |
|---|---|---|---|---|
| హౌసింగ్ లోన్ | 11.12.2019 | 18.03.2020 | 21.03.2020 | 06.01.2025 |
| తేది 30.11.2019 నాటికి చెల్లించవలసిన మొత్తం మరియు మొత్తం చెల్లించేంతవరకు వడ్డీ మరియు ఛార్జీలు ఏమైనా ఉంటే అవి: రూ. 14,85,717.90 + ఋణగ్రహీత హౌసింగ్ లోన్ & హోమ్ ఇంప్రూవ్‌మెంట్ లోన్‌కు సంబంధించి తేది 01.12.2019 నుండి వర్తించిన వడ్డీ. | | | | |

స్థిరాస్తి వివరములు
విజయనగరం రిజిస్ట్రేషన్ జిల్లా, విజయనగరం, భోగాపురం ఎస్.ఆర్.ఒ., డెంకాడ మండలం, పెదతాడివాడ గ్రామం, పెదతాడివాడ పంచాయితీ, ప్రశాంత్ నగర్ లే-అవుట్, సర్వే నెం. 223, ప్లాట్ నెం.34, "శ్రీ నిలయం" గ్రౌండ్ ఫ్లోర్ లోని 1000 చ||అ|| (ఉమ్మడి ఏరియాలతో కలిపి) మరియు 80 చ||అ|| కారు పార్కింగ్ కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.101. ఖాళీ ఇంటి స్థలముతో కూడిన బిల్డింగ్‌కు హద్దులు: దక్షిణం: ప్లాట్ నెం.35, పడమర: ప్లాట్ నెం.33, తూర్పు: 40 అ|| వెడల్పు రోడ్డు, ఉత్తరం: 40 అ|| వెడల్పు రోడ్డు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.101 హద్దులు: దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, తూర్పు: మెట్లు, ఉమ్మడి వరండా మరియు మెట్లు, ఉత్తరం: శూన్యాకాశం. తనఖాదారు: శ్రీ. నరమామిడి వెంకట పార్వతి నందకిషోర్.

తేది : 22.01.2025
ప్రదేశం: విజయనగరం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# 'భైరవం' టీజర్ లాంచ్ ఈవెంట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం ఫస్ట్‌లుక్ పోస్టర్‌లు, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధామోహన్ నిర్మించారు. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈరోజు ఈ మూవీ టీజర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్ర తన కలలో సృష్టించిన వైలెన్స్ వివరిస్తూ, అతని యాక్షన్ ని శ్రీకృష్ణుడితో పోలుస్తూ లేడీ వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. ఈ కథ వారాహి గుడి, ముగ్గురు స్నేహితులు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు నారా రోహిత్ చుట్టూ సాగుతుంది. వారు ఒకరి కోసం ఒకరు ఎంతకైనా తెగిస్తారు. ప్రారంభ సన్నివేశాలు శ్రీనివాస్ పాత్ర ఇంటెన్స్ నేచర్‌ని హైలైట్ చేయగా, చివర్లో దేవుని ఆశీర్వాదం పొందుతున్నట్లుగా కనిపించడం కథలోని డివైన్ ఎలిమెంట్‌ని సూచిస్తోంది. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ పవర్ ఫుల్ టీజర్ ద్వారా సినిమా లీడ్ రోల్స్ సెంటర్ కాన్ఫ్లిక్ట్‌ని పరిచయం చేస్తూ, సినిమా ప్రిమైజ్‌ని రివిల్ చేశారు. టీజర్ విజువల్‌గా అద్భుతంగా ఉంది, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా వున్నాయి. హరి కె వేదాంతం ఆకట్టుకునే కెమెరా పనితనం ఆకట్టుకుంది. సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల తన ఇంటెన్స్ స్కోర్‌తో ఎక్స్‌పీరియన్స్ ని మరింత ఎలివేట్ చేశారు. టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరిని చాలా ఏళ్ల తర్వాత కలుసుకున్నందుకు ఆనందంగా ఉంది. ఈసారి మంచి కథా బలం ఉన్న సినిమాతో రావాలని బలంగా నిర్ణయించుకునే వస్తున్నాం. జయ జానకి నాయకకు మించి ఒక సినిమా చేయాలని నిర్మాత శ్రీధర్‌తో చెప్పాను. అలా మంచి కథ కోసం వేట మొదలైంది. అలా భైరవం లాంటి మంచి కథ దొరికింది. ఈ సినిమాకి డైరెక్టర్ విజయ్ చాలా హార్డ్ వర్క్ చేశారు.



# 'సంక్రాంతికి వస్తున్నాం' ఆల్ టైమ్ రికార్డ్

విక్టరీ వెంకటేష్ హోల్సమ్ ఎంటర్టైనర్ సంక్రాంతికి వస్తున్నాం బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొడుతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పుడు ఆల్‌టైమ్ ఇండస్ట్రీ మైల్ స్టోన్‌ని సాధించింది, 6వ రోజు తెలుగు రాష్ట్రాల్లో 12.5 కోట్ల షేర్, ప్రపంచవ్యాప్తంగా 16.12 కోట్ల షేర్ సాధించింది. తెలుగు సినిమా 6వ రోజు కలెక్షన్స్ లో సంక్రాంతికి వస్తున్నాం కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది, రాజమౌళి ఆర్‌ఆర్‌ఆర్ 6వ రోజు 9 కోట్ల షేర్‌ను అధిగమించింది. అలాగే సంక్రాంతికి వస్తున్నాం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల షేర్ మార్కును దాటింది. ఈ చిత్రం నార్త్ అమెరికాలో 2 మిలియన్ల మార్కును దాటడం ద్వారా ఓవర్సీస్‌లో కూడా బిగ్ రెవెన్యూ సాధిస్తోంది. పూర్తి రన్ ముగిసే సమయానికి ఇది 3 మిలియన్ల మైలురాయిని ఈజీగా దాటుతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం ఇప్పటికే నార్త్ అమెరికాలో వెంకటేష్‌కు అత్యధికవసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ ప్రాంతంలో దర్శ కుడు అనిల్ రావిపూడి, నిర్మాత దిల్ రాజు ఇది కొత్తరికార్డు.






# 'ఐడెంటిటీ' ట్రైలర్ లాంచ్

అఖిల్ పాల్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. ఈ నెల 24వ తేదీన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే హైదరాబాదులో చిత్ర యూనిట్ సమక్షంలో ఈ చిత్ర తెలుగు ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐడెంటిటీ చిత్ర ట్రైలర్ లంచ్ కు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావాలి అనే ఉద్దేశంతో తీసుకొచ్చాము. ఈ చిత్రం మలయాళంలో జనవరి 2వ తేదీన విడుదలై ఇప్పటికే 40 కోట్లకు పైగా వసూలు చేసింది. సంక్రాంతి సమయానికి ఇక్కడ సినిమాలు ఉండటంవల్ల అదే సమయంలో విడుదల చేయలేక పోయాము. అందుకే ఈనెల 24వ తేదీన విడుదల చేస్తున్నాము. ఈ చిత్రంలో మన తెలుగు వారి కొడుకుని యాక్షన్ కంటెంట్ చాలా బాగుంటుంది. ఇప్పటికే ఈ చిత్రం మలయాళంలో బాగా ప్రేక్షకుల మరణ పొందడంతో తెలుగులో కూడా ఈ చిత్రం అలాగే ఉంటుందని ఎన్నో అంచనాలు ఉన్నాయి. అనుకొని కారణాలవల్ల హీరో టోవినో థామస్, హీరోయిన్ త్రిష ఈ వేడుకకు రాలేకపోయారు. దర్శకులు ఎంతో జాగ్రత్తగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు అర్థమవుతుంది. ఈ చిత్రం కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను. దర్శకులు ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషకరంగా ఉంది అన్నారు. చింతపల్లి రామారావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన మీడియా వారికి, స్నేహితులకి, సన్నిహితులకి అందరికీ పేరుపేరునా నా కృతజ్ఞతలు. ఈ నూతన సంవత్సరంలో సంచలన వసూలతో గొప్ప విజయం సాధించింది ఐడెంటిటీ సినిమా. మామిడాల శ్రీనివాసరావు గారితో కలిసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నాము. ఇది మలయాళ చిత్రం అయినప్పటికీ ఈ చిత్రంలో నటించిన వారు అలాగే ఈ సినిమాకు పనిచేసినవారు తెలుగునాట అందరికీ సుపరిచితులు కావడం విశేషం. ఈ చిత్రం ద్వారా దర్శకులకు తెలుగులో మంచి గుర్తింపు వస్తుందని కోరుకుంటున్నాము. జనవరి 24వ తేదీన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులు ముందుకు రానుంది. యాక్షన్ త్రిలరైనటువంటి ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా వినోదపరు స్తుందని కోరుకుంటున్నాను అన్నారు. అఖిల్ పాల్ మాట్లాడుతూ,ముందుగా మీడియా వారం దరికీ నా ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడానికి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. ఈ సినిమా మొదలైనప్పటికి నుండి సుమారు రెండు మూడు సంవత్సరాలుగా నాతో ప్రయాణం చేస్తున్న చిత్ర కథానాయకుడు టోవినో థామస్. చిత్ర నిర్మాతలతో కలిసి ఆయన కూడా ఈ సినిమా కోసం నిలబడ్డారు.



# ఫిబ్రవరి 15న సిద్ శ్రీరామ్ మ్యూజికల్ కాన్సర్ట్

ప్రముఖ సింగర్ సిద్ శ్రీరామ్ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహించబోతోన్నాడు. ఫిబ్రవరి 15న ఈ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌ను మూవ్78 లైవ్ సంస్థ ప్లాన్ చేసింది. ఈ కాన్సర్ విశేషాల్ని తెలియజేసేందుకు మూవ్78 లైవ్ సంస్థ సీఈవో నితిన్ కనకరాజ్, సింగర్ సిద్ శ్రీరామ్ మీడియా ముందుకు వచ్చారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సింగర్ సిద్ శ్రీరామ్ మాట్లాడుతూ, గత పదేళ్ల నుంచి తెలుగు ఆడియెన్స్ ఎంతో ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. నాకు తెలుగులోనే ఎక్కువ మంది అభిమానులున్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ చేశాను. మళ్లీ ఇప్పుడు చేయబోతోన్నాం. ఈ కాన్సర్ట్‌లో నా పాటలతో పాటుగా 80, 90వ దశకంలో వచ్చిన మెలోడీ పాటల్ని కూడా పాడతాను. నేను ప్రస్తుతం తెలుగు నేర్చుకుంటున్నాను. నాకు ఓ ఏడాది టైం ఇవ్వండి తెలుగులో ఫ్లూయెంట్‌గా మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను అని అన్నారు. నితిన్ కనకరాజ్



మాట్లాడుతూ, సిద్ శ్రీరామ్‌తో మూడేళ్ల తరువాత మళ్లీ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహిస్తున్నాం. ఫిబ్రవరి 15న ఈ ఈవెంట్‌ను నిర్వహించబోతోన్నాం. ఈ కాన్సర్ట్ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ కోసం, యూత్ కోసం ఏర్పాటు చేస్తున్నాం. నాకు పర్సనల్‌గా సిద్ శ్రీరామ్ అంటే చాలా ఇష్టం. ఈ జనరేషన్‌కు సిద్ అంటే చాలా ఇష్టం. ఈ ఈవెంట్, లైవ్ కాన్సర్ట్ అద్భుతంగా ఉండబోతోంది. గ్రూపుగా టికెట్లు బుక్ చేసుకుంటే డిస్కౌంట్ కూడా ఉంటుంది అని అన్నారు.

# వచ్చే నెల 7న 'ఒక పథకం ప్రకారం'

'143', 'బంపర్ ఆఫర్' వంటి చిత్రాలతో ప్రామిసింగ్ హీరో అనిపించుకున్న సాయిరాం శంకర్ నుండి రాబోతోన్న మరో విభిన్న కథా చిత్రం 'ఒక పథకం ప్రకారం'. దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిల్మ్స్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను తెలిపేందుకు మంగళవారం హైదరాబాద్‌లో చిత్రయూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో సాయిరామ్ శంకర్ మాట్లాడుతూ, ఒక పథకం ప్రకారం సినిమాలో నాది లాయర్ పాత్ర. అందుకే డైరెక్టర్, నిర్మాత, నేను ఇలా లాయర్ గెటప్‌లో వచ్చాం. ఈ సినిమాలో నా పేరు సిద్ధార్థ నీలకంఠ. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు క్రిమినల్ లాయర్‌ని. క్రిమినల్ లాయరా? లేక క్రిమినలా? జరిగిన క్రైమ్‌తో ఈ లాయర్‌కు సంబంధం ఉందా? లేదా? ఇలా ఈ సినిమా క్రైమ్ సస్పెన్స్‌తో ఇంటెన్సిటీ థ్రిల్లింగ్ ఇస్తుంది. దర్శకుడు వినోద్ విజయన్ ప్రొడ్యూస్ చేసిన ఒక సినిమా బెర్లిన్ అవార్డ్‌ను గెలుచుకుంది. 'ఒట్టాల్' అనే ఆ సినిమా నేషనల్ అవార్డును కూడా గెలుచుకుంది. నిర్మాత గార్లపాటి రమేష్ మాట్లాడుతూ, 'ఒక పథకం ప్రకారం' అనే ఒక మంచి మూవీతో ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. అందరూ ఈ సినిమాను చూసి హర్షిస్తారని ఆశిస్తున్నాం. ఈ సినిమాకు సాయి రామ్ శంకర్ ఎంతో కష్టపడ్డారు. ఇంతకుముందు సినిమాలకు ఆయన ఇంత కష్టపడ్డారో లేదో తెలియదు కానీ.. నేను ప్రాక్టికల్‌గా చూశాను. ఈ సినిమా కోసం ప్రాణం పెట్టేశారు. అలాగే వినోద్ విజయన్ ఈ సినిమాను టెక్నికల్‌గా చాలా గొప్పగా తీశారు. మూవీ చూసిన తర్వాత చాలా హ్యాపీగా అనిపించింది. ఫిబ్రవరి 7న మీ ముందుకు వస్తున్నాము. అందరూ చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ... సాయిరామ్ శంకర్‌తో 'ఒక పథకం ప్రకారం' అనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా తీశాను. అందరూ ఈ సినిమా చూసి బాగా ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను. సాయి రామ్ శంకర్ ఇందులో చాలా కొత్తగా కనిపిస్తారు. నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్యూ అని చెప్పుకొచ్చారు. శ్రీ లక్ష్మీ పిక్చర్స్ బాపిరాజు మాట్లాడుతూ, ఒక పథకం ప్రకారం చిత్రాన్ని




ఫిబ్రవరి 7వ తేదీన తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నాము. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో 300 థియేటర్లకు తగ్గకుండా ఈ చిత్రాన్ని ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. బయ్యర్స్ వైపు నుండి కూడా చాలా అద్భుతమైన స్పందన వస్తుంది. ఒకప్పుడు భారతీరాజా సినిమాలు ఎలా అయితే థ్రిల్ చేశాయో.. మళ్లీ ఇన్నిసంవత్సరాల తర్వాత విజయ్‌గారు అలాంటి సినిమా రెడీ చేశారు. చాలా హ్యాపీగాఉంది. 'బంపర్‌ఆఫర్' సినిమాలో సాయిరాం శంకర్ అందరినీ నవ్వించారు.

# 23న 'లైలా' విడుదల

మాస్ కా దాస్ విశ్వక్సేన్, రామ్ నారాయణ్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ లైలా సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీ జనవరి 23న రిలీజ్. మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ లైలా. రీసెంట్‌గా రిలీజైన టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అమ్మాయి అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. లైలా ఫస్ట్ సింగిల్ సోనూ మోడల్ వీడియో సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీ జనవరి 23న రిలీజ్ కానుంది. లీడ్ పెయిర్ రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. ఆకాంక్ష శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది: బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి, దర్శకత్వం: రామ్ నారాయణ్, రైటర్: వాసుదేవ మూర్తి, సంగీతం: లియోన్ జేమ్స్, సినిమా టోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'డియర్ కృష్ణ' మూవీ బిగ్ టికెట్ రిలీజ్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్‌పై రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ డియర్ కృష్ణ చిత్రం నుంచి తాజాగా బిగ్ టికెట్ రిలీజ్ అయింది. హీరో ఆది నటిస్తున్న శాంబల చిత్రం సెట్‌కు డియర్ కృష్ణ మూవీ టీమ్ వెళ్లింది. ఆది సాయికుమార్ చేతుల మీదుగా బిగ్ టికెట్‌ను విడుదల చేశారు. అక్షయ్ హీరోగా, ప్రేమలు చిత్రంతో తెలుగు వారికి దగ్గరైన బ్యూటీ మమిత బైజు, మరో బ్యూటీ ఐశ్వర్య హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం నుంచి విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రం జనవరి 24న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్దం అవడంతో మూవీ యూనిట్ హీరో ఆదితో బిగ్ టికెట్ ను రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని చూసే ప్రేక్షకులకు ఓ శుభవార్త కూడా అందించారు చిత్ర నిర్మాత పి.ఎన్. బలరామ్. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్ ను డిపింగ్ పద్ధతి ద్వారా ఎంపిక చేసి ఆ టికెట్ దారుడికి రూ.10000 క్యాష్ బ్యాక్ కింద, శ్రీ కృష్ణుడి బహుమతిగా అందించనున్నట్లు రచయిత నిర్మాత పి.ఎన్. బలరామ్ తెలిపారు. ఇదే పద్ధతిని మొదటి వారం రోజుల పాటు కొనసాగించనున్నట్లు చెప్పారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. శ్రీ కృష్ణుడికి, కృష్ణ భక్తుడికి మధ్య జరిగిన ఒక మిరాకిల్ సంఘటనను నుప్రేరణగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందించారు. పీఎన్ బలరామ్ రచయిత, నిర్మాతగా, దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అన్ని పనులు ముగించుకొని జనవరి 24న ఘనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉంది. సోషల్ మీడియాలో దూసుకెళ్తున్న డియర్ కృష్ణ ట్రైలర్ సినిమాపై మంచి అంచనాలను రేకెత్తిస్తోంది. ఇలాంటి సినిమాలను కచ్చితంగా ఆదరించాలనే ఉద్దేశంతో ప్రేక్షకులు సైతం సినిమాకు మద్దతుగా నిలవడం సంతోషించాల్సిన విషయం. జనవరి 24న విడుదలయ్యే ఈ సినిమా కోసం సర్వత్రా ఆసక్తినెలకొంది. చిత్రం: డియర్ కృష్ణ, నటీనటులు: అక్షయ్, మమిత బైజు, ఐశ్వర్య రచయిత, నిర్మాత: పి.ఎన్. బలరామ్ డైలాగ్స్, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: దినేష్ బాబు సినిమాటోగ్రఫీ: దినేష్ బాబు, ఎడిటర్: రాజీవ్ రామచంద్రన్ సంగీతం: హరి ప్రసాద్ లిరిక్స్: గిరిపట్ల.




# డీగ్లామర్ పాత్రలో లత రెడ్డి

ఒకే ఒక్క సినిమాతో సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఆ మూవీలో కనిపించింది కాసేపు అయినప్పటికీ ఈ అమ్మడు ఫాలోయింగ్ అమాంతం పెరిగింది. డీగ్లామర్ పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ.. నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. ఇంతకీ ఆమెను గుర్తుపట్టారా..? జూనియర్ ఎన్టీఆర్ సినిమాలో కీలకపాత్ర పోషించింది. ఆ అమ్మాయి మరెవరో కాదు.. దేవర సినిమాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీ లత రెడ్డి. కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఆ అమ్మాయి మరెవరోకాదు.. దేవర సినిమాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీ లత రెడ్డి. కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. దేవర చిత్రంలో ఈ అమ్మడు కనిపించింది కొంత సేపే అయిన తన అందం, నటనతో ఆకట్టుకుంది. భైరాగా నటించిన సైఫ్ కొడుకుతో కనిపిస్తుంది ఈ బ్యూటీ. ఆమె అందం, అభినయంతో ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. తెలుగులో చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతోపాటు మరికొన్ని చిత్రాల్లో నటించింది. కానీ అంతగా గుర్తింపు రాలేదు. గతేడాది వచ్చిన దేవర సినిమాతో ఈ బ్యూటీ ఫాలోయింగ్ అమాంతం పెరిగిపోయింది. తెలుగులో చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతోపాటు మరికొన్ని చిత్రాల్లో నటించింది. కానీ అంతగా గుర్తింపు రాలేదు. గతేడాది వచ్చిన దేవర సినిమాతో ఈ బ్యూటీ ఫాలోయింగ్ అమాంతం పెరిగిపోయింది.



ఆట

# 10 బంతుల్లోనే ఖేల్ ఖతం

## అండర్ 19 మహిళల టి20 వరల్డ్ కప్‌లో.. సమోవా మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా సంచలనం



**ఢిల్లీ:** అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025లో సంచలనం నమోదైంది. దక్షిణాఫ్రికా జట్టు 10 అంటే 10 బంతుల్లోనే మ్యాచ్ ముగించేసింది. ఇన్నింగ్స్ బ్రేక్‌కు వెళ్లొచ్చేలోగా ఖేల్ ఖతమైంది. గ్రూప్ సిలో భాగంగా సమోవా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సమోవా 9.1 ఓవర్లలో 16 పరుగులకే కుప్పకూలింది. సమోవా ఇన్నింగ్స్‌లో ఏకంగా ఐదుగురు డకౌట్లు కాగా, నాలుగు ఒకట్లు (1), రెండు మూడులు (3 పరుగులు) నమోదయ్యాయి. ఎక్స్‌ట్రాల రూపంలో వచ్చిన 6 పరుగులే సమోవా తరఫున అత్యధిక స్కోర్గా ఉంది. సమోవా బ్యాటర్లు చేసిన పరుగుల కంటే సఫారీ బౌలర్లు తీసిన వికెట్లే అంకెల్లో టాప్‌గా ఉన్నాయి. ఎన్‌తబిసెంగ్ నిని 3 వికెట్లు, ఫేకొలింగ్, కేలా రేనెకె, శేషిని నాయుడు తలో 2 వికెట్లు తీశారు. అనంతరం దక్షిణాఫ్రికా ఓపెనర్లు ఇద్దరే పలువురు ప్రేక్షకులు బ్రేక్‌కు వెళ్లొచ్చే లోగా 10 బంతుల్లో 17 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించారు. ఓపెనర్లు సిమోన్ లారెన్స్ (6 పరుగులు, నాటౌట్), జెమ్మా బోతా (6 పరుగులు, నాటౌట్) 1.4 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

# స్వియాటెక్ జోరు..



ఢిల్లీ: ఆస్ట్రేలియా ఓపెన్‌లో పోలండ్ భామ ఇగా స్వియాటెక్ జోరు కొనసాగిస్తోంది. ప్రత్యర్థికి ఒక్క సెట్ కాదు కదా కనీసం ఒక్క గేమ్ కూడా గెలవనీయకుండా ఆడుతున్న ఆమె ప్రిక్వార్టర్స్‌లోనూ అదే దూకుడును ప్రదర్శించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో రెండో సీడ్ స్వియాటెక్ 6-0, 6-1తో జర్మనీకి చెందిన ఎవా లిస్‌ని మట్టి కరిపించింది. 59 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన ఈ పోలండ్ ప్లేయర్, వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ వరుస సెట్లలో ఇరుకున పెట్టి ప్రత్యర్థిని చిత్తు చేసి మ్యాచ్‌లను సొంతం చేసుకోవడం విశేషం. గత రెండు మ్యాచ్‌లలోనూ ఆమె రదుకాను, ప్రమ్కోవాలపైనా 6-0 తేడాతో సెట్‌లను గెలుచుకున్న విషయం విదితమే. మరో మ్యాచ్‌లో కజకిస్థాన్‌కు చెందిన ఆరో సీడ్ ఎలీనా రిబాకినా 3-6, 6-1, 3-6తో యూఎస్‌కు చెందిన మాడిసన్ చేతిలో ఓడింది. ఇక స్వితోలినా, నవ్రో క్వార్టర్స్ చేరారు. కాగా, పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ సిన్నర్ క్వార్టర్స్ చేరాడు. నాలుగో రౌండ్‌లో ఈ ఇటలీ కుర్రాడు 6-3, 3-6, 6-3, 6-2తో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూణెతో పోరాడి గెలిచాడు. సుమారు మూడున్నర గంటల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో రెండో గేమ్ గెలిచినప్పటికీ రూణె ఆ జోరు కొనసాగించక చతికిలపడ్డాడు. 8వ సీడ్ అలెక్స్ డి మినార్, బెన్ షెల్టన్, లొరెంజో సొనెగొ క్వార్టర్స్‌కు అర్హత సాధించారు.

# ఆసిస్‌దే మహిళల టి20 సిరీస్

## ఇంగ్లండ్‌పై 57 పరుగుల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** మహిళల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా తిరిగి సొంతం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇంగ్లంతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆసిస్ 57 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో ఆసీస్ మరో రెండు టీ20లు, ఓ టెస్ట్ మ్యాచ్ మిగిలి ఉండగానే 8-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. టీ20లోనూ ఆసీస్ విజయం సాధించింది. తద్వారా ఒక్కో గెలుపునకు రెండు పాయింట్లు చొప్పున ఆస్ట్రేలియా ఖాతాలో 8 పాయింట్లు చేరాయి. ఈ సిరీస్‌లో ఇంకా రెండు టీ20లు, ఓ టెస్ట్ మ్యాచ్ మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ గెలిచినా ఇంగ్లండ్ కనీసం సిరీస్‌ను సమం కూడా చేసుకోలేదు. తదుపరి మ్యాచ్‌లన్నీ గెలిస్తే ఇంగ్లండ్ ఖాతాలో 6 పాయింట్లు మాత్రవే ఉంటాయి. ఇక తొలి టీ20 విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ బెత్ మూనీ (51 బంతుల్లో 75 పరుగులు, 11 ఫోర్లు) మెరుపు అర్ధ సెంచరీతో సత్తా చాటింది. మరో ఓపెనర్ జార్జియా వాల్ (21), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (25), కెప్టెన్ తహిల మెక్‌గ్రాత్ (26) ఓ



మోస్తరు స్కోర్లు చేశారు. స్టార్ ప్లేయర్ ఎల్లిస్ పెర్రీ (7), అన్నాబెల్ సదర్ల్యాండ్ (3) తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరగా, గ్రేస్ హ్యారిస్ 8 బంతుల్లో 14, జార్జియా వేర్హామ్ 10 బంతుల్లో 11 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్, లారెన్ బెల్ తలో 2 వికెట్లు పడగొట్టగా, ఫ్రేయా కెంప్, చార్లీ డీన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. 199 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆసీస్ బౌలర్లు మూకుమ్మడిగా దాడిచేయడంతో 16 ఓవర్లలో 141 పరు గులకే టపా కట్టేసింది.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో సోఫీ డంక్లీ (59) ఒక్కరే హాఫ్ సెంచరీతో రాణించగా, మిగతా వారంతాదారుణంగా విఫలమయ్యారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ లో ఏకంగా నలుగురు డకౌట్లయ్యారు. నాట్ సీవర్ బ్రంట్ (20), కెప్టెన్ హీథర్ నైట్ (18), ఆమీజోన్స్ (12), సోఫీఎక్లెస్టోన్ (13), ఫ్రేయా కెంప్ (11 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. ఆసీస్ బౌలర్లలో జార్జియా వేర్హామ్ 3 వికెట్లు పడగొట్టగా, అలానా కింగ్ 2, మెగాన్ షట్, కిమ్ గార్త్, సదర్ల్యాండ్, తహిల మెక్‌గ్రాత్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ సిరీస్‌లో రెండో టీ20 ఈ నెల 23న కాన్‌బెర్రాలో జరుగనుంది.




# ముగ్గురు స్టార్లు ఔట్

## ఇంగ్లండ్‌తో తొలి టి20 మ్యాచ్.. లిస్టులో షాకింగ్ ప్లేయర్

**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు సిద్ధమైంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఈ నెల 22 నుంచి బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో తొలి టీ20 ఐ ప్లేయింగ్ 11 నుంచి ముగ్గురు ఆటగాళ్లు తప్పుకోనున్నారు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లు ఆడటం ఖాయం. అయితే, జట్టులో చోటు దక్కించుకోలేని కొందరు ఆటగాళ్లు ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఈ ఆటగాళ్లు నిరాశను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో కనిపించని ముగ్గురు ఆటగాళ్లలో రవి బిష్ణోయ్, ధృవ్ జురెల్, హర్షిత్ రాణా ఉన్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి టీ20 మ్యాచ్‌లో రవి బిష్ణోయ్ ఆడడం కూడా కష్టమే. అక్షర్ పటేల్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. కాబట్టి, అతను ఆడటం ఖాయం. రెండో స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి చోటు దక్కవచ్చు. దక్షి ణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అతను చాలా బాగా బౌలింగ్ చేసి ఫామ్‌లో ఉండడమే ఇందుకు కారణం. ఇటువంటి పరిస్థితిలో, అతనికి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు కల్పించవచ్చు. రవి బిష్ణోయ్‌ను బెంచ్‌కే పరిమితం కావచ్చు. అలాగే టీ20 సిరీస్‌కి భారత జట్టులో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ కూడా ఎంపికయ్యాడు. అయితే, తొలి టీ20 మ్యాచ్‌లో ఆడలేకపోవచ్చు.

సంజూ శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడటం ఖాయం. అతను వికెట్ కీపింగ్ బాధ్యతను కూడా నిర్వహించగలడు. భారత్‌లో రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు. అందుకే ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ఇటువంటి పరిస్థితిలో అతను మొదటి టీ20 నుంచి తొలగించబడవచ్చు. ఇక ఇంగ్లండ్‌తో జరిగే ఈ సిరీస్‌కి భారత జట్టులో ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఎంపికయ్యాడు. అతను ఆడటం కష్టంగా ఉంది. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ కూడా జట్టులోకి ఎంపిక కావడమే ఇందుకు కారణం. ఈ ఆటగాళ్లు కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణా ప్లేయింగ్ ఎలెవన్ నుంచి సిట్ అవుట్ చేయాల్సి ఉంటుంది. తొలి టీ20లో ఆడడం అతనికి కష్టమే. ఈ ముగ్గురూ బెంచ్‌కే పరిమితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# భారత్ రెండో విజయం

## మలేసియాపై 10 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** ఐసీసీ అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025లో భారత్ రెండో విజయం సాధించింది. మలేషియాతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మలేషియాను భారత బౌలర్లు 14.3 ఓవర్లలో 31 పరుగులకే కుప్పకూల్చారు. భారత స్పిన్నర్ వైష్ణవి శర్మ హ్యాట్రిక్ సహా 5 వికెట్లతో (4-1-5-5) చెలరేగింది. మరో స్పిన్నర్ ఆయుషి శుక్లా (3.3-1-8-3) 3 వికెట్లు తీసింది. వీజే జోషిత్ (2-1-5-1) 1 వికెట్ పడగొట్టింది. మలేసియా ఇన్నింగ్స్‌లో ఒక్కరు కూడా రెండంకెల స్కోర్ చేయలేకపోయారు. ఎక్స్‌ట్రాల రూపంలో లభించిన 11 పరుగులే ఆ జట్టు తరఫున అత్యధికం. 4గురు బ్యాటర్లు డకౌట్ కాగా, ఇద్దరు 5 పరుగులు, ఇద్దరు 3 పరుగులు, ఒకరు 2 పరుగులు, ఇద్దరు ఒక్క పరుగు చేశారు. అనంతరం అతి స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ కేవలం 17 బంతుల్లోనే ఆట ముగించేసింది. ఓపెనర్లు గొంగడి త్రిష, జి కమలిని కళ్లు మూసి తెరిచేలోగా ఖేల్ ఖతం చేశారు. త్రిష పూనకాలు



వచ్చినట్లు ఊగిపోయి 12 బంతుల్లో 5 బౌండరీల సాయంతో 27 పరుగులు చేసింది. కమలిని 5 బంతుల్లో బౌండరీ సాయంతో 4 పరుగులు చేసింది.

ఈ గెలుపుతో భారత్ గ్రూప్ ఏలో తిరుగులేని రన్ రేట్‌తో (+9.148) పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. గ్రూప్ ఏలో భారత్ సహా శ్రీలంక (2 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో రెండో స్థానం), వెస్టిండీస్ (2 మ్యాచ్‌ల్లో 2 పరాజయాలతో మూడో స్థానం), మలేషియా (2 మ్యాచ్‌ల్లో 2 పరాజయాలతో నాలుగో స్థానం) జట్లు ఉన్నాయి కాగా, భారత్ తమ తొలి గ్రూప్ మ్యాచ్‌లో వెస్టిండీస్ తిరుగులేని విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లోనూ భారత బౌలర్లు చెలరేగి వెస్టిండీస్‌ను 44 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం టీమిండియా వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. ప్రత్య ప్ర ర్థినిర్ధేశించిన 45 పరుగులలక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలనేఛేదించింది. గొంగడిత్రిష 4 పరుగులకేఔటైనా.. కమలిని (16 నాటౌట్), సనికా ఛల్కే (18 నాటౌట్) భారత్నుగెలుపు తీరాలు దాటించారు. అంతకుముందు భారత బౌలర్లు పరుణిక సిసోడియా (2.2073), ఆయూషి శుక్లా (4162), వీజేజోషిత్ (2052) విజృంభించడంతో వెస్టిం డీస్ 44 పరుగులకే ఆలౌటైంది.

వాణిజ్యం

# రూ.7 లక్షల కోట్లు హాంఫట్!

**ముంబై, జనవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన మెక్సికో, కెనడా దేశాలపై ట్రేడ్ టారిఫ్‌లు విధిస్తామని ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు రిలయన్స్ ఇండస్ట్రీస్, జొమాటో వంటి బ్లూచిప్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ సైతం 23వేల స్థాయిని కోల్పోయింది. ఆఖర్లో సూచీలు కాస్త కోలుకున్నాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్ల మేర క్షీ ణించి రూ.424 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 77,261.72 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలలో చూసింది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 75,641.87 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి పాయింట్లు 1235 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 320 పాయింట్ల నష్టంతో 23,024.65 వద్ద స్థిరపడిం ది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.58గా ఉంది. అల్ట్రా టెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మిన హాయించబడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 79 డాలర్లు ట్రేడవగా, బంగారం ఔన్సు 2732.20 డాలర్ల వద్ద కొనసాగింది. అమెరికా అధ్యక్షురాలు పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోపై 25 శాతం సుంకాలు విధిస్తారు. భారత్ సహా ఇతర దేశాలపైనా సుంకాలు విధిగా గతంలో వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారోనన్న ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి. త్రైమాసిక ఫలితాలతో నిరాశ పరిచిన జొమాటో ఓ దశలో 11 శాతం మేర నష్టపోయింది. దీనికి తోడు అధిక వెయిటేజీ కలిగి స్టాక్స్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ వంటి షేర్లలో అమ్మకాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. అమెరికాలో డాలరు, బాండ్ ఈల్డ్స్ పెరుగుతుండడంతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. జనవరి నెలలోనే దాదాపు రూ.50వేల కోట్ల మేర అమ్మకాలు జరిపారు. మార్కెట్ల పతనానికి ఇదీ ఓ కారణంగా నిలిచింది.




# జొమాటో, స్విగ్గీ షేర్ల పతనం

**ముంబై, జనవరి 21:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు అయిన జొమాటో, స్విగ్గీ షేర్లు మంగళరవారం భారీగా పతనమయ్యాయి. ఫలితాల నేపథ్యంలో జొమాటో షేర్ల అమ్మకాలు ఒత్తిడి ఎదుర్కోగా, దాని ప్రభావం అటు స్విగ్గీపైనా పడింది. దీంతో రెండు కంపెనీల షేర్లు మంగళవారం నష్టాల్లో ట్రేడయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి గానూ జొమాటో ఏకీకృత నికర లాభం రూ.59 కోట్లుగా పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే లాభం 57.2 శాతం నష్టపోయింది. తన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ త్వరితగతిన పూర్తి చేసేం దుకు, దూకుడుగా స్టోర్ల విస్తరణ చేపట్టడంతో లాభం తగ్గిందని జొమాటో వివరణ ఇచ్చింది. స్టోర్ విస్తరణ కోసం పెట్టుబడుల్ని వేగవంతం చేయడంవల్ల సమీప కాలంలో నష్టాలు నమోదు కావచ్చని తెలిపింది. ఫలితాల అనంతరం బ్రోకరేజీ సంస్థలు అంచనాలను తగ్గించాయి. దీంతో కంపెనీ షేర్లు 11శాతం మేర కుంగాయి. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరుగుతున్న వేళ, బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం కూడా షేర్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమైంది. స్విగ్గీ షేర్లు కూడా ట్రేడింగ్ సెషన్‌లో 10 శాతానికిపైగా కుంగాయి. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో లాభాల్లో ట్రేడయిన షేర్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. గతేడాది స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయిన తర్వాత ఒక్క రోజులోనే షేర్లు పెద్ద ఎత్తున పతనమయ్యాయి. జొమాటో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదవడం కూడా స్విగ్గీషేర్లపై ప్రభావం చూపింది. దీంతో షేర్లు 8 వారాల కనిష్టమైన రూ.427కు చేరింది.




# ప్రపంచ బిలియనీర్ల సంపద రూ.1275 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల సంపద పెరుగుదల వేగంగా పెరుగుతూనేఉంది. గతయేడాదితో పోలిస్తే మూడు రెట్లు పెరిగింది. 1990నుంచి పేదల సంఖ్య మాత్రం తగ్గలేదు. అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై దృష్టిని ఆకర్షించే ఈ సమాచారం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తాజా నివేదికలో పేర్కొంది. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు సంపన్నులపై అధిక పన్నులు విధించాలని కూడా ఈ నివేదిక లో పేర్కొంది. నివేదిక శీర్షిక టేకర్స్, నాట్ మేకర్స్ ప్రపం చంలోని చాలా మంది సంపన్నులు కష్టపడి సంపాదించినది కాదని, గుత్తాధిపత్యం, క్రోనీ కనెక్షన్‌ల ద్వారా కోట్లాది రూపాయలను కూడబెట్టుకున్నారని సూచిస్తుంది. ఒక్క 2024న సంవత్సరంలోనే కుబేరుల సంపద 2లక్షల కోట్ల డాలర్లు పెరిగినట్లు పేర్కొంది. మొత్తంగా ప్రపంచంలోని కుబేరుల సంపద 15 లక్షల కోట్ల డాలర్లు ఉన్నట్లు తెలిపింది. ఆసియా ఖండంలో బిలియనీర్ల సంపద 299 బిలియన్‌డాలర్లు అంటే రూ.25.42 లక్షల కోట్లకు చేరినట్లు టేకర్స్ నాట్ మేకర్స్ రిపోర్టు వెల్లడించింది. వచ్చే దశాబ్ద కాలంలో కనీసం అయిదుగురు లక్షల కోట్లుగా అవతరించవచ్చని అంచనా వేసింది. 2024లో కొత్తగా 204 మంది బిలియనీర్లుగా మారారని, అందులో 41 మంది ఆసియా నుంచే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. 2023లో నార్త్ వరల్డ్‌కు సౌత్ వరల్డ్ నుంచి గంటకు 30 మిలియన్ డాలర్ల సంపద వెళ్లినట్లు తెలిపింది. 60శాతం మంది బిలియనీర్ల సంపద వారసత్వం, గుత్తాధిపత్యం ద్వారానే వచ్చినట్లు వెల్లడించింది.



20-39 యేళ్లలో వెయ్యి మందికిపైగా బిలియనీర్లు రూ.442 లక్షల కోట్ల సంపద తమ వారసులకు అందించవచ్చని తెలిపింది. ప్రపంచబ్యాంకు డేటానుఉటంకిస్తూ ఆక్స్‌ఫామ్, 1990 నుంచి రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న పేదల సంఖ్యలో గణనీయమైన మార్పు లేదని పేర్కొంది. 2023లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి గ్లోబల్‌నార్త్ దేశాలలో నివసిస్తున్న ప్రపంచంలోని అత్యంతసంపన్నులైన ఒకశాతంమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ద్వారా గ్లోబల్ సౌత్‌లోని పేద, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి ప్రతి గంటకు రూ.255 కోట్లు తీసుకుంటున్నారని గుర్తుచేశారు.

# భారత్‌లో మొదటి సోలార్ 'ఇవి'

**పుణె, జనవరి 21:** పుణెకు చెందిన వైవ్ మొబిలిటీ భారతదేశపు మొట్టమొదటి సౌరశక్తితో నడిచే ఎలక్ట్రిక్ వాహనం వైవే ఈవాను భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ఆవిష్కరించింది. రూ.3.25 లక్షల ధర కలిగిన వైవే ఈవా సోలార్ టెక్నాలజీతో ఇవి మార్కెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకు రానుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. వైవే ఈవా పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ అమర్చారు. ఇది రోజుకు 10 కిలోమీటర్ల పరిధిని పెంచుతుంది. ఈ ఫీచర్ సాంప్రదాయ ఛార్జింగ్ అవసరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ వాహనం ప్రత్యేకమైన బ్యాటరీ రెంటల్ ప్లాన్‌ను అందిస్తుంది. ఇందుకోసం కిలోమీటరుకు రూ.2 సబ్‌స్క్రిప్షన్ ఖర్చు అవుతుంది. ఇది మూడే వేరియంట్లలో లభిస్తుంది. నోవా, స్టెల్లా, వెగా వేరియంట్లు ఉన్నాయి. ఎంచుకున్న బ్యాటరీ ప్యాక్‌ను బట్టి ధరలు రూ.3.25 లక్షల నుంచి రూ.5.99 లక్షల వరకు ఉంటాయి. వైవే ఈవా గరిష్ఠంగా గంటలకు 70 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. కేవలం 5 సెకన్లలో 0 నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని చేరుకుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 250 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని కంపెనీ వెల్లడించింది.



# ట్రంప్ రాకతో చైనా స్టాక్ మార్కెట్ల ర్యాలీ

**చైనా, జనవరి 21:** ట్రంప్ తీసుకుంటున్న దూకుడు వాణిజ్య నిర్ణయాలు ఒకపక్క ప్రపం చ మార్కెట్లను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధానంగా భారతీయ స్టాక్ మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. గీతదాటితే ఇండియాపై కూడా సుంకాల విషయంలో తగ్గేదే లే అని ట్రంప్ తేల్చి చెప్పటం వ్యాపార వర్గాలను, ఇన్వెస్టర్లను ఆందోళకు గురిచేస్తోంది. ఈ క్రమంలో భారతీయ బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు కుప్పకూలటంతో పాటు స్మాల్ అండ్ మిడ్ క్యాప్ సూచీలు కూడా భారీగా నష్టాలను చూస్తున్నాయి. బ్యాంకింగ్, ఐటీ రంగాలకు చెందిన లిస్టెడ్ కంపెనీలు రక్తపాతాన్ని చూస్తున్నాయి. కానీ.. మరో పక్క చైనాస్టాక్ మార్కెట్లు మాత్రం ట్రంప్ ప్రకటనలతో భారీగా దూసుకుపోతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ మొదటి రోజు నుంచి సుంకాలను పెంచిన తరువాత, చైనీస్ ఆస్తుల్లో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులు ఉపశమనం పొందారు. అయితే ప్రపంచ మార్కెట్లు మాత్రం భారీ ఒత్తిడికి లోనవటంతో ఇన్వెస్టర్లు అప్రమ త్తంగా ముందుకు సాగుతున్నారు. ఫిబ్రవరి 1, 2025 నాటికి మెక్సికో, కెనడాలపై 25 శాతం చొప్పున సుంకాలు విధిస్తామని తొలిరోజే ట్రంప్ బెదిరించారు. ఈ క్రమంలో తన ప్రత్యర్థిక అయిన చైనాపై తక్షణం ఎలాంటి ప్రకటన చేయకపోవటంతో చైనా స్టాక్ మార్కెట్లు బుల్ జోరును కొనసాగిస్తున్నాయి. అలాగే చైనాపై అదనపు సుంకాల విషయంలో అడిగిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానం చెప్పకుండా దాటవేయటం చూస్తే ఇప్పట్లో చైనాపై ప్రత్యక్ష ప్రభావం ఉండకపోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో హాంగ్‌సెంగ్ చైనా ఎంటర్‌ప్రైజెస్ ఇండెక్స్ 1.3శాతం పెరుగుదలను చూసింది. ఈ పరిణామాలతో ఆసియా మార్కెట్లలో అత్యధికంగా చైనీస్ స్టాక్స్ లాభపడ్డాయి. చాలా కాలంగా ట్రంప్ హిట్ లిస్టులో చైనా కూడా సుంకాల పెంపుకు గురవుతుందనే ఊహాగానాలకు తెరపడటంతో ప్రస్తుతం రిలీఫ్ ర్యాలీ కొనసాగుతోందని నిపుణులు చెబుతున్నారు.



# కేంద్ర బడ్జెట్‌పైనే ఆశలు

**ముంబై, జనవరి 21:** పరిశ్రమలు బాగుంటే అనేకమందికి ఉపాధి కూడా దొరుకుతుంది. ఈనేపథ్యంలో వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్, పాదరక్షలకు సంబంధించిన ముడి పదార్థాలపై కస్టమ్స్ సుంకాలను తగ్గించాలని ఆయారంగాల ప్రముఖులు కోరుతున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన 2025-26 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దీనిలో అందించే మినహాయింపుల కోసం ఎదురు చేస్తూనే.. కొన్నిరాయితీలను ప్రభుత్వం నుంచి పరిశ్రమల యాజమానులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముడిసరుకులపై కస్టమ్స్‌సుంకం తగ్గింపు కోసం ఆయారంగాలు ఎదురుచూస్తున్నారు. ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, ఔషధాలలో వాడే ముడిపదార్థాలపై కొన్నిసుంకాలను తగ్గించాలనే డిమాండ్ వినిపిస్తోంది. తయారీపరంగా తమకు ఈ ప్రోత్సాహం ఇవ్వాలని ఈ పరిశ్రమలు కోరుతున్నాయి. ముఖ్యంగా ముడి సరుకులపై ట్యాక్సులు తగ్గితే తమకు ప్రయోజనంగా ఉంటాయని చెబుతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే రేట్ల హేతుబద్ధీకరణ, నిర్వహణను సులభతరం చేయడం అనేవి కస్టమ్స్ రంగం నుంచి కీలకమైన డిమాండ్లుగా ఉన్నాయి. వివిధ సంస్థలు తమ ఉత్పత్తులకు కావాల్సిన ముడి పదార్థాలను దిగుమతి చేసుకుంటాయి. ఈ సమయంలో వాటి నుంచి ప్రభుత్వం కొంత పన్ను వసూలు చేస్తుంది. దాన్నే కస్టమ్స్ ట్యాక్స్ అంటారు. దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ, మూలం, వర్గీకరణ ఆధారంగా వీటిని నిర్ణయిస్తారు. ముడిసరుకులపై కస్టమ్స్ సుంకం తగ్గిస్తే ఆయా పరిశ్రమలకు ప్రోత్సాహకంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు లభిస్తుందని, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం కలుగుతుందన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.